# అందరూ మేధావులే!?!

- కంద్లకుంట శరత్ చంద్ర

దేవుడు, దెయ్యం, సినిమా, సీరియళ్ళు, న్యూస్, అమెరికా, దేశభక్తి, హింస, స్వార్ధం, మంచితనం, క్రికెట్, ఫలానా నటుడు, ఫలానా పార్టీ, ఫలానా సబ్జెక్టు, ప్రేమ, డబ్బు, అధికారం, కులం, మతం, కీర్తి, సన్మానాలు, పాటలు, టి.వి.లో కనపడడం, గుడ్డు శాఖాహారమా....మాంసాహారమా అని వాదించుకోవడం, ప్రాంతీయ దురభిమానం, సెక్స్, మాదకద్రవ్యాలు, లెఫ్ట్ హాండ్ క్లబ్బో...మీసాలు పెంచేవారి క్లబ్బో...గుండు గీకించుకునేవారి క్లబ్బో....జులై 13న జన్మించిన వారి క్లబ్బో...స్థాపించెయ్యడం, ఇంటర్నెట్, చాడీలు చెప్పడం, 'నేనే మొనగాణ్ణి' అనుకోవడం, ఎప్పుడూ నిజమే చెప్పాలని ప్రయత్నించడం, చచ్చినా నిజం చెప్పకపోవడం, రవీంద్రభారతిలోనో...త్యాగరాజ గానసభలోనో జరిగే ప్రతి చిన్నా, పెద్దా ప్రోగ్రామ్ లో...ఏదోరకంగా స్టేజీమీదికి ఎక్కడం, ఇతిహాసాలలో తప్పులు వెదకడం, మాయాబజార్ సినిమా నలభై రెండోసారి...మిస్సమ్మ అరవైనాలుగోసారి...గుండమ్మకథ ఎనభై ఆరోసారీ చూసానని చెప్పుకు తిరగడం, ప్రపంచంలో...డాక్టరూ, సాఫ్ట్ వేర్ ఇంజనీయరు తప్ప...మిగతా ఏ ఉద్యోగాలైనా దండగని భావించి తమ పిల్లలను ఇంజనీరింగులోకో, మెడిసిన్ లోకో గెంటడం...... ఇలా రకరకాల పిచ్చివాళ్ళు...రకరకాల పిచ్చి!! ఇలా...రకరకాల పిచ్చివాళ్ళు జనారణ్యంలో తిరుగుతుంటే...కేవలం కొందరుమాత్రం...వాళ్ళ ఖర్మకాలి...పిచ్చాసుపత్రుల్లో ఉండడం... మహాపాపం!! అసలు ఒక్కముక్కలో చెప్పాలంటే...ఈ ప్రపంచంలో...పిచ్చిలేనివాళ్ళను వెతకాలంటే...ఆకాశమంత భూతద్దం కావాలి!!
ఎర్రగడ్డ పిచ్చాసుపత్రి...చీఫ్ డాక్టర్ జ్ఞానచంద్ర సెల్ ఫోన్ మోగింది.

"హలో...!"

".................."

"ఆ! అవునా?!!!" రోమ్ ఎయిర్ పోర్టులో పాస్ పోర్టు పోగొట్టుకుని...ఇటాలియన్ బాష రాక అవస్థపడే ఇండియన్ లా ఉంది... అవతలి వ్యక్తి చెప్పింది విన్నాక....జ్ఞానచంద్ర పరిస్థితి.

"................."

"ఊం! వాడిపనేనా....ఇది. ఛ...ఇడియట్!! దాహం వేస్తోందని, హుసేన్ సాగర్ లో మంచినీళ్ళు ముంచుకుతాగుతా...అనే తింగరి ఎదవకు తమ్ముడిలాంటి వాడు...ఆ రాస్కెల్." తన కోపాన్ని వ్యక్తపరిచాడు.

"................."

"హుం! ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్ చరిత్రలో...ఇలాంటి సంఘటన ఎప్పుడూ...జరిగుండదు. ఇదేం ఆషామాషీ విషయం కాదు. నా చావుకొచ్చి పండింది." తిట్టుకుంటూ...తిడుతూ...ఏడుస్తూ...భయపడుతూ...ఫోన్ కట్ చేసి...హైదరాబాద్ పోలీస్ కమీషనర్ కు ఫోన్ చెయ్యసాగాడు.

* * *

"వరున్! నేను, నిన్నే పెళ్లి చేసుకుంటాను. ఇదిగో...నా కల్లు చూడు."

"ఊం! చూస్తున్నా"

"మళ్లీ మళ్లీ చెప్పను. నా కల్లలో...నీల్లు తెప్పించకు."

"ఊం!"

"మృనాలిని ఆంటీ...దూసుకొచ్చే బానం లాంటిది. జాగ్రత్త."

"సరే!"

"నా ప్రానం పోయినా...నిన్నే చేసుకుంటా. మరనంలోనూ...నీ తోడుంటా!"

"థాంక్స్!"

"క...ట్! ప్యాకప్!!" అరిచాడు, అప్పటిదాకా...టి.వి. సీరియల్ లోని ఓ సన్నివేశాన్ని...అద్దెకు తీసుకున్న ఆ బంగళాలో షూట్ చేస్తున్న దర్శకుడు.

అందరూ...ఒక్కసారిగా రిలాక్స్ అయ్యారు.

హీరో గబగబా వెళ్ళిపోయాడు. కెమెరామెన్...కెమెరాను సర్దేపనిలో ఉన్నారు. హీరోయిన్ పాత్రధారి...లలిత.... మెట్లెక్కి పై అంతస్తులో ఉన్న బాత్రూంలోనికి వెళ్ళింది. బాత్రూ తలుపేసి...మొహం కడుక్కుంటూ...పాట పాడసాగింది.

అకస్మాత్తుగా కరెంటు పోయింది.

మొహం కడుక్కుని...వెనక్కి తిరిగింది.

ఆ చిమ్మచీకట్లో...బాత్రూంలో...ఓ మనిషి ఆకారం.

"అరిస్తే...కత్తి నీ గుండెలో దిగుతుంది. అరవకుండా...క్రింద కూర్చో!" ఒక మగాడి కంఠం.

ఆమె మౌనంగా...క్రింద కూర్చుంది. వచ్చినవాడు...దొంగా?! హంతకుడా?! రేపిస్టా?!!

తమ డైలీ సీరియల్ టీమ్ లోని సభ్యుడా?!!

గొంతు...అపరిచితుడిలా ఉంది.

"ఈ సీరియల్ లో హీరోపాత్ర పేరు ఏమిటి?"

"వరున్!" అంది భయంభయంగా.

"ఏదీ...మళ్ళీ చెప్పు."

"వరున్." అంది ఏడుపుగొంతుకతో.

"కళ్ళు...అను."

"కల్లు..."

"క...ళ్ళు...ళ...ళ..."

"క...ల్లు...ల...ల..."

"మృణాళిని."

"మృనాలిని."

"హుఁ! బాణము..."

"బానము."

ఆమె చెంప ఛెళ్ళుమనిపించాడు.

"అసలు ఎవరు మీరు?" అడిగింది.

"అది నీకు అనవసరం. 'ళ'...ను, 'ణ'....ను...సరిగ్గా పలకడం చేతకాదు... నీకు నటన, డైలాగులు చెప్పడం అవసరమానే?" కంఠంలో కసి.

ఆమె ఏడుస్తూ... "నాకు పలకడం రాదు. నాకే కాదు... టి.వి.లలో, సినిమాలలో నటించే...చాలా మందికి రాదు. నేను ఇంగ్లీష్ మీడియం. ఇంగ్లీష్ లో... ల,న...మాత్రమే ఉంటాయి. ఎల్, ఎన్!" అంది.

"ఆహాఁ! అలాగయితే...అమెరికాకో, ఆస్ట్రేలియాకో పోయి...ఇంగ్లీష్ టి.వి సీరియళ్ళలో నటించొచ్చుగా! తెలుగు సరిగ్గా పలకడం చేతకాని నీకు...తెలుగు సీరియల్ అవసరమా?" మళ్ళీ ఆమె చెంప ఛెళ్ళుమంది.

"కొడతారేంటండీ...పదాలు సరిగ్గా పలకకపోతే...మీకేం నష్టం?" అంది ఏడుస్తూ. "వాంతి...వాంతొస్తుందే... మీరు పదాలు పలికే తీరుకు! పెళ్ళిని...పెల్లి, పెల్లి అని పలుకుతుంటే...నాకూ, నాలాంటి భాషాభిమానులకూ కడుపులో దేవుతోంది!"

"............"

"walking ను వాల్కింగ్ అనీ, Talking ను టాస్కింగ్ అనీ, shouldను...షుల్డ్ అనీ, know కెనో అని, knowledge ను కెనాలెడ్జ్ అనీ పలికితే...ఎవారైనా ఊరుకుంటారా?" అని మళ్ళీ చెంపపగలగొట్టాడు.

"ఊరుకోరు..." అంది.

"మరి...తెలుగంటే...ఎందుకే మీకు అంత చులకన!"

".............."

అతడు లలిత మొహం మీద గట్టిగా ఒక గుద్దు గుద్దాడు.

ఆ దెబ్బకు ఆమెకు మైకం కమ్మింది.

అతడు...తన చేతిసంచీలో నుండి...తనకు కావాల్సిన వస్తువులు బయటికి తీసాడు. సమయం...సాయంత్రం ఏడయ్యింది!

* * *

కృష్ణకిరణ్ నెమ్మదిగా...జూబ్లీహిల్స్ రోడ్డులో నడుస్తున్నాడు. సమయం రాత్రి తొమ్మిది!!

చిక్కని చీకటి...నగరాన్ని కప్పేసినా...వీధిదీపాల వల్ల...ఆ ప్రాంతంలో వెలుతురు బాగానే ఉంది.

అయితే...రోడ్డుమీద జనాలు లేరు.

అప్పుడో కారు...ఇప్పుడోకారు...వెళుతున్నాయి.

కృష్ణకిరణ్ ఒక సందులోనికి తిరిగి...ఎవరూ లేరని నిర్ధారించుకుని...మూత్రవిసర్జన కోసం...ప్యాంటు బొందు విప్పసాగాడు. నిజానికి అది ప్యాంటు కాదు. సాగరసంగమంలో

కమలహాసన్ ధరించిన పైజామాలాగా ఉంది.

వెనక...దూరంగా ఏదో తిరిగి చూసాడు.

తనకు...ఇరవై అడుగుల దూరంలో...ఒక వికృత ఆకారం!

ఆ ఆకారానికి...జుట్టు చిందరవందరగా ఉంది. చేతులన్నీ సగం కాలిపోయి...కమిలిపోయినట్లున్నాయి. వేళ్ళ చివర...గోళ్ళు అరంగుళాల పొడవుతో, పదునుగా...వొంపులు తిరిగున్నాయి.

మొహానికి...తెల్లనిరంగు! మొహం మీద...నాలుగయిదుగాట్లు పడివున్నాయి.

ఆ ఆకారం...దగ్గరౌతుంటే...దాని కళ్ళు కనిపించాయి...నల్ల గుడ్లులేవు...కళ్ళు పూర్తిగా తెల్లగా ఉన్నాయి!

ఒక్కసారిగా...ఆ ఆకారం నాలుక బయటికి వచ్చి...విన్యాసం చేసింది.

"దె...దె...దెయ్యం!" ఒక్కపెట్టున అరిచి పరుగు లంఘించుకున్నాడు.

ఆ దెయ్యం...అతణ్ణి తరుముతోంది!

అతడు...వేగంగా పరుగెత్తుతున్నాడు.

వెనక... ఆ దెయ్యం వస్తున్న శబ్దం!

అతడి నవనాడులూ కృంగిపోతున్నాయి.

అతడి వొళ్ళంతా...స్వేదంతో తడిసిపోతోంది.

ఆ నిర్మానుష్యమైన ప్రదేశంలో...అతడికి వణుకుపుడుతోంది.

కాస్త తలతిప్పి వెనక్కి చూసాడు...పరుగెత్తుతూనే!

ఆ దెయ్యం...తనకు సరిగ్గా ఆరడుగుల దూరంలో కనిపించింది. చేతులు చాపుకుని, నాలుక ఆడిస్తూ... వికృతస్వరూపంతో పరుగెత్తుకొస్తోంది. కృష్ణకిరణ్ అకస్మాత్తుగా...ఓ బంగళాను చూసాడు.

'ఎలాగైనా...ఆ ఇంట్లోనికి వెళితే సరి!' మనసులో అనుకున్నాడు. వేగంగా పరుగెత్తుకొచ్చి... ఆ బంగళా తాలూకు కాంపౌండ్ వాల్ ను...ఒక్క గెంతు గెంతి...అందుకున్నాడు.

అతని వేగానికి...అతని గెడ్డం చివర, ఎద, కడుపు, నడుము ముందు భాగం, మోకాళ్ళు కాళ్ళ వేళ్ళ చివరలు... బలంగా గోడకు తగిలాయి.

ఒక్కసారిగా అతనికి మైకం కమ్మినట్లయ్యింది. కానీ...వెంటనే తమాయించుకున్నాడు.

ఆ దెయ్యం...వచ్చేసింది!

అతడు...పైకి పాకసాగాడు. గోడ అంత ఎత్తు లేకపోతే...ఈ పాటికి గోడ ఎక్కి దూకేసుండేవాడు.

ఆ దెయ్యం...అతడి రెండుకాళ్ళూ పట్టుకుంది.

అంతే... "బ్యా...వ్!!" గట్టిగా కేకవేసాడు.

ఆ దెయ్యం, అతడి కాళ్ళు పట్టి...క్రిందికి లాగుతోంది.

ప్రాణభయంతో ఒక్కసారిగా కాళ్ళు విదిలించి కొట్టాడు.

ఆ దెయ్యం...అతణ్ణి వదలలేదు.

అతడు బలంగా...గాలిపీల్చుకుని...దాన్ని ఒక్క తన్నుతన్ని...వేగంగా పైకిపాకి...గోడ ఎక్కి, కాంపౌండ్ లోనికి దూకాడు.

ఆ దెయ్యం...గోడ ఎక్కుతుందేమోనని భయపడ్డాడు...కానీ అది రాలేదు.

"హే...హే...హే...హే...." రిధమికల్ గా...సన్నగా ఊపిరితీసుకుంటున్న శబ్దం వినిపించింది.

అతడు...కళ్ళు చిలికించుకుని చూసాడు.

అతడికి అడుగుదూరంలో...ఆ ఇంటితాలూకు...ఆల్సేషన్ డాగ్!!

'ఎక్కడికీ పోతావు...చిన్నవాడా...' అనే టైపులో చూస్తోందది. ఏదో శబ్దం వినిపించి...గోడమీదికి చూసాడు. గోడ మీద...దెయ్యం కూర్చుని ఉంది!! అతని పైజామాలో...బొట్లుబొట్లుగా...మూత్రం కారుతోంది!!

* * *

## అందరూ మేధావులే।?।

- కండ్లకుంట శరత్ చంద్ర

### పార్ట్ - 3

ధర్మవ్యాదుడు తన చేతిలోని రివాల్వర్ ను...కిరణ్ కు గురిపెట్టి, "బాబూ...రామశాస్త్రీ, వీళ్ళందరినీ కట్టెయ్యి...తాడు...డిక్కీలో ఉంది చూడు." అన్నాడు.

శాస్త్రి...ముగ్గురి కాళ్ళూ, చేతులూ కట్టేసాడు. అది బొమ్మ తుపాకీ అని వారికి తెలియదు.

"ఇక...నువ్వెళ్ళొచ్చు." అన్నాడు శాస్త్రితో.

శాస్త్రి అతని వంక విచిత్రంగా చూసాడు.

"ఊఁ...వెళ్ళు."

"నేను వెళ్ళను. మీరు మా మిత్రులను...ఏం చెయ్యబోతున్నారు?" టెన్షన్ తో అడిగాడు శాస్త్రి.

"నీ ఖర్మ...అయితే! ఉండు. నాపనికి అడ్డొచ్చావంటే...నిన్ను కీర్తిశేషుణ్ణి చేస్తాను." అనేసి, ధర్మవ్యాదుడు... తన జేబులో నుండి ఒక గుండుసూదిని తీసి రవి చేతిని పొడిచాడు.

"ఆఁ..." రవి బాధగా మూలిగాడు.

ఆ తర్వాత...కిరణ్ మోకాలిమీద, శేషు తొడమీద...గుండుసూదితో...వేగంగా...కసక్కుమని... రెండుపోట్లు పొడిచాడు.

వాళ్ళు బాధతో...క్రిందపడిపోయారు.

రక్తంతో...వాళ్ళ ప్యాంట్లు తడుస్తున్నాయి.

"ఏయ్...ఏంటిది...మా వాళ్ళను ఏం చేస్తున్నావ్..." అరిచాడు శాస్త్రి.

"రేయ్...నేను, నిన్ను ఏమీ చెయ్యడం లేదుగా! ఎందుకలా... అరుస్తున్నావ్? నోర్మూసుకో!" అని ధర్మవ్యాదుడు...మళ్ళీ రవి, కిరణ్, శేషుల వైపు తిరిగి, గుండుసూదితో... వాళ్ళ బుగ్గల మీద పొడిచాడు.

రక్తం...సర్రున కారి...వాళ్ళ చొక్కాలు తడిసిపోయాయి.

"ఒరేయ్...దొంగనాకొడకా...ఎవడురా నువ్వు...ఎందుకిలా చేస్తున్నావ్?" బాధతో అరుస్తూ...తిట్టాడు శేషు.

"ఒరేయ్...వీడెవడో సాడిస్టుగాడిలాగున్నాడు." అన్నాడు రవి, ఏడుస్తూ.

"ఒరేయ్...ఈయనను తిట్టకండిరా...మనల్ని ఇంకా హింసిస్తాడు." బాధను అణుచుకుంటూ చెప్పాడు కిరణ్.

శాస్త్రి...ముందుకు రాబోతుంటే...ధర్మవ్యాదుడు శాస్త్రి గొంతుకు రివాల్వర్ ను ఆనించి...వాళ్ళముగ్గురినీ చూస్తూ చెప్పాడు. "ఏరా...చిన్నగుండుసూదితో...రెండే...రెండు పోట్లుపొడిచితే...గిలగిలా తన్నుకుంటున్నారు. మరి...రెస్టారెంట్లో...మటన్ తింటూ...నాన్ వెజిటేరియన్ గురించి ఏదో లెక్చర్లిచ్చారు. ఏం...కోడినో, మేకనో...కోస్తున్నప్పుడు..... దానికి బాధగా ఉండదా?"

"మా మతగ్రంధంలో తినమనే ఉంది." అన్నాడు రవి.

"ఆంత్రోపాలజీ చదువు నాయనా! అలా ఎందుకుందో తెలుస్తుంది. మీ మతం, సముద్రతీరంలో పుట్టింది. అక్కడ, మూడు నెలలు మాత్రమే పంటలు పండుతాయి. మిగిలిన కాలమంతా...భూమి...మంచుతో కప్పబడి ఉంటుంది. మరి, ఆ ప్రాంతంవారు, ఏం తినాలి? సముద్రంలో దొరికే...చేపలు. కొన్నిమతాలు ఎడారి ప్రాంతంలో పుట్టాయి. అక్కడ ఖర్జూరపళ్ళు తప్ప ఏమీ దొరకవు. ఒంటెలు, గొర్రెలు, ఆవులు...ఏవి దొరికితే అవి తింటారు. తినాలి కదా...మరి బ్రతకడానికి!! ధ్రువప్రాంతాలలో ఉన్నవారిని...సీల్ చేపలనూ, వాల్ రస్ లనూ తినకుండా...ఏ మతాలు ఆపగలవు?

తప్పదు...వారు అవే తినాలి. మనదేశపు భౌగోళిక పరిస్థితి అలా లేదు. అందుకే...ఇక్కడ పుట్టిన బౌద్ధ, జైన మతాలు...మాంసాహారాన్ని నిరసించాయి. అసలు...మనం, మతాల గురించి ఎందుకు మాట్లాడాలిరా ఇప్పుడు...! పాలకూర, గోంగూర, బెండ, దొండ, పొట్ల, బీర ,చిక్కుడు, కాకర, వంకాయ... ఇన్ని ఉండగా...కోళ్ళూ, మేకల గొంతులు కొయ్యాలా?! అయినా, మీతో మాటలేమిట్రా! హింస...అంటే ఎలా ఉంటుందో చూడండి." అంటూ సూదితో, వాళ్ళ మొహాలూ, వీపులూ, కడుపు, కాళ్ళూ...ఎక్కడపడితే అక్కడ తూట్లు పొడవసాగాడు.

శాస్త్రికి అతడు చెప్పిందంతా విని...దిమ్మతిరిగిపోయింది.

మాటలు చూస్తే...తార్కికంగా ఉన్నాయి...చేతలు మాత్రం వికృతంగా ఉన్నాయి.

ధర్మవ్యాదుడు అక్కణ్ణించి కదిలాడు.

ముగ్గురూ...గిలగిలా తన్నుకుంటున్నారు.

"దొంగల...కొ...డు...కు..! సాడిస్టుముం...డా...కొ...డు...కు..." శేషు గిలగిలా తన్నుకుంటూనే తిట్టాడు.

* * *

సమయం...రాత్రి పన్నెండయ్యింది. సగం నగరం...నిద్రలో ఉంది!!

నెక్లెస్ రోడ్ లో ఒక బైక్ ఆగింది.

కార్తీక్, స్వప్న...బైక్ దిగారు. మసకమసక చీకటి...!

ఇద్దరూ...ఒకరి చేతిలో మరొకరు చేయి వేసుకుని...అడుగులో అడుగువేసుకుంటూ నెమ్మదిగా నడవసాగారు.

"మళ్ళీ నన్ను...హాస్టల్ దగ్గర ఎప్పుడు దింపేస్తావ్?" అడిగింది స్వప్న.

"హేయ్...వచ్చింది ఇప్పుడే కదా...అప్పుడే వెళ్ళిపోయే టైమ్ గురించి ఆలోచిస్తున్నావా?" అన్నాడు కార్తీక్.

"జస్ట్...క్యాజువల్ గా అడిగాను..." అంది, అతని భుజం మీద తలవాలుస్తూ.

ఇద్దరూ మరో పది అడుగులు వేసాక...అక్కడ ఉన్న ఓ పొదచాటుకు వెళ్ళి కూర్చున్నారు.

కార్తీక్...స్వప్న పెదవులను, తన పెదవులతో అందుకుని చప్పరించాడు.

ఆమె తియ్యగా మూలుగుతూ...కళ్ళు మూసుకుంది.

ఆ తర్వాత...అతని చేతులు...ఆమె వొంటిని తమకంతో తడిమాయి.

ఆమె...మెలికలు తిరిగి...గడ్డిలో పడుకుంది.

అతడు, ఆమె మీదికి వంగి...మెడ ప్రక్కన...కంఠం మీద నాలుకతో రాసాడు.

"ఎక్స్ క్యూజ్ మీ..." ఒక మగాడి కంఠం వినిపించింది.

కార్తీక్, స్వప్న ఉలిక్కిపడి, ఈ లోకంలోనికి వచ్చారు.

వాళ్ళ వెనక...యాభైఏళ్ళ వ్యక్తి నిలబడి ఉన్నాడు.

"ఏయ్...ఎవరు నువ్వు?" అడిగాడు కార్తీక్.

"ఛ...పట్టుమని రెండు పదులు నిండలేదు. చదువుకునే...వయసులో...నీకు రొమాన్సు కావాల్సివచ్చిందిరా.... అదీ...రాత్రిపూట పొదల చాటున..."

"ఏయ్...ఎవర్రా నువ్వసలు? నోర్మూసుకుని పో. ఇది మా ప్రైవేటు పని. ఇప్పుడు...హైదరాబాద్ లో ఇదంతా... కామన్. పో...పోపో..."అన్నాడు కార్తీక్ విసుగ్గా.

"హేయ్! నువ్వు చేస్తున్నది తప్పు." అన్నాడు ఆ వ్యక్తి.

"మేమిద్దరం లవ్వర్స్. పో...పోపో..." కసిరాడు కార్తీక్.

"అయితే మాత్రం...ఇలానా..."

"ఎహే...పోతావా లేదా..." ఏవేవో చెయ్యాలని ఉబలాటంగా వచ్చిన కార్తీక్ కు, ఆ వ్యక్తి వాలకం పిచ్చికోపాన్ని తెప్పిస్తోంది.

"చూడు బాబూ! నా కూతురిని...ఇలా వదిలివెళ్ళడం...నాకు ఇష్టం లేదు." కార్తీక్ అదిరిపడ్డాడు. "కు...కూతురా!!"

ఆ వ్యక్తి, స్వప్న తండ్రి అని తెలియగానే...కార్తీక్ చటుక్కున లేచి నిలబడ్డాడు. ఆమె, ఆశ్చర్యంగా చూస్తూ, "నేను...నీ కూతురినా?" అంది...కోపంగా.

"అవును."

"ఏయ్...పిచ్చిపిచ్చిగా ఉందా! కార్తీక్...వీడెవడో నాకు తెలీదు." మొదటివాక్యాన్ని ఆ వ్యక్తితోనూ...రెండవ వాక్యాన్ని కార్తీక్ తోనూ అంది.

"చూడమ్మా! ఎంత ప్రేమలో పడితే మాత్రం, ఇలా...కన్నతండ్రిని...తిట్టడం...బాగాలేదు. పదమ్మా..." అన్నాడు.

"అయ్యో...ఎవర్రా నువ్వు? ఎందుకు మమ్మల్ని చంపుకుతింటున్నావ్...ఏదో సరదాగా ఎంజాయ్ చెయ్యాలని వస్తే...ఇలా దాపురించావేంట్రా?" అంది.

"తండ్రిని అలా ఏకవచనంలో పిలవమని...నీకు ఏ గాడిదకొడుకు చెప్పాడు?" అన్నాడు ఆ వ్యక్తి, సీరియస్ గా.

ఆమె, కార్తీక్ ను పట్టుకుని చెప్పింది. "కార్తీక్...నిజంగా వీడెవడో నాకు తెలీదు. వీడు...మా నాన్నకాదు. మా నాన్న బాపట్లలో ఉన్నాడని తెల్సుగా!"

కార్తీక్, ఆ వ్యక్తి వంక కోపంగా, అనుమానంగా చూసాడు.

"ఈరోజే...బాపట నుండి వచ్చానమ్మా. నీకు ఇష్టం అని...జీడిపప్పు కూడా తెచ్చాను." అన్నాడు ఆ వ్యక్తి.

బాపట్ల, చీరాల చుట్టుప్రక్కల ప్రాంతాలలో...జీడిపప్పు బాగా దొరుకుతుందని...స్వప్న, కార్తీక్ కు చాలాసార్లు చెప్పింది.

"కార్తీక్! వీడు ఎవడోగానీ...అబద్దాలు చెపుతున్నాడు." అంది.

కార్తీక్, ఆ వ్యక్తి కాలర్ పట్టుకుని, "ఏయ్...నోర్మూసుకుని పోతావా? ట్యాంక్ బండ్ లో...ముంచమంటావా?"

అన్నాడు.

"నా కూతురిని నాతో పంపు...వెళ్ళిపోతా..."

"మళ్ళీ అదే కూత!"

"చివరిపదంలో...చివరి అక్షరానికి కొమ్ము ఇచ్చి...దానిప్రక్కన రు...అనే అక్షరం రాస్తే...వచ్చేది కావాలి."

కార్తీక్ కు, అతడేమి చెప్పాడో అర్థం కాలేదు.

స్వప్నకు అర్థమయ్యింది. కార్తీక్ అన్న వాక్యంలో... చివరి పదం...కూత!

కార్తీక్, అతణ్ణి వదిలేసి, "పద స్వప్న...పోదాం." అన్నాడు.

ఇద్దరు...వేగంగా...బైకు దగ్గరికి నడిచారు.

బైకు టైరు...ఎవరో విప్పేసారు!!

"బాక్ టైరు...!" అరిచాడు కార్తీక్. మిస్సయిన వెనకటైరు భాగాన్ని చూస్తూ.

స్వప్న...ఆందోళనగా అటూ ఇటూ చూసింది.

ఆ వ్యక్తి...తమవైపే వస్తూ...మరో పొద దగ్గరున్న టైరును చేతిలోనికి తీసుకుని...ఆమెకు చూపించాడు.

ఆమె, కార్తీక్ ను గిల్లి...ఆ వ్యక్తి వైపు చూడమని చెప్పింది.

ఆ వ్యక్తి...టైరును...కొరుకుతున్నాడు. ఐతే...పటిష్టమైన రబ్బరు కాబట్టి...చిన్నముక్క కూడా...ఊడిరాలేదు.

"నేనే...టైరు విప్పాను. హ్హాహ్హాహ్హా...నువ్వెలాగూ నా కూతురిని నాతో పంపవని, నాకు తెలుసు." ఆ వ్యక్తి వెకిలిగా నవ్వుతున్నాడు.

కార్తీక్ కు పట్టరాని కోపం వచ్చింది. వేగంగా...ఆ వ్యక్తి వైపు కదిలాడు.

ఆ వ్యక్తి...అంతకంటే వేగంగా...టైరును హుసేన్ సాగర్ లో విసిరేసాడు.

కార్తీక్ కు...ఏడుపు, కోపం, ఆవేశం...ఒకేసారి తన్నుకొచ్చాయి.

"దొంగనా..." అరుస్తూ...ఆ వ్యక్తి దగ్గరికి వచ్చేసి, కడుపులో గుద్దబోయాడు. ఆ వ్యక్తి...ఆ దెబ్బను తప్పించుకుని...పిడికిలి బిగించి, కార్తీక్ మొహంమీద...గుద్దాడు.

ఆ దెబ్బకు...కార్తీక్ కు కళ్ళు బయర్లు కమ్మాయి.

ఆ వ్యక్తి మరో దెబ్బకొట్టాడు. కార్తీక్ క్రింద పడిపోయాడు.

ఆ వ్యక్తి...గబగబా...కార్తీక్ చొక్కా, ప్యాంటు విప్పి...తన భుజంమీద వేసుకుని...వెనక్కి తిరిగాడు.

వెనక...పదడుగుల దూరంలో...ఒక పోలీస్ కానిస్టేబుల్ నిలబడి ఉన్నాడు.

* * *

సమయం...రాత్రి పన్నెండున్నర!

"వ్వాట్?!" దాదాపుగా అరిచినట్లుగా అడిగాడు జ్ఞానచంద్ర.

"అవును." అన్నాడు అతని హాస్పటల్ లో పనిచేసే...సైకియాట్రిస్టు రాఘవేంద్ర.

"కానీ...అలా చెయ్యడం మంచిది కాదు. మనవాళ్ళనే...మనం బంధించడం అంత మంచిది కాదేమో?"

"తప్పదు సార్! నిజానికి...మీరు చేసిన ఫోన్...కమీషనర్ ఎత్తకపోవడమే మంచిదయ్యింది. ఒకవేళ... ఎత్తుంటే... ఈపాటికి మీడియాకు తెలిసి అల్లకల్లోలం అయ్యుండేది. ముందు...నేను చెప్పినట్లు చెయ్యనివ్వండి. లేదంటే...చిక్కుల్లో పడతాం."

"పడతామేమిటయ్యా...ఆల్ రెడీ పడ్డాం!" జ్ఞానచంద్ర మొహం...పది లంఖణాలు చేసిన వాడిలా ఉంది.

"మరింత చిక్కుల్లో పడకుండా...జాగ్రత్తపడదాం."

జ్ఞానచంద్ర...రెండు నిమిషాలు ఆలోచించి, "సరే!" అన్నాడు.

ఆ తర్వాత...ఇద్దరూ...ఆ గదిలో నుండి...మరో గదిలోనికి నడిచారు. అక్కడ...నలుగురు వార్డ్ బాయ్స్ కూర్చునివున్నారు.

సాయంత్రమే ఇంటికి వెళ్ళిపోవాల్సినవారు...ఆ రోజు జరిగిన సంఘటనతో...వాడిపోయిన మొహాలతో... కూర్చుని వున్నారు.

## అందరూ మేధావులే!?!

- కండ్లకుంట శరత్ చంద్ర

### పార్ట్ - 2

సీతాఫల్ మండీ రైల్వేస్టేషన్. ఫ్లాట్ ఫారమ్ వెలుగులోనూ, రైలుపట్టాలు చీకట్లోనూ, సగం చెక్క బెంచీలు... చీకటి వెలుగుల్లోనూ ఉన్నాయి. సమయం...రాత్రి పది!

నార్ల రాజశేఖర్ ఫ్లాపయిన సినిమా ప్రొడ్యూసర్ లాగా, చిట్ ఫండ్ పెట్టి...దివాళా తీసిన వ్యక్తిలాగా, పంక్చరైన స్కూటర్ టైరులాగా...మొహాన్ని వేళ్ళాడేసుకుంటూ...ఫ్లాట్ ఫారమ్ మీదికి వచ్చాడు.

ఫ్లాట్ ఫారమ్ మీద...అక్కడక్కడా కలిపి...ఓ అయిదారుగురుదాకా మనుషులున్నారు.

అతడు...ఓ వ్యక్తి దగ్గరికి వెళ్ళి అడిగాడు.

"ఇప్పుడు...రైలు వస్తుందా?"

"వస్తుందనే అనుకుంటున్నాను. ఐతే...ఇప్పుడో, ఇంకెప్పుడో మాత్రం నాకు తెలీదు."

"అదేమిటి?"

"నేను ప్రయాణీకుణ్ణి కాను. టైమ్ పాస్ కోసం వచ్చాను."

"ఓహ్! ఇంతకూ...ఆ వచ్చేరైలు...కాచిగూడ నుండి, సికిందరాబాద్...రూట్ లో వస్తుందా...లేక... సికిందరాబాద్ నుండి, కాచిగూడ వైపా?"

"పో పోవయ్యా...నేనేమైనా... ఎంక్వైరీ ఆఫీసు క్లర్కును అనుకున్నావా?"

"ప్లీజ్ సర్...చెప్పండి." అర్థించాడు.

"అరే...నాకు తెలీదు. వచ్చినప్పుడు...చూడు."

"అది కాదా్సర్! అది...ఏ ప్లాట్ ఫారమ్ మీదికి వస్తుందో తెలిస్తే...ఆ రైలుపట్టాల మీద పడుకుంటాను."

"ఏంటీ?" ఆ వ్యక్తి కీచుగా అరిచాడు.

"అవును సార్...ఆత్మహత్య చేసుకుందామని."

"ఏయ్...పిచ్చిపిచ్చిగా ఉందా! ఏం మాట్లాడుతున్నావ్?"

"మంచిమంచిగా ఉంది. ఆత్మహత్య చేసుకుంటానని తెలుగులోనే కదండీ చెప్పాను..."

"నీ పేరేమిటి?" కంగారుగా అడిగాడు ఆ వ్యక్తి.

"నార్ల రాజశేఖర్."

"చూడు రాజశేఖర్...నువ్వూ...."

"నార్ల రాజశేఖర్!"

"ఊఁ! సరేగానీ...రాజశేఖర్...నువ్వూ..."

"నార్ల...నార్ల రాజశేఖర్."

"ఓరి నీ ఇంటిపేరును...బొందలో పెట్ట! సరే...నార్ల రాజశేఖర్...నువ్వు...ఆత్మహత్య ఎందుకు చేస్కోవాలనుకుంటున్నావ్?"

"అది నేను చెప్పను."

"చెప్పకపోతే...రైలు ఏ పట్టాలమీదికి వస్తుందో నేనూ చెప్పను."

"ఐతే...వేరేవాళ్ళను అడుగుతా..." అని రాజశేఖర్ వెళ్ళిపోసాగాడు.

'వీడి అసాధ్యం కూలా!' అని మనసులో అనుకుంటూ...గబగబా...నార్ల రాజశేఖర్ వెనకే నడిచాడు ఆ వ్యక్తి.

నార్ల రాజశేఖర్, మరో వ్యక్తిని అడిగి, రైలు ఏ ప్లాట్ ఫారమ్ మీదికి వస్తుందో కనుక్కుని...వేగంగా...ప్లాట్ ఫారమ్ చివరిదాకా నడిచి...క్రిందికి దిగేసి...పట్టాల మీదికి వెళ్ళాడు.

"ఒరేయ్...ఆగు, ఆత్మహత్య మహాపాపం." అరిచాడు ఆ వ్యక్తి.

"పో...పోవయ్యా. నన్ను చావనివ్వు." అన్నాడు నార్ల రాజశేఖర్ పట్టాలమీద...వైకుంఠం సీన్ లో...విష్ణువు పాడుకుంటున్నట్లుగా...పడుకుంటూ.

"ఒరేయ్...లేవరా బాబూ." అనాడు ఆ వ్యక్తి అరుస్తూ.

"అబ్బబ్బా! చచ్చిపోయేటప్పుడు...ప్రశాంతంగా చావనివ్వకుండా...ఏంటయ్యా నీ బాధ, గొడవా...ఆఁ! పో...పో..."

"బాబూ...రాజశేఖర్..."

"నార్ల రాజశేఖర్."

"ఒరేయ్...వొంట్లో కాల్షియం తగ్గిందని డాక్టర్ చెప్పాడని, శ్మశానంలోనికి వెళ్ళి...కాష్టంలో ఎముకలు ఏరుకొచ్చి, వాటిని చూర్ణం చేసి తినే...తిక్కలోడిలా ఉన్నావే! లే...లేలే..." ఆరిచాడు ఆ వ్యక్తి.

"అబ్బా! అసలే....గాలి సరిగ్గా లేదని, ఉక్కపోస్తోందని నేను ఏడుస్తుంటే....సూర్యకాంతం తమ్ముడిలాగా...ఏంటయ్యా నీ నసుగుడు. ఏదైనా...అట్టముక్క దొరుకుతుందేమో చూడు. వీలైతే...విసురు." అన్నాడు నార్ల రాజశేఖర్.

"ఏమిటీ...నేను విసరాలా? నువ్వు...ఆనందంగా...ఆత్మహత్య చేసుకుంటావా? నేను, నీ కంటికి చద్ది దినపత్రికను చదివే మొద్దుమొహంలా కనిపిస్తున్నానా? మర్యాదగా...లేస్తావా...పోలీసులకు ఫోన్ చెయ్యనా?"

దూరంగా రైలుకూత వినిపించింది.

అంతే!! ఆ వ్యక్తి...నార్ల రాజశేఖర్ వంక కోపంగా చూసి, క్రిందికి వంగి...రైలు పట్టాల మీది నుండి, అతణ్ణి లాగబోయాడు.

అయితే...నార్ల రాజశేఖర్...ఆ వ్యక్తికన్నా బలవంతుడు. తాను లేవకుండా...రివర్సులో ఆ వ్యక్తిని లాగి...తన ప్రక్కన పడుకోబెట్టుకున్నాడు.

"ఒరేయ్! వదలరా...నన్ను వదులు..." ఆ వ్యక్తి గింజుకోసాగాడు.

"కూఁ...ఛుక్ ఛుక్ ఛుక్..." దూరంగా రైలు శబ్దం.

"ఒరేయ్...నా పెళ్ళానికి నేనొక్కడినే మొగుణ్ణిరా! ఒరేయ్...నన్ను విడవరా. ఏదో...పుణ్యం చేద్దామని వస్తే.... నన్ను చంపుతావా..." ఆ వ్యక్తి గింజుకుంటూ ఏడవసాగాడు.

రైలు వేగానికి...పట్టాలలో ప్రకంపనం!

రైలు వేగంగా...దూసుకొచ్చింది!!

"ఆఁ...." ఆ వ్యక్తి పెట్టిన కేక...రైలు శబ్దంలో కలసిపోయింది.

* * *

విద్యానగర్ లోని ఓ రెస్టారెంట్! సమయం...రాత్రి పదిన్నర.

"ఒరేయ్! అది వారపత్రికో, మాసపత్రికో కాదు. మెనూ కార్డు. అంత లీనమైపోయి చదువుతున్నావేంటి?" అడిగాడు శేషు రవిని.

"రేయ్...డబ్బు ఖర్చుపెడుతున్నాం. ఇక్కడ ఏమేం ఉన్నాయో...ఆ మాత్రం చదవకపోతే ఎలా?" అన్నాడు రవి.

"ఎప్పట్లా చికెన్ బిర్యానీ వద్దు. కాస్త వెరయిటీగా ఆర్డరిద్దాం. నాకు గొర్రె లివర్ కావాలి. అలాగే...తలకూడా." అన్నాడు కిరణ్, నాలుకను పెదవులకు అద్దుకుంటూ.

"వారం రోజుల్లో జరగబోయే కబడ్డీ పోటీలకు...ఇప్పటినుండే బలం సంపాదించాలిగా!

"ఊఁ...మటన్ తిందాం...చికెన్ వద్దు ఈసారి." అన్నాడు శేషు. అందరూ ఆర్డరిచ్చారు.

"వెజ్ నూడిల్స్." అన్నాడు రామశాస్త్రి.

మిగతా ముగ్గురూ పగలబడి నవ్వారు.

"కోకిల మధ్య కాకిలాగా...మాలో నువ్వొక్కడివే వెజిటేరియన్ వి. నువ్వూ ముక్క తినటం అలవాటు చేసుకో శాస్త్రి." అన్నాడు శేషు.

"కాకులూ...కోకిలలూ...పురుగులు తింటాయి. అంచేత, నీ పోలిక బాగాలేదు. కౄరమృగాల మధ్య...ఆవులాగా అను. బావుంటుంది." అన్నాడు శాస్త్రి, చురక అంటిస్తున్నట్లుగా.

"అంటే...మేము కౄరమృగాలమా!" అన్నాడు రవి, వెటకారంగా.

"మరి...వాటికీ, మీకూ ఏం తేడా? కనీసం అవే నయం. దేవుడు వాటికి ఆహారంగా ఇచ్చిన వాటిని, అవి తింటున్నాయి. మీరు అలా కాదు. రుచులకోసం అమాయకమైన ప్రాణులను తింటున్నారు." అన్నాడు శాస్త్రి.

"నువ్వూ మా కులంలో పుట్టి వుంటే తెల్సేది." అన్నాడు శేషు.

"కులం గురించి మాట్లాడడం అనవసరం. నేను ప్రాణం గురించి మాట్లాడుతున్నాను." అన్నాడు శాస్త్రి.

"అబ్బ...ఛా...! అయినా...నీకేం తెల్సురా...నాన్ వెజ్ లోని మజా!" అన్నాడు కిరణ్.

"జీవాలను పెంచి, చంపుకుతినడం మజానా! అది మానవుడికి పంటలు పండించడం...తెలీదు. ఇప్పటి పరిస్థితి అలా కాదే!" అన్నాడు శాస్త్రి.

"ఏరా...నువ్వేదో పెద్ద అహింసావాదిలా ఫోజుకొడుతున్నావ్. ఏం? మొక్కలలో, ఆకులలో ప్రాణం ఉండదా?" ఇలాంటి చర్చలలో...'అహింసావాదం' పేరు చెప్పే శాఖాహారుల వాదనను చీల్చిచెండాడేందుకు వాడే బలమైన అస్త్రాన్ని

వదిలాడు కిరణ్.

"ఉంటుంది. మనం ఆహారం కోసమే...దేవుడు వాటిని సృష్టించాడు. కానీ, జంతువులను మాత్రం....మన ఆహారం కోసం కాదు." అన్నాడు శాస్త్రి.

"ఛా! అలాగని దేవుడు నీకు చెప్పాడా?" అడిగాడు శేషు.

అందరూ ఫక్కున నవ్వారు.

శాస్త్రి సమాధానం చెప్పలేదు.

అందరూ...భోజనం ముగించి, బయటికొచ్చి...శేషు కారు ఎక్కారు. వాళ్ళందరూ ఉస్మానియా యూనివర్శిటీ స్టూడెంట్స్. శేషు, తన స్నేహితుడి కారు తెచ్చాడు. కారు...ఉస్మానియా యూనివర్శిటీ వైపు వెళుతోంది.

"హ...లో...." ఓ కొత్త కంఠం.

జలుబు చేసిన గేదె...అరుపులా ఉంది... ఆ కంఠం.

కారు సడెన్ బ్రేక్ తో ఆగింది.

అందరూ...డిక్కీ వైపు చూసారు. అంబాసిడర్ కార్లలాగా...డిక్కీ అంటే...కారు వెనక...సంపూర్ణంగా మూసుకుపోయి ఉండదు...ఈ రోజుల్లో రోడ్లమీద తిరిగే... తొంభై శాతం కార్లలో! కారు బ్యాక్ సీట్ వెనక...కాస్త స్థలాన్ని వదులుతారు! అదే డిక్కీ.

"ఏయ్...ఎవర్రా నువ్వు?" కోపంగా అడిగాడు కిరణ్.

ఆ వ్యక్తి...చిద్విలాసంగా నవ్వుతున్నాడు. ఆ వ్యక్తి చేతిలో...రివాల్వర్ ఉంది. రమణారెడ్డి వొంట్లోనుండి....పది కిలోల మాంసం మైనస్ చేస్తే ఎలా ఉంటుందో...ఆ వ్యక్తి శరీరం అలా ఉంది.

"రేయ్...బక్కోడా! ఎవర్రా నువ్వు? దిగు...దిగుబే!" అన్నాడు శేషు.

"చూడు నాయనా! వయసులో...నీకంటే పెద్దవాడిని. పైగా...నా చేతిలో...నల్లగా తళతళ మెరుస్తూ...ఈ బుజ్జిముండ ఉంది చూసారు కదా! కనీసం...దీనికైనా మర్యాద ఇవ్వచ్చుగా! పాపం...దీనికి నాకున్నంత సంస్కారం లేదు.

తిక్కవాగుడు వాగితే...పాపం...దీనికి వాంతొస్తుంది. ఇందులో ఉండే ఇనుపగుండును వాంతి చేసుకుంటుంది. ఏం....నాయనా....అర్థమయ్యింది కదా!" అన్నాడు ఆ వ్యక్తి.

"అసలు...ఎవరు మీరు? మీకు ఏం కావాలి?" అడిగాడు శాస్త్రి.

"ఇదీ...బుద్ధిమంతుడి లక్షణం అంటే! నా పేరు...ధర్మవ్యాదుడు. మీరు...ఈ వాహనాన్ని...సరాసరి....జీడిమెట్లదారిలోనికి తీసుకెళ్ళండి."

నలుగురూ మొహామొహాలు చూసుకున్నారు.

"మీరు ఆలస్యం చేసినా, పారిపోజూసినా, అరిచినా, వెధవ తెలివితేటలు ప్రదర్శించినా...దీనికి వరుసగా వాంతులౌతాయి. ఆ తర్వాత మీ ఇష్టం."

శేషు, ఏం చేద్దామన్నట్లు...మిత్రులవంక చూసాడు. మిత్రులు ఏం ఆలోచిస్తున్నారో....అర్థం కాలేదు.

"ఏం నాయనా! మచ్చుకు...వీణ్ణి కాల్చెయ్యనా?" రివాల్వర్, కిరణ్ కణతలకు గురిపెట్టి అడిగాడు.

"ఒరేయ్ శేషూ...వెళ్ళరా...ఈయన చెప్పినట్లు చెయ్యి." భయంతో అరిచాడు కిరణ్.

కారు ముందుకు పరుగెత్తింది.

అరగంటలో...జీడిమెట్ల దాకా వచ్చేసింది.

రోడ్డుమీద అంతా చీకటి.

"కారు...ఓ ప్రక్కన ఆపు నాయనా." అన్నాడు.

కారు ఆగింది.

"దిగండి నాయనా!" అన్నాడు, తానూ దిగుతూ.

అందరూ దిగారు.

# అందరూ మేధావులే!?!

- కండ్లకుంట శరత్ చంద్ర

## పార్ట్ - 4

జ్ఞానచంద్ర గొంతు సవరించుకున్నాడు.

"మీ అందరికీ ఎలా కృతజ్ఞతలు చెప్పాలో...నాకు అర్ధంకావడంలేదు. మీరేగనక ఈ రోజు... చురుకుగా పని చేసుండకపోతే...పరిస్థితి ఇంకా...దారుణంగా ఉండేది."

తమను తిడతాడేమోనని...ఉద్యోగం నుండి పీకిపారేయించేస్తాడనీ మధనపడుతున్న ఆ నలుగురికీ... ఆయన మాటలు పన్నీటి జల్లులా తగిలాయి. నలుగురూ...సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

"మీరు చేసిన పనికిగానూ...మీకు ఒక్కొక్కరికీ...పాతికవేల రూపాయలు...నా పర్సనల్ అకౌంట్ నుండి...బహుమతిగా ఇస్తున్నాను."

ఆ నలుగురూ...ఆనందంతో లేచి నిలబడ్డారు.

"అయ్యా...చాలా సంతోషం..." అన్నాడు సుబ్బన్న.

"నా కూతురికి పెళ్ళి చేస్తున్నాను సార్. పెళ్ళిబట్టలు...ఈ డబ్బుతో కొంటాను." అన్నాడు శీనయ్య.

"నా అప్పు...సగం తీరిపోతుంది సార్." అన్నాడు ఖాజా.

"మీరు దేవుడు సార్!" అని మాత్రం అన్నాడు ఏసుపాదం.

"అయితే...సమస్య...పూర్తిగా సమసిపోలేదని మీకూ తెలుసు. మీరు...నాకు పూర్తిగా సహకారం అందించాలి." అన్నాడు జ్ఞానచంద్ర.

"అయ్యో...మీరు చెప్పాలా సార్! అది...మా డ్యూటీ! మేము...అదే పనిమీద...ఉంటాం." స్థిరంగా అన్నాడు ఖాజా.

"మీరు...ఆ పని చేస్తారని నాకు తెలుసు. కానీ...ఒక విన్నపం! దయచేసి...ఈ విషయం...మీడియాకు తెలీకూడదు.

తెలిస్తే...మన పరువుపోతుంది. విషయం...మనలోనే ఉండాలి. మనమందరం...కలిసి...సాధిద్దాం." అన్నాడు జ్ఞానచంద్ర.

అందరూ తలలూపారు.

"ఆ...బాస్టర్డ్...శేఖర్ గాడు కనిపిస్తే..." జ్ఞానచంద్ర మాట పూర్తికాకముందే...శీనయ్య అన్నాడు..." పట్టి తెస్తాం బాబూ."

"వద్దు. దొరికితే...ముందు కనీసం...రెండు పళ్ళైనా రాలగొట్టండి. ఆ వెధవకు జ్ఞానదంతం...ఇంకా రాలేదు సరికదా...అజ్ఞానదంతాలు ఎక్కువై...కొట్టుకుంటున్నాడు." అన్నాడు జ్ఞానచంద్ర పళ్ళు పటపటకొరుకుతూ.

నలుగురూ తలలూపారు.

"మీడియాకు తెలీకుండా...జనం దృష్టికి రాకుండా...మీరు ఈ పని పూర్తిచెయ్యాలి. అలా చేస్తే...మరో పాతికవేలు అదనంగా ఇస్తాను." చెప్పి బయటికి నడిచాడు జ్ఞానచంద్ర వాళ్ళూ...వాళ్ళతోపాటు...రాఘవేంద్ర బయటికి నడిచాడు.

వాళ్ళ పని ఏమిటో...వాళ్ళకు విడమరిచి చెప్పనక్కర్లేదు!!

బయటకి వెళ్ళగానే...అందరూ తలో దిక్కుకు కదిలారు.

ఆ అయిదుగురిలో ఒకరు...సెల్ ఫోన్ బయటికి తీసి...ఫోన్ చేసారు.

"హలో..." కరుకుగా వినిపించింది అవతలి నుండి ఓ కంఠం.

"హలో..."

"ఊఁ! చెప్పు...ఏమంటున్నాడు...జ్ఞానచంద్ర."

"టెన్షన్ పడుతున్నాడు. నలుగురికీ తలో పాతికవేలు ఇచ్చాడు. ఇంకా ఇస్తాడట...పని పూర్తయితే..."

"హ్హాహ్హాహ్హా...హ్హాహ్హాహ్హా...అమాయకుడు. నీకు...నా థాంక్స్! నువ్వు సహాయం చేసుండకపోతే...నా పరిస్థితి ఘోరంగా ఉండేది. అసలే...వారంరోజుల్లో...నేనొక హత్య...చేయాల్సివుంది.

"ఎవరిని?"

"అది నీకు అనవసరం..." అవతల ఫోన్ కట్ అయ్యింది.

ఫోన్ కట్ చేసిన వ్యక్తి...ప్రొఫెషనల్ కిల్లర్...యశ్వంత్!

తన స్వార్థం కోసం...పోలీస్ డిపార్ట్మెంట్ నూ, న్యాయస్థానాన్ని తెలివిగా మోసంచేసి...ఆఖరకు... ఈరోజు... తన చదరంగంలో భాగంగా...జ్ఞానచంద్రను ఇక్కట్లలోనికి నెట్టిన...యశ్వంత్!!

యశ్వంత్ కు...జ్ఞానచంద్రపై ఎలాంటి పగ, ప్రతీకారభావనా లేవు!

ఒక ఏనుగు అడ్డదిడ్డంగా పరుగెత్తుతుంటే...అడ్డంవచ్చే కుందేళ్ళను, కుక్కపిల్లలను పట్టించుకోను. అలా...యశ్వంత్ అనే పిచ్చి ఏనుగుకు...జ్ఞానచంద్ర అనే కుందేలు పిల్ల అడ్డం వచ్చింది! ఇక్కడ...ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే...ఏనుగు తొక్కడం వల్లే...తన ఇల్లూ... వాతావరణం అస్తవ్యస్తమయ్యాయని కుందేలుకు తెలీదు.

కుందేలు...తన పరిసరాలు బాగుచేసుకునే పనిలో పడిందే తప్ప...తన పరిసరాలను ఎవరు ధ్వంసం చేసారో... ఆలోచించే స్థితిలో అస్సలు లేదు.

* * *

కృష్ణకిరణ్...హాల్లో నిలబడి ఉన్నాడు.

అతనికి చెరోవైపు...వాచ్ మెన్, ఆ ఇంటి పనివాడు నిలబడి ఉన్నారు.

బెడ్ రూమ్ లో నుండి...సన్నగా, ఎత్తుగా, తెల్లగా ఉన్న ఓ వ్యక్తి బయటకి వచ్చాడు.

"సార్...నిద్ర డిస్టర్బ్ చేసినందుకు సారీ. వీడెవడో...దొంగవెధవ...మన ఇంటి గోడ దూకాడు సార్" చెప్పాడు వాచ్ మెన్.

బెడ్రూంలో నుండి వచ్చిన ఆ వ్యక్తి, కృష్ణకిరణ్ వంక చూసి, "ఏరా...దొంగవెధవా...నా ఇంట్లో...ఏం ఎత్తుకుపోదామని వచ్చావ్ రా...?" నిద్రగొంతుతో అడిగాడు.

కృష్ణకిరణ్...అతని వంక పరీక్షగా చూసి... "సార్...మీరు...మీరు...వావ్...వావ్...పి.వి. రాజకృష్ణనాథ్ వర్మ... కదూ!!" అన్నాడు సంబరంగా.

"అవును." అన్నాడు ఆవులిస్తూ.

"మీరేంటిసార్...ఇక్కడున్నారు? మీరు...సినిమా డైరెక్టర్ కదా?" అన్నాడు కృష్ణకిరణ్.

"ఇది నా ఇల్లు...అని తెల్సుకోకుండానే దొంగతనానికి వచ్చావా?" అన్నాడు దర్శకుడు.

"నేను దొంగతనానికి రాలేదు సార్!"

"మరి? నా ఆటోగ్రాఫ్ కోసం వచ్చావా?"

"మీరేమైనా...సచిన్ టెండుల్కరా...అబ్దుల్ కలామా...మీ సంతకం నాకెందుకు సార్?" అది వినగానే... దర్శకుడి మత్తు వదిలింది.

"మరి ఎందుకొచ్చావ్?" అడిగాడు కోపంగా.

"నన్ను...దెయ్యం తరిమింది సార్."

"ఏంటీ?" మొహం చిట్లించి అడిగాడు దర్శకుడు.

"దెయ్యం సార్."

"దెయ్యమా...రౌడీలా?"

"దెయ్యమే సార్!"

"ఈ రోజుల్లో...దెయ్యాలేంటయ్యా...పిచ్చా నీకు?"

"అదేంటిసార్...అలా అంటున్నారు. దెయ్యాలరాత్రి...అని మీరో సినిమా తీసారుగా."

"హేయ్! మా నమ్మకాలతో సినిమాలు తీయడానికి...మేమేమీ...కె. విశ్వనాథ్...తమ్ముళ్ళమో...జంధ్యాల శిష్యులమో కాదు."

"............"

"నిజం చెప్పు. దొంగతనానికి వచ్చి...కథలు చెప్తున్నావ్ కదూ."

"లేద్సార్...! అమ్మతోడు...సార్! నిజంగా దెయ్యాన్ని చూసాను సార్. ఆ భయంతోటే...అనుకోకుండా మీ ఇంటికి గోడ దూకాను సార్!"

"నేనుగానీ...సమయానికి చూడకపోయుంటే...మన కుక్కకు బలయ్యేవాడు సార్!" అన్నాడు వాచ్ మెన్, దర్శకునితో.

దర్శకుడు 'అలాగా!' అన్నట్లు తలూపి...కృష్ణకిరణ్ వంక చూసి, "సరే! వెళ్ళిపో." అన్నాడు.

"నేను బయటికి వెళితే... ఆ దెయ్యం మళ్ళీ వస్తుందేమో సార్!" భయంభయంగా అన్నాడు కృష్ణకిరణ్.

"చూడు! ఒకవేళ అది దెయ్యమే అయితే...నిన్ను చంపాలని అనుకుంటే...అది ఎక్కడికైనా వస్తుంది. కేవలం బయటమాత్రమే...వెంటాడదు. అది దెయ్యమే అయితే, మా ఇంట్లోనికి రావాలిగా? మరి...రాలేదేం? సో...అదంతా నీ భ్రమ, వెళ్ళు." తార్కికంగా వివరించడానికి ప్రయత్నించాడు...అస్సలు లాజిక్కే లేకుండా సినిమాలు తీసే...ఆ దర్శకుడు.

కృష్ణకిరణ్...అనుమానంగానే తలూపి...బయటికి నడిచాడు.

అతడు...బయటికి నడవగానే...దర్శకుడు. వాచ్ మెన్ వంక కోపంగా చూసి, చెప్పాడు. ఇదే...లాస్ట్ వార్నింగ్... ఇంకోసారి ఇలా జరిగితే...నీ ఉద్యోగం పోతుంది."

"సారీ సర్! మిమ్మల్ని...నిద్రలేపను."

"నేను తిడుతోంది...నన్ను నిద్రలేపినందుకు కాదు."

"..........."

"మన...ప్రభాకర్ బాబును...కుక్క అని పిలిచినందుకు" చెప్పి, విసవిసా బెడ్రూంలోనికి వెళ్ళిపోయి.... 'అసలు... దెయ్యాలు నిజంగా ఉన్నాయా?! ఎందుకైనా మంచిది...' అనుకుంటూ...ఆంజనేయస్వామి ఫోటోలు దిండుక్రింద పెట్టుకుని పడుకున్నాడు. దర్శకుడికి...తన కుక్క అంటే ప్రాణం. అయితే...ఆ కుక్కకు...తనకు పారితోషకం ఎగ్గొట్టిన నిర్మాత... ప్రభాకర్ బాబు పేరు పెట్టాడు.

వెర్రి...వేయి విధాలు!!

కృష్ణకిరణ్, గేటు దాటి బయటికి వచ్చాడు. దెయ్యం ఎక్కడా కనిపించలేదు.

'హమ్మయ్య!' అనుకుంటూ...గబగబా నడవసాగాడు.

అతడు...అరకిలోమీటర్ నడిచాక...ఒక చెట్టుకు...తలక్రిందులుగా వ్రేలాడుతూ...తనను తరిమిన దెయ్యం కనిపించింది.

అతడి వొంట్లో...రక్తపోటు...కాస్త పెరిగింది. భయంతో పళ్ళు పటపట కొట్టుకున్నాడు.

ఆ దెయ్యం...సునాయాసంగా...చెట్టు నుండి క్రిందికి దూకింది.

దాని కళ్ళు...ఎర్రగా కాలిన చింతనిప్పుల్లా ఉన్నాయి!!

ఒక్కసారిగా...కృష్ణకిరణ్ వైపు దూసుకొచ్చింది.

"బ్యా....వ్...." ఒక్క పొలికేకపెట్టి సందుల్లో పడి పరుగెత్తసాగాడు. అది...అతణ్ణి తరుముతూనే వుంది!!

* * *

అతడు గజగజ వణికిపోతున్నాడు.

"ఎందుకు...అట్లా వణుకుతుండావ్?" అడిగాడు రైల్వే పోలీస్, ఆ వ్యక్తిని ఎగాదిగా చూస్తూ.

"సా....ర్....న....న్ను....న్ను....న్ను...."

"ఏమైనాది? మలబద్దకమా? అట్లా...పలుకుతుండావేంది?"

"క్...క్...కా...దు...సా...ర్...! ఒకడు నన్ను చంపబోయాడు సార్." వణుకుతున్న కంఠంతో చెప్పాడు.

"ఏమైనాది?!" నింపాదిగా అడిగాడు పోలీస్.

"సార్...నా పేరు...సుబ్బారావు. మా ఇల్లు...ఈ రైల్వేస్టేషన్ వెనకే...! నేను...టైంపాస్ కని...అప్పుడప్పుడు.... ఈ స్టేషన్ లోనికి వచ్చి కూర్చుంటాను. ఒకడు...నా దగ్గరికి వచ్చి...ఆత్మహత్య చేస్కోవాలి...రైలు ఎన్నింటికి, ఏ ప్లాట్ ఫారమ్ మీదికి వస్తుందీ...అని అడిగాడు సార్! వాడికి, నేను ఆ వివరాలు చెప్పకపోయేసరికి...వేరేవాళ్ళను అడిగాడు సార్. ఆ తర్వాత...పట్టాలమీద పడుకున్నాడు సార్! చూస్తూ చూస్తూ ఒక మనిషి ప్రాణం పోతుందంటే...ఎలా ఊరుకుంటాం సార్! నేను... వాణ్ణి రక్షించాలని వెళ్ళాను సార్! కానీ...వాడు...నన్నూ పట్టాల మీదికి లాగాడు సార్."

"ఓహో! మరి చచ్చిపోలేదేం?" అడిగాడు పోలీసు వాచీ చూసుకుంటూ.

"అదేంట్సార్...అలా అంటారు. సమయానికి రైలు...మా పట్టాల మీదికి కాకుండా...ప్రక్కనున్న పట్టాల మీది నుండి వెళ్ళడం వల్ల...బ్రతికిపోయాం సార్!" అన్నాడు ఏడుస్తూ.

"బతికినావు కదా! ఏడుస్తావేమి? అసలే...నైట్ డ్యూటీలతో చచ్చిపోతా వుంటే...స్టేషన్ లో...ఇట్లాంటి గొడవలు. ఛ." అన్నాడు కానిస్టేబుల్ బుర్రగోక్కుంటూ.

ఆ పోలీసుకు... స్టేషన్ లో దొంగలు, రైలు కింద పడజూసే జనాలు, తన్నుకునేవాళ్ళు, డబ్బులు పెట్టి పేకాట ఆడే పేకాటరాయుళ్ళు, పారిపోయి వచ్చే పిల్లలు, గంటల తరబడి నిలబడే వేశ్యలు... ఇలా రకరకాల నెగెటివ్ మనుషులను చూసీ చూసీ...విరక్తిపుట్టింది.

"సార్...వాడు మళ్ళీ కనిపిస్తే...అరెస్టు చెయ్యండి సార్...వాడి పేరు నార్ల రాజశేఖర్! అయిదడుగులా ఏడంగుళాల ఎత్తు...ఉంటాడు. ఉంగరాల జుట్టు. చామనఛాయ."

'సికిందరాబాద్ ప్రాంతంలో... ఆ ఎత్తు ఉన్నవాళ్ళు...ఓ లక్షమంది ఉండొచ్చు. ఓ పదిలక్షలమంది.... చామనఛాయగాళ్ళు ఉండుంటారు. ఇహ...ఆంధ్రప్రదేశ్ లో ఉంగరాల జుట్ల వాళ్ళకు కొదువేలేదు. ఈ మూడూ కలిపిన లక్షణాలున్నవాళ్ళు...వీధికి పదిమంది...ఉంటారు. ఇహ నాకు పనీ పాటా ఏమీ లేదా!' మనసులో అనుకున్నాడు పోలీసు.

"ఆఁ! సరే...నువ్వు పో..." అన్నాడు బయటకు.

సుబ్బారావు, కన్నీళ్ళు తుడుచుకుంటూ" మా ఆవిడ పుస్తె గట్టిది!" అనుకుంటూ... వెళ్ళిపోయాడు.

# అందరూ మేధావులే!?!

- కంద్లకుంట శరత్ చంద్ర

## పార్ట్ - 5

అతడు వెళ్ళిన అరగంటకు...నార్ల రాజశేఖర్, పోలీస్ దగ్గరికి వచ్చి, "సార్! ఇక్కణ్ణించి హుసేన్ సాగర్ కు ఎలా వెళ్ళాలి?" అడిగాడు.

పోలీసు, ముక్కు చీదుతూ... "రాత్రిపూట బస్సులు అంత సులభంగా దొరకవు. ఆటోలో వెళ్ళు. రెండొందలో...మూడొందలో...నీ ఆస్తో అడుగుతాడు...ఆటోవాడు. ఇచ్చెయ్యి." అన్నాడు.

"నా దగ్గర డబ్బులు లేవు సార్!"

"అయితే...బయటికి వెళ్ళి...బస్టాపులో నిలబడు. పొరపాటున సికిందరాబాద్ బస్సు వస్తే ఎక్కు... ఆఫ్ కోర్స్...అది ఆగితేనే! సికిందరాబాదులో దిగి...అక్కడ... 5, 5k, 5c, 8, 7z....వీటిలో ఏదో ఒక బస్సు కనిపిస్తే...ఎక్కు."

"బస్సులో వెళ్ళడానికి డబ్బులు లేవు సార్!"

"అహాఁ! మరి ఎట్లా పోతావ్?"

"నడిచి..."

హ్ మ్! సరే...బయటికి వెళ్ళి...కుడివైపు వెళ్ళు. ఆ తర్వాత...ఎడమకు తిరిగి...సికిందరాబాద్ స్టేషన్ కు వచ్చేదాకా నడువు. ఆ తర్వాత...నేను చెప్పిన ఏదో ఒక బస్సు వెంట ఫాలో అవ్వు." చెప్పి పోలీస్ వెళ్ళిపోతూ... "ఇంతకూ...హుసేన్ సాగర్ కి ఎందుకు?" అన్నాడు.

"ఆత్మహత్య చేస్కోవడానికి." చెప్పేసి గబగబా...చీకట్లో కలిసిపోయాడు. పోలీస్ వెనక్కి తిరిగి చూసేసరికి... అతడు లేడు. పోలీస్ వేగంగా వచ్చి చూసాడు. అతడి జాడ కనిపించలేదు.

* * *

నెక్లెస్ రోడ్ లో...కార్తీక్, స్వప్నలను అల్లరిపెట్టిన వ్యక్తి...పోలీసు కానిస్టేబుల్ వెంట నడుస్తున్నాడు.

"నీ పేరేంది?" అడిగాడు కానిస్టేబుల్.

"ఎవరెస్ట్ రెడ్డి!" చెప్పాడతడు అతి మామూలుగా. కానిస్టేబుల్ చప్పున ఆగి, అతని మొహంలోనికి చూసి, "ఏందీ?" అన్నాడు కీచుగా.

"ఎవరెస్ట్ రెడ్డి."

"డైనోసారు గుడ్డు రెడ్డేం...కాదు." వెటకారంగా అన్నాడు కానిస్టేబుల్. ఆ కానిస్టేబుల్...ఎక్కువగా...నెక్ లెస్ రోడ్ ప్రాంతంలో...నైట్ డ్యూటీ చేస్తుంటాడు. అతనికి...వేశ్యలు ఎక్కువగా తగులుతుంటారు. వాళ్ళ పేర్లు చెప్పమంటుంటే.... అసలు పేర్లు చెప్పరు. 'ఇలియానా' అనో, 'జెనీలియా' అనో, 'త్రిష' అనో, 'సానియామీర్జా' అనో...కూస్తుంటారు.

"నీ పేరేంటి?" అడిగాడతడు, కానిస్టేబుల్ ను.

"పెంటయ్య."

"ఓహో! నీపేరు...నాపేరు కంటే బావుందనా...నీ ఉద్దేశ్యం?"

"మంచీ చెడూ కాదు...నాది అసలు పేరు, నీది దొంగ పేరు."

"నాది దొంగపేరని నీకెలా తెలుసు?"

"మరి...కాకపోతే...ఎవరెస్టు రెడ్డేమిటి. నేను...హౌలా గానిలాగా కనిపిస్తున్నానా ఏంది?"

"నా పేరు ఎవరెస్టురెడ్డే! నా...సర్టిఫికెట్లు చూపిస్తా. లక్షరూపాయలు పందెం వేసుకుందామా?"

కానిస్టేబుల్ కు అతని వాలకం చూసి, అతని పేరు సరైన పేరేననిపించింది.

"ముందు...స్టేషన్ కు తీసుకుపోయి...మక్కెలిరగదంతా...మా వాళ్ళతో తన్నిస్తా! ఆ తర్వాత...చూద్దాం.... పేరు సంగతి...! టైరు విప్పదీసి...హుసేన్ సాగర్ లో వేస్తావా! స్టేషన్ లో నీ టైర్లు విప్పుతాం." అన్నాడు కానిస్టేబుల్.

"ఒక చిన్న రిక్వెస్టు." అన్నాడు ఎవరెస్ట్ రెడ్డి.

"ఏంది?"

"నన్ను దయచేసి...లాఠీలతో కొట్టొద్దు...! ఇనుపరాడ్లతో కొట్టండి."

"ఆఁ?!!!!"

"అవును. లాఠీలంటే నాకు పడవు. వాటి దోస్తీ...కటీఫ్ చేసానెప్పుడో. వీలైతే...ఇనుపరాడ్ ను ఎర్రగా...కాల్చి...నాకు వాతలు పెట్టండి."

"!!!!!!"

"దయచేసి...నా వీపుమీద వాతలు పెట్టొద్దు. ఇంకెక్కడైనా పెట్టుకోండి. అలాగే...వీలైతే...ఏసిడ్ తెచ్చి నా మొహాన పొయ్యండి."

"?!!!!" కానిస్టేబుల్ కు...భారతదేశానికి తూర్పున హిమాలయాలు, పశ్చిమాన అట్లాంటిక్ మహా సముద్రం ఉన్నాయేమోనని భ్రమ కలిగింది.

"యాసిడ్ అంటే...లెట్రిన్లు కడిగే యాసిడ్ కాదు. మాం...ఛి...నిఖార్సయిన...యాసిడ్ తీసుకురాండి. నైట్రిక్ యాసిడ్ అయితే అంత పవర్ ఫుల్ గా ఉండదు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ అయితే...కొంత బెటర్... నా చర్మం...మాడిపోయిన మామిడి తోక్కలా అవుతుంది."

"............" కానిస్టేబుల్ కు అర్జెంటుగా ఆంధ్రప్రదేశ్ ను పాతికముక్కలు చేయాలని...ఒక్కోముక్కా...ఒక్కో క్రికెటర్ కు అమ్మేయాలని...అనిపించింది.

"అనుకుంటాం గానీ...సిట్రిక్ యాసిడ్, ఆగ్జాలిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్... ఇవన్నీ శుద్ధ దండగ! అస్సలు నన్నడిగితే...ఏసిడ్ లలో కెల్లా బెస్ట్ యాసిడ్...సల్ఫ్యూరిక్ యాసిడ్. మాంఛి.... గాఢమైన

సల్ఫ్యూరిక్ యాసిడ్ పోయండి....నామీద! అప్పుడుంటుంది...నా సామిరంగా...వొళ్ళంతా...కసకసకస....సూదులు పొడిచినట్లయ్యి...తగలబడిపోతుంది. మాం...ఛి...వాసన వస్తుంది. చర్మకాలే వాసన...పీల్చారా? నేను...శ్మశానాలలో చాలాసార్లు పీల్చాను...మాం...ఛి... సుగంధం."

"..........." కానిస్టేబుల్ కు అర్జంటుగా ఒంటికీ, రెంటికీ వెళ్ళాలనే భావన కలిగింది.

"అసలే...భారతదేశంలో కల్తీ ఎక్కువ. యాసిడ్ కొనేటప్పుడు...రుచి చూసి మరీ కొనండి. పుల్లగా ఉండాలి సుమా! అప్పుడే...అది యాసిడ్ అని అర్థం. ముందుగా...స్టేషన్ లో నన్ను కట్టేయండి. ఆ తర్వాత...నా కళ్ళలో ఇంకుపిల్లర్ తో యాసిడ్ పొయ్యండి. కళ్ళు రెండు...చిటపట పేలిపోవాలి...రక్తం కారి...నా చొక్కా తడిసిపోవాలి. ఆ తర్వాత...నా కడుపు మీద వెయ్యండి. పొట్టపగిలి...పేగులు బయటికి రావాలి...రక్తం జివ్వున చిమ్మాలి!"

"వొయి...క్! వొ...యి...క్!!" కానిస్టేబుల్ వాంతిచేసుకోసాగాడు.

ఎవరెస్టురెడ్డి, అతని చెవులను ఆనిస్తూ...తన రెండు చేతులనూ...కానిస్టేబుల్ తలమీద పెట్టి, "ఇప్పుడు ప్రశాంతంగా వాంతి చేసుకో! వాంతి చేసుకునేటప్పుడు...చేతులను ఇలా పెడితే మంచిది. అవునూ...నువ్వెవరితోనైనా కాలుజారావా? ఈ వాంతి ఎందుకు చేసుకున్నావ్?" అడిగాడు.

"వొయిక్...వొయిక్...వొ...యా...క్ క్ క్...!!"

"నా సలహా ఏమిటంటే...ఈ వాంతిని...నువ్వు...మూటగట్టి తీసుకెళ్ళు. ఫ్రిజ్ లో పెట్టు...పెట్టీ..."

కానిస్టేబుల్ అతణ్ణి ఒక్కతోపు తోసి...వాంతి చేసుకుంటూనే...వెనక్కి తిరిగి చూడకుండా...పారిపోసాగాడు.

"పెంటయ్యా... నీ అడ్రసు చెప్పు...నీ వాంతిని...నేను కొరియర్ చేస్తా..." అరుస్తూ ఎవరెస్టు రెడ్డి అతని వెంటపడ్డాడు.

కానిస్టేబుల్ పెంటయ్య...వేగంగా పరుగెత్తుకెళ్ళి...తన బైక్ ఎక్కి...స్టార్ట్ చేసాడు. ఇంజన్ స్టార్ట్ అయ్యింది కానీ... బైకు ముందుకు పోలేదు.

వెనక్కి తిరిగిచూసేసరికి...ఎవరెస్టు రెడ్డి ఉన్నాడు. అతని చేతిలో...టైరు ఉంది.

"హ్హిహ్హి...ఇది పోలీసుబండి అని తెలీక...విప్పాను. సారీ! దీని రుచి...ఏమిటి...చాలా బావుంది? నీ బైకును... ఆవుపేడలో నుండి నడుపుతూ తెచ్చావా?" అన్నాడు దాన్ని నాకుతూ.

కానిస్టేబుల్ పెంటయ్య బండి వదిలేసి...పారిపోయాడు.

ఎవరెస్టు రెడ్డి...టైరును నాకుతూ...కదిలాడు.

* * *

టి.వి. సీరియల్ నటి లలితకు తెలివొచ్చింది.

తెలివి అంటే...'తెలివి తేటలు', 'తెలివైన వ్యక్తి', 'తెలివి తెల్లారినట్లే ఉంది'...ఈ పదాలలోని తెలివి...కాదు.

స్పృహవచ్చింది...అని అర్ధం!

స్పృహరాగానే చుట్టూ చూసింది. తన తల్లిదండ్రులు, అన్నయ్య...గదిలో కూర్చుని వున్నారు.

"నేను...మన ఇంటికి ఎలా వచ్చాను?" అడిగింది లలిత.

"నువ్వు...షూటింగ్ జరిగే ఇంటి బాత్రూంలో...స్పృహ తప్పిపడిపోయావ్. మీ యూనిట్ వాల్లే...తీసుకొచ్చారు." అంది తల్లి బాధగా.

"వాడేడీ?" అంది ట్రాన్స్ లో ఉన్నట్లుగా.

తల్లి...'వాళ్ళే' అనే పదాన్ని 'వాల్లే' అనేసరికి గుర్తొచ్చింది, లలితకు.

"ఎవరు...నీకు పచ్చబొట్టు వేసిన వాడా?" అడిగాడు తండ్రి.

"పచ్చబొట్టు ఏంటి?" అడిగింది లలిత అయోమయంగా.

ఆమె అన్నయ్య, ఆమెకు అద్దాన్ని అందించాడు.

ఆమె అద్దంలో చూసుకుంది.

తన నుదుటిమీద...పచ్చబొట్టు! ఇంకా...రక్తపు మరకలు సరిగ్గా ఆరలేదు... ఆమె తల్లిదండ్రులూ, డాక్టరూ.... నుదుటిని తుడవడం వల్ల...ఆమాత్రమైనా...బెటర్ గా ఉంది.

ఆ అక్షరాలు...స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"విస్వభాషలందు తెలుగు లెస్స!"

ఆమె కెవ్వున అరిచింది.

ఆ అరుపుకు...ఆమె ఇంటి హాల్ లో కూర్చునివున్న...ఎస్సై, సీరియస్ రచయిత, దర్శకుడు లోపలికి వచ్చారు.

ఆమె...అద్దాన్ని విసిరేసింది. అది భళ్ళున పగిలి ముక్కలయ్యింది.

"దొంగరాస్కెల్...గాడిదకొడుకు...వాడి పల్లురాలగొడతా...వాడి కల్లల్లో ముల్లు గుచ్చుతా..." అంది ఏడుస్తూనే.

తల్లి, ఆమెను దగ్గరకు తీసుకుని అనునయించింది.

"అసలు...బాత్రూంలో ఏమయ్యింది?" అడిగాడు ఎస్సై.

"ఎవడో...ఆల్రెడీ బాత్రూంలో ఉన్నాడు. నేను...వరున్ అనేపదాన్ని వరున్ అని పలికినందుకు కొట్టాడు." అంది ఏడుస్తూ.

'వరున్ అనే పదాన్ని వరున్ అనక...మరేమంటారు?' మనసులో అనుకున్నాడు ఎస్సై.

"కల్లు అనే పదాన్ని కల్లు అన్నానని...కొట్టాడు." అంది ఏడుపు కొనసాగిస్తూ.

"కల్లు...కల్లంటే...తాగే కల్లే కదా! ఈత కల్లు, తాటి కల్లు...కల్లును...కల్లు అంటే తప్పేమిటి?" ఎస్సై బుర్రగోక్కుంటూ అడిగాడు.

"తాగే కల్లు కాదు..." అంది ఏడుస్తూ.

"ఓహో...తినే కల్లుకూడా ఉందా? నాకు తెలీదే?!"

"అబ్బా! కల్లంటే...ఇవి...ఐస్..." అంది తన కళ్ళు చూపిస్తూ.

"ఓహ్...కళ్ళా!!"

"ఆఁ...కల్లే! కల్లును...కల్లూ అన్నానని, బానమును...బానం అన్నాననీ...కొట్టాడు. తెలుగు పదాలు పలకడం చేతగాకపోతే...ఎందుకు నటిస్తున్నావ్ అంటూ కొట్టాడు." అంది.

"................"

దర్శకునికి...విషయమేమిటో పూర్తిగా అర్థమయ్యింది.

"బయటికి పదండి సార్...మాట్లాడాలి." అన్నాడు దర్శకుడు, ఎస్సైతో.

ఎస్సై, అతని వెంట హాల్లోనికి నడిచాడు. రచయిత వారిని అనుసరించాడు.

"సార్! వాడెవడో...తెలుగు భాషకు వీరాభిమానిలా ఉన్నాడు. ఈ అమ్మాయి తెలుగు పదాలను సరిగ్గా పలకదు. అఫ్ కోర్స్! ఈ రోజుల్లో...చాలామంది నటీనటులు ఇలాగే ఉన్నారనుకోండి. వాడు...ఈమెను అందుకే కొట్టాడు. మామూలుగా అయితే...తెలుగు పద్యం ప్రకారం...దేశభాషలందు తెలుగు లెస్స అనాలి. వాడికి...తెలుగంటే ఎంత పిచ్చో...ఆమె మొహం మీద వేసిన పచ్చబొట్టును చూస్తుంటే తెలుస్తోంది. వాడు...కనీసం...ఆసియా భాషలందు తెలుగులెస్స అనో... దక్షిణార్ధగోళమందు తెలుగులెస్స అనో...ప్రపంచభాషలందు తెలుగు లెస్స అనో...రాయలేదు. ఏకంగా...ప్రపంచ భాషలందు తెలుగులెస్స అని వ్రాసినా... ఏ గ్రహంమీదో జీవులు ఉండొచ్చనీ...వాటికీ ఓ భాష ఉంటుందనీ...అయితే...ఆ భాషకన్నా...తెలుగే...గొప్పదనీ.... వీడి ఉద్దేశ్యం! అందుకే...విశ్వభాషలందు తెలుగు లెస్స అని వ్రాసాడు." తను అర్థం చేసుకున్నది వివరించాడు దర్శకుడు.

"ఇంత చక్కగా విశ్లేషించి చెపుతున్నారు. కొంపదీసి...వాడికీ, మీకూ పరిచయం ఉందా?" ఈ పని నువ్వే చెయ్యించావా అనే ధ్వని వినిపించేలా అడిగాడు ఎస్సై.

## అందరూ మేధావులే!?!

- కండ్లకుంట శరత్ చంద్ర

## పార్ట్ - 6

"నాకంత తీరికా లేదు, ఓపికా లేదు...!" చెప్పాడు దర్శకుడు సీరియస్ గా.

ఎస్సై...వాడి రూపురేఖలు కనుక్కుందామని లలిత గదిలోనికి వెళ్ళాడు. కానీ...చీకట్లో చూడడం వల్ల...ఆమె, వాడి రూపురేఖలు చెప్పలేకపోతోంది.

ఎస్సై వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత...సీరియల్ దర్శకుడు, రచయిత...బయటికి నడిచారు.

"ప్చ్! ఏం చేద్దాం సార్...ఈ అమ్మాయి మొహాన పచ్చబొట్టుతో ఎలా నటిస్తుంది?" అడిగాడు రచయిత.

అప్పటికే...ఆమె కోసం బోలెడన్ని సీన్ లు, పేజీల కొద్దీ డైలాగులూ రాసి పెట్టాడు.

"వరుణ్ పాత్ర...ఈమెను పెళ్ళి చేసుకునే సీన్ లు మార్చి రాయండి. వరుణ్ తల్లి...ఈమె తలమీద కర్రతో మోదుతుంది. ఈమెను హాస్పటల్ లో

వేస్తారు...తర్వాత కూడా...కొన్ని ఎపిసోడ్ లపాటూ...తలకు కట్టు కట్టుకుని నటిస్తుంది. జనాలు చచ్చినట్లు చూస్తారు." చెప్పాడు సీరియల్ దర్శకుడు.

అప్పటికే ఆ సీరియల్...ఏడువందలా తొంభైరెండవ ఎపిసోడ్ ప్రసారమౌతోంది.

"ఒకవేళ...ఈ అమ్మాయి...తన పచ్చబొట్టు చెరిగిపోయేలా...ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంటాను... ఇక సీరియల్ లో నటించను...అని చెప్తే?"

"అప్పుడు సీరియల్ లో...ఈమె పాత్రను కారుతో గుద్దించి...ఈమె మొహానికి ప్లాస్టిక్ సర్జరీ అయ్యిందని చెప్పి...వేరే అమ్మాయిని పెడదాం."

"జనం చూస్తారా?"

"భేషుగ్గా!" అన్నాడు దర్శకుడు.

నవలకు ,సినిమాకు, నేటి టి.వి సీరియల్ కు...ఒక ముఖ్యమైన తేడా ఉంది. నవల...వందో, రెండొందలో... పేజీలలో పూర్తవుతుంది. పాఠకుడికి...ఏమైనా

సందేహం కలిగినా, రచయిత...ఎక్కడైనా లాజిక్ వదిలేసాడని అనిపించినా...పేజీలు వెనక్కి తిప్పి...చదివి...పరిశీలించగలిగే అవకాశం ఉంటుంది.

సినిమా...రెండు గంటలలో అయిపోతుంది కాబట్టి...అందులోని సన్నివేశాలను, సంభాషణలను... విశ్లేషించగలిగే అవకాశం ఉంటుంది. కనీసం...రెండోసారి

చూసైనా...దూషణ భూషణలు చెయ్యగలరు.

నేటి టి.వి సీరియల్ పరిస్థితి...దీనికి పూర్తి భిన్నంగా ఉంటుంది! ఒకసారి చూసినా ఎపిసోడ్ మళ్ళీ చూడలేడు. కథ...పిచ్చిపట్టినట్లుగా సాగుతూనే

ఉంటుంది. ప్రేక్షకులు...వారంరోజుల ఎపిసోడ్లో, పదిరోజుల ఎపిసోడ్లో... విశ్లేషించగలరు కానీ...పూర్తిగా...సీరియల్ ను...ఆసాంతం విశ్లేషించలేరు!! నవల...రచయిత గ్రిప్ లో

ఉంటుంది. పాఠకుల జడ్జిమెంటుకూ...అనువుగా ఉంటుంది!! సినిమా...పూర్తిగా ఎవ్వరి గ్రిప్ లోనూ ఉండదు. ప్రేక్షకుల జడ్జిమెంటుకు....సులభంగా ఉంటుంది!!

నేటి టి.వి. సీరియళ్ళు...ఎవరి గ్రిప్ లో ఉంటాయో...టి. ఆర్.పి రేటింగు నిర్ణయించేవారికి బాగా తెలుసు. ప్రేక్షకులు మాత్రం స్వచ్ఛందంగా బలైపోతుంటారు.

"సార్! ఒకవేళ...ఈమెను నటింపజేసేటప్పుడు...వాడు మళ్ళీ దాడి చేస్తే?" అడిగాడు సీరియల్ రచయిత.

"చెయ్యకూడదనే ఆశిద్దాం. ఇక మీదట...ఈమెకు...డబ్బింగు చెప్పిద్దాం."

"వద్దు సార్! ఇన్ని ఎపిసోడ్ లు ఈమె కంఠం విని...ఇప్పుడు వేరే కంఠం వినాలంటే...ప్రేక్షకులు హర్షించరు."

"అయితే...ఈమెకు రాసే సంభాషణలలో...ళ, ణ...లేకుండా రాయండి."

"అదెలా కుదురుతుంది...మన జీరో పాత్రపేరు వరుణ్. విలన్...మృణాళిని. సబ్జెక్టు...పెళ్ళి. ఈ మూడుపదాలు లేకుండా...రాయడం కష్టం."

"ఈమె...ఇప్పటినుండి వరుణ్ ను...ముద్దుగా వరూ...అంటుంది! మృణాళిని విలన్ కాబట్టి...ఆమెను...తిక్కదెయ్యం అని సంభోదిస్తుంది. పెళ్ళి అనే పదానికి

బదులుగా...వివాహం అనే పదాన్ని వాడండి..."

'ఈయన దగ్గర...ప్రతి సమస్యకూ...సులువైన పరిష్కారం ఉంటుంది!' మనసులో అనుకున్నాడు రచయిత.

* * *

సమయం...ఉదయం పదయ్యింది.

హైదరాబాద్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ ల...సమావేశం...ఏసిపి నరేంద్ర ఆఫీసులో జరిగింది.

ఎసిపి నరేంద్రకు నలభై ఎనిమిదేళ్ళుంటాయి. ఆరడుగుల ఎత్తు...బట్టతల!

జంటనరగాలలో క్రైమ్ రేటును తగ్గించడానికి అహర్నిశలూ కృషి చేస్తుంటాడు.

యూనిఫామ్ లో ఉంటే...యుద్ధంలో భీష్ముడిని కూల్చిన అర్జునుడిలా కనిపిస్తాడు.

యూనిఫామ్ తీసేసి, సాధారణ దుస్తులు వేసుకుంటే...పక్కింటి బాబాయిలా ఉంటాడు.

ఆ వారంరోజుల్లో...జంట నగరాలలో జరిగిన హత్యలు, మానభంగాలు, బోర్డు తిప్పేసి పారిపోయిన చిట్ ఫండ్ లు, కల్తీ మందులు,

ఏక్సిడెంట్లు...ర్యాగింగ్...ఇలాంటి కేసుల గురించి, సంఘటనల గురించి...వాటి తీరుతెన్నుల గురించీ చర్చించారు.

ఒకరికొకరు...ఉచిత సలహాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

సమావేశం ముగిసింది. అటెండర్, అందరికీ టీ, బిస్కెట్లు తెచ్చాడు.

"నిన్నరాత్రి...ఓ విచిత్రమైన కేసు మా ఏరియాలోని పోలీస్ స్టేషన్ కు వచ్చింది." అన్నాడు ఒక సి.ఐ.టీ కప్పు అందుకుంటూ.

"ఏంటి?" అడిగాడు ఇంకో సి.ఐ.

"ఒక వ్యక్తి...నలుగురు యూనివర్శిటీ విద్యార్థులను...వాళ్ళ కారులోనే కిడ్నాప్ చేసి, తీసుకువెళ్ళాడు. అందులో...ముగ్గురిని గుండుసూదులతో పొడిచి

హింసించాడు. ఒకణ్ణి మాత్రం ఏమీ అనలేదు. కారణం చెబితే...ఆశ్చర్యపోతారు. వాళ్ళు ముగ్గురూ...నాన్
వేజిటేరియన్సని...తిండి కోసం జంతువులను చంపడమెందుకనీ

వారితో వాదించాడట! వాడి పేరు...ధర్మవ్యాధుడు అని చెప్పాడట."

అందరూ పగలబడి నవ్వారు.

"ధర్మవ్యాధుడంటే...మిథిలా నగరంలో ఉండే ఒక మాంసపుకొట్టు వ్యాపారి." చెప్పాడు ఏసిపి నరేంద్ర, తన
ఇతిహాస పరిజ్ఞానాన్ని వాడుతూ.

"మాంసపు కొట్టు వ్యాపారి పేరు...మరి...నాన్ వెజిటేరియన్స్ ని బాధించిన...వీడు ఎందుకు పెట్టుకున్నట్లో!" అన్నాడు ఒక సి.ఐ.

"ధర్మవ్యాధుడిది చాలా చిత్రమైన క్యారెక్టర్! తన కులవృత్తి కాబట్టి...మాంసాన్ని అమ్ముతున్నానంటాడు.
మాంసం కోసం...జంతువులను చంపడు.

బోయవాళ్ళు చంపి, తీసుకొచ్చే వాటిని కొంటుంటాడు. వాటినే...అమ్ముకుంటాడు. అసలు...ఈ

ప్రపంచంలో...హింసలేని చోటే లేదనీ వాదిస్తాడు. అయితే...అహింసను

అనుసరించమంటాడు. ధర్మం అతి సూక్ష్మంగా ఉంటుందనీ...ఇది హింస. ఇది అహింస అని విడమరిచి
చెప్పలేమని...ఒప్పుకుంటాడు. అహింస అంటే...హింసించకపోవడం

కాదు...! సాధ్యమైనంత వరకూ...హింసకు దూరంగా ఉండడమే అహింస... అని నిర్వచిస్తాడు." చెప్పాడు
ఏసిపి నరేంద్ర.

"నిన్నరాత్రి...నా ఏరియాలోని స్టేషన్ లో పనిచేసే కానిస్టేబుల్ కు...నెక్ లెస్ రోడ్డులో ఒక విచిత్రమైన....
తిక్కమేళం తగిలాడట! వాడి మాటలకు గానూ...మా

కానిస్టేబుల్ వాంతి చేసుకున్నాడట." అన్నాడు ఇంకో సి.ఐ., బిస్కెట్ ను టీలో ముంచుతూ.

"అవునా! నిన్నరాత్రి...సీతాఫల్ మండీలో ఇంకో చిత్రమైనవాడు తగిలాడట! పేరు...నార్ల రాజశేఖర్ అట!
ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించాడట. అక్కడి

కానిస్టేబుల్...మా స్టేషన్ లోని ఎస్సైకి ఫోన్ చేసి...ఒకడు హుసేన్ సాగర్ లో ఆత్మహత్య చేసోక్కవడానికి
బయల్దేరాడు...అని చెప్పాడట! ఆ...నార్ల రాజశేఖర్ ను... చూసిన

సుబ్బారావు అనే వ్యక్తిని... ఇద్దరు కానిస్టేబుళ్ళను...ట్యాంక్ బండ్ ఏరియాకు పంపాను."

"చెప్పడం మరిచా...నిన్న మా కానిస్టేబుల్ వాంతికి కారణమైన వాడి పేరు...ఎవరెస్టు రెడ్డి!" అందరూ
నవ్వారు.

"నిన్నరాత్రి...కృష్ణకిరణ్ అనే వ్యక్తి...సినిమా డైరెక్టర్...పి.వి. రాజకృష్ణనాద్ వర్మ ఇంట్లో...దూరాడట.

దెయ్యం తరుముతోందని నానాహంగామా చేసాడట!

వాళ్ళ వాచ్ మెన్...మా కానిస్టేబుల్ తో చెప్పాడట."

"ఇంకో న్యూస్ వినండి! ఎవడో...తెలుగు భాష వీరాభిమాని... ఒక టి.వి. సీరియల్ హీరోయిన్ ను.... కొట్టి,
ఆమె మొహాన...విశ్వభాషలందు తెలుగు లెస్స

అని రాసాడట. ఇక్కడికి వచ్చేముందు...మా ఎస్సై చెప్పాడు."

అందరూ... పగలబడి నవ్వుకున్నారు... ఒక్క ఏ.సి.పి. నరేంద్ర తప్ప!

'నార్ల రాజశేఖర్, కృష్ణకిరణ్, ఎవరెస్టు రెడ్డి, ధర్మవ్యాదుడు, భాషాభిమాని!' మనసులో అనుకున్నాడు.
ఎందుకో... అతనికి ఇవన్నీ విన్నాక...నగరంలో ఏదో

సంచలనం జరగబోతోందని... అనిపించింది.

అందరూ బయటికి వెళ్ళారు.

తన జీపు ఎక్కుతూ... ఒక సి.ఐ. చూపు...ప్రక్కజీపు నెంబర్ ప్లేట్ మీద పడింది.

"AP10J
3758"

ఈ నెంబర్ లో...ఎవరో...AP ని కొట్టేసి...J ని కొట్టేసి...ఇలా రాసారు.

"ఆం.ప్ర 10 జె
3758"

రెండు నిమిషాలలో...అర్ధమైందేమిటంటే...అక్కడ ఆగి ఉన్న ప్రతిజీపు నెంబర్ ప్లేట్లలోనూ...తెలుగు

అక్షరాలు... రాసున్నాయి...!!

అందరూ మొహామొహాలు చూసుకున్నారు. ఎసిపి కిటికీలో నుండి... చూడసాగాడు!

* * *

గత సాయంత్రం అడుక్కున్న డబ్బులతో...ఆర్ టి సి క్రాస్ రోడ్ లో...మూల మలుపు మీదున్న బండి దగ్గర
నిలబడి... ఉల్లిపాయలు బాగా

వేయించుకుని...రెండు గరిటెల చెట్నీ వేయించుకుని...దోసెను కళ్ళతో మిటకరించి చూస్తూ... ముక్కుతో
వాసనను పీలుస్తూ...చేతితో ఆబగా తడుముతూ... పొయ్యిమీద...దోసె

పిండి చేస్తున్న శబ్దాన్ని వింటూ... దోసెను తుంచి, నోట్లో వేసుకుని, జిహ్వనూ... ఆత్మారాముణ్ణీ సంతృప్తిపరిచాడు.

దోసెను...ఇలా పంచేంద్రియాలతో ఆస్వాదిస్తూ తినే జీవిని...బండివాడు మొదటిసారిగా చూస్తున్నాడు.

"ఆహా...ఆహా...గుండమ్మకథ సినిమాలో ఎన్టీర్, సావిత్రి కలిసి...లేచింది మహిళా లోకం పాట పాడుతూ
రుబ్బిన పిండితో చేసావా...దోశలు?!"

మెచ్చుకుంటూ అడిగాడతడు.

"అప్పటి పిండితో...ఇప్పుడు దోశలు వేస్తే...కక్కుకొని చస్తావ్." అన్నాడు బండివాడు.

"ఈ దోర ఉల్లిపాయముక్కలు తింటుంటే... పదహారేళ్ళ వయస్సులో శ్రీదేవిని చూస్తున్నంత కిక్ గా ఉంది."

"నీ పేరేంటి?" అడిగాడు బండివాడు.

"చలనచిత్ర శర్మ!"

బండివాడు అతని వంక విచిత్రంగా చూసి, చెమటలు తుడుచుకుంటూ...పొయ్యిమీద ఉన్న పెనాన్ని కాస్త
కదిలించాడు.

"ఇప్పుడు...తెలుగు సినిమా ఇండస్ట్రీలో...టాప్ డైరెక్టర్ ఎవరు?" అడిగాడు చలనచిత్ర శర్మ, చట్నీని
నాకుతూ.

"ఏమో...నాకు తెల్వదు. అయినా...మీరు తెలుగువాళ్ళలానే ఉన్నారు...మీకు తెల్వదా?"

"తెలుగువాడినే. కానీ...ఇక్కడ లేను. ఈరోజే దిగాను."

"ఎక్కడికి వెళ్ళారు?"

"మంగపూర్ దేశం."

"సింగపూర్ తెలుసు. మంగపూర్ ఎక్కడుంది?"

"సింగపూర్ కూ, ఇటలీకీ మధ్య ఉంది."

బండివాడికి జాగ్రఫీ తెలీదు కాబట్టి సరిపోయింది.

"ఇప్పుడు...హిట్ సినిమాలేమిటి?" అడిగాడు.

"బేవర్సునాయాలా..."

"నేను అంతమంచిగా అడుగుతుంటే...తిడతావేంటయ్యా?" అన్నాడు చలనచిత్ర శర్మ, కోపంగా చూస్తూ.

"నిజం సార్! ఇప్పుడు సిటిలో...బాగా ఆడుతున్న సినిమా...ఇదే! బేవర్సునాయాలా."

"అదేంపేరు? తిట్టులా ఉంది."

"తిట్టేసార్! ఇందులో హీరో...బేవర్సునాయాలలాగా తిరుగుతుంటాడు..."

"ఏ థియేటర్ లో ఉంది?"

"దేవి థియేటర్ లో..."

చలనచిత్ర శర్మ, సరిగ్గా పావుగంటలో...దేవీ థియేటర్ ముందు ఉన్నాడు.

లైన్ లో నిలబడి...టికెట్ కౌంటర్ మీద రాసున్న రుసుము చూసాడు.

"టిక్కెట్ ధర...యాభై రూపాయలా!!! ఘోరం, ఘోరాతిఘోరం!" అనుకున్నాడు. అప్పటికే... సినిమా
రిలీజై.... యాభైరోజులు అవడంతో...జనం కాస్త

పల్చపడ్డారు. టికెట్ తీసుకుని లోపలికి నడిచాడు.

పార్ట్ - 7

- కండ్లకుంట శరత్ చంద్ర

ఇతని ప్రక్కన...ఇద్దరు యువకులు కూర్చున్నారు.

సినిమా ప్రారంభమయ్యింది.

పదినిమిషాలు గడిచాక... ఒక ఫైట్ వస్తోంది.

"వీడేనా...హీరో?" అడిగాడు చలనచిత్ర శర్మ, తన ప్రక్కనున్న యువకుడిని.

"అవును. కానీ...వాడూ వీడూ అనకు. నేను...ఫ్యాన్ ని." చెప్పాడు ఆ యువకుడు కోపంగా.

"ఓహ్! ఏంలేదు...గూడూరు రైల్వేస్టేషన్ లో అడుక్కుతినేవాడిలా ఉంటేనూ..." ఆ యువకుడు... శర్మ వంక కోపంగా చూసాడు.

శర్మ...స్క్రీన్ నే చూస్తూ... "అర్రే...ఈ ఫైట్... ఒక జర్మన్ సినిమాలో ఉంది. కాపీ కొట్టారన్నమాట!" అన్నాడు.

ఆ యువకుడు...పళ్ళు కొరికాడు.

"ఆ అమ్మాయేంటి...నవ్వుతోంది? ఎవరామె?" అడిగాడు.

"ఆమె నవ్వడం లేదు. ఏడుస్తోంది! ఆమె హీరోయిన్." కోపంగా చెప్పాడు యువకుడు.

"ఓహ్...! దీన్ని ఏడుపు అంటారా? అద్సరే...ఫైట్ ఏంటి ఇలా ఉంది. హీరో...మిగతా ఇద్దరినీ తంతే... వీళ్ళూ గాల్లోనికి లేచి పాజ్ అయ్యారు. అరే...ఆరుగురూ ఒకేసారి క్రిందపడ్డారేంటి? ఇదేమి ఫైట్?! కంటిన్యుయస్ గా లేదే? కాపీ కొట్టడం కూడా చేతకాదా?"

"మీరు... ఈ మధ్యకాలంలో తెలుగు సినిమాలు చూడడం లేదా?" అడిగాడు, ముందు వరుసలోని వ్యక్తి, వెనక్కి తిరిగి.

"లేదు." అన్నాడు చలనచిత్ర శర్మ.

"అదీ సంగతి! ఎనిమిదేళ్ళ క్రితం...ఇంగ్లీష్ లో మేట్రిక్స్ అని ఒక సినిమా వచ్చింది. ఆ సినిమా వచినప్పటినుండీ...మన తెలుగు సినిమాలలో ఫైట్లు చంకనాకిపోయాయి. ఒకటో రెండో సినిమాలలో అయితే...ఓ.కే! ఇప్పుడు...దాదాపు ప్రతిసినిమాలోనూ ఫైట్ ఇలాగే ఉంటుంది. హీరోగాల్లోనికి లేచి పాజ్ అవడం. రౌడీలు...భూమికి సమాంతరంగా...పదడుగుల ఎత్తులో...పాజ్ అవడం... ఆ తర్వాత క్రిందపడడం..." చెప్పాడు వెనక్కితిరిగిన వ్యక్తి.

"నోర్మూసుకుని సినిమా చూడండహే!" అన్నాడు ఫ్యాన్.

మరో పది నిమిషాలు గడిచాయి.

"ఇది...కొరియోగ్రఫీనా...! థూ..!! ఏ పుండాకోర్ కంపోజ్ చేసాడిది? మలవిసర్జన తర్వాత...

ప్రక్షాళన చేసుకునే విధానాన్ని ఒక స్టెప్పుగా, వీధులూడ్చే విధానాన్ని ఇంకో స్టెప్పుగా, వాంతి చేసుకునే విధానాన్ని మరో స్టెప్పుగా కంపోజ్ చేసారు. ఛ..ఛఛ!!" అన్నాడు చలనచిత్ర శర్మ.

ఫ్యాన్, అతని వైపు చురచురా చూసాడు.

శర్మ అతణ్ణి పట్టించుకోకుండా, "యా...క్...థూ! ప్రసారిత...వాడవాఖ్య...సముద్గత...శూలచిత...!" అన్నాడు.

"ఏయ్...సంస్కృతంలో తిడుతున్నావేంది?" ఫ్యాన్, శర్మ చెయ్యిపట్టుకుని అడిగాడు.

"తిట్లు కావు. ఇవి. యనభైనాలుగు రతి బంధనాలలో...ఓ నాలుగు బంధనాలు!! నీకు అర్ధమయ్యేలా చెప్పాలంటే... సెక్సువల్ పొజీషన్స్! వాటిని తీసుకుని...ఈ చరణంలో స్టెప్పులు తయారుచేసారు...గాడిద కొడుకులు!"

ఫ్యాన్, శర్మ చెయ్యిని గట్టిగా నొక్కి, "బల్సిందాబే...మూసుకుని సినిమా చూడు." అన్నాడు.

ఆ హీరో ఫ్యాన్, ఆ సినిమాను అప్పటికే...పదిసార్లు చూసాడు. ఈ పాట అంటే అతనికి చాలా ఇష్టం.

శర్మ అతనికి సమాధానం చెప్పలేదు.

మరో పది నిమిషాలు గడిచాక...హీరో, హీరోయిన్...లిప్ టూ లిప్ ముద్దు పెట్టుకున్నారు.

"ఓహ్! తెలుగు సినిమా...హాలివుడ్ స్థాయికి చేరిందన్నమాట. భేష్." అన్నాడు.

ఫ్యాన్ సమాధానం చెప్పలేదు.

ఆ తర్వాత... ఇంకో ఫైట్ వస్తోంది. రోడ్లమీద...రౌడీలను...పిట్టలను కాల్చినట్లు కాల్చిపారేస్తున్నాడు హీరో!

"హ్ మ్! ఇది...హైదరాబాదా...కుగ్రామమా? ఇలా కాల్చుకుంటుంటే పోలీసులు రారా? హ్ మ్... ఈ డైరెక్టర్ కు... రివాల్వర్ లో ఎన్ని బుల్లెట్లు ఉంటాయో, ఎల్.ఎమ్.జి మిషన్ గన్ లో ఎన్ని బుల్లెట్లు పడతాయో, అస్సలు తెలీదనుకుంటా! ఆఁ... ఆఁ...ఆఖరుకు...హీరో పేల్చే బుల్లెట్స్ కూడా... అలా

గాలిలో...పాజ్ అయ్యి...పది సెకన్లపాటు ఆగుతున్నాయేం? టెక్నాలజీ వేలంవెర్రిలా...బాగానే వొంటబట్టింది... సినిమా ఇండస్ట్రీకి."

ఈసారి ఫ్యాన్, శర్మ కాలర్ పట్టుకుని, "ఏందిబే...అప్పట్నించీ చూస్తున్నా. సినిమా చూస్తావా... నీ బోడి అభిప్రాయాలు చెబుతూ ఉంటావా..." అన్నాడు.

"హ్ మ్...నటన అంటే ఏమిటో తెలియని, పట్టుమని...పది వాక్యాల డైలాగును కూడా చెప్పలేని, ఎక్స్ ప్రెషన్స్ కూడా ఇవ్వలేని, కనీసం అందం చందం లేని... ఈ వెధవకు నువ్వు ఫ్యాన్ వి అయినంత మాత్రాన... ఇంతగా రెచ్చిపోనక్కర్లేదు." చెప్పి శర్మ గబగబా...నడిచాడు.

'పీడా విరగడయ్యింది!" మనసులో అనుకున్నాడు, ఆ ఫ్యాన్.

ఇంటర్ వెల్ అయ్యింది.

ఒక వ్యక్తి...వేగంగా...ఫ్యాన్ వైపు దూసుకొచ్చి, "ఇక్కడ...నీ ప్రక్కన కూర్చున్న వ్యక్తి ఏమయ్యాడు?" అడిగాడు.

"ఏమో నాకు తెలియదు." కసురుకుంటూ చెప్పాడు ఫ్యాన్.

"నేను...దూరంగా కూర్చుని...అకస్మాత్తుగా...అతణ్ణి గమనించాను. మీరు, అతనితో మాట్లాడుతున్నారుగా! అతను... మీ వెంట రాలేదా?"

"లేదు." సీరియస్ గా చెప్పాడు ఫ్యాన్.

"ఈ సినిమా హీరో...పరిమళ్ కి...నేను పర్సనల్ మేనేజర్ ని. పరిమళ్...ఇంతదాకా మీ సీట్లో కూర్చున్న వ్యక్తికి... వీరాభిమాని." చెప్పాడు ఆ వ్యక్తి.

హీరో ఫ్యాన్ కి...మొదటివాక్యం మోహనరాగంలానూ...రెండవ వాక్యం...కదన కుతూహలం, శివరంజని రాగాల మిక్స్ లానూ అనిపించింది.

అతడు చప్పున నిలబడి, "సార్ సార్...హీరోగారిని ఒక్కసారి కలిసే అవకాశం ఇప్పించండి." అన్నాడు.

"ముందు...నీ ప్రక్కన కూర్చున్న వ్యక్తి ఏమయ్యాడో చెప్పు."

"నాకు తెలీదు సార్! వాడు...పరిమళ్ ని తిట్టాడు సార్. నేను వాణ్ణి తిట్టి పంపేసా" అన్నాడు.

"యూ...రాస్కెల్! అతణ్ణి వాడూ వీడూ అనకు."

"అతనెవరు సార్?"

"ఒకప్పటి...ప్రముఖ తమిళ, తెలుగు చిత్రాల దర్శకుడు...కె. రత్నచంద్ర!"

హీరోఫ్యాన్, నోరు తెరుచుకుని చూస్తుండిపోయాడు.

హీరో...పర్సనల్ మేనజర్, హీరో కు ఫోన్ చేసి, "సార్...మీ అభిమాన దర్శకుడు కె. రత్నచంద్ర కనిపించారు సార్...దేవీ థియేటర్ లో. ప్చ్...కొద్దిలో మిస్సయ్యారు." చెపుతూ వెళ్ళిపోయాడు. అతడు వెళ్ళిపోగానే...శీనయ్య, ఖాజా...హీరో ఫ్యాన్ దగ్గరికి వచ్చి, "ఈ ఫోటోలోని వ్యక్తిపేరు...చలనచిత్రశర్మ...ఈ సినిమా హాల్ లో ఎక్కడైనా కనిపించాడా?" అని అడిగారు... కె.రత్నచంద్ర ఫోటో చూపిస్తూ.

"ఇతనితో మీకేం పని?"

"ఇతడు...మా తమ్ముడు. తప్పిపోయాడు." చెప్పాడు శీనయ్య.

* * *

"టిమ్ టిమ్ టిమ్...టింటరటరటర...టిమ్ డిమ్ టిమ్!" సెల్ ఫోన్ మోగుతోంది.

"హలో..." అన్నాడు రామకృష్ణ, కంప్యూటర్ మానిటర్ ను చూస్తూనే.

అతడు, హైటెక్ సిటీలో సాఫ్ట్ వేర్ ఇంజనీయర్ గా పనిచేస్తున్నాడు.

"నమస్కారం!" ఒక గంభీరమైన కంఠం.

"ఎవరూ?" అడిగాడు రామకృష్ణ.

"ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో చదివే మీ కుర్రాడు...నా దగ్గరున్నాడు. నేనే అపహరించాను."

"వ్వాట్!" దెబ్బకు రామకృష్ణ లేచి నిలబడ్డాడు.

"వాడి నెత్తిమీద ఒక్కటిచ్చుకున్నాను. దెబ్బకు స్పృహతప్పాడు. ఇప్పుడూ...అలాగే ఉన్నాడు. చిన్నపిల్లాడు కదా... చాలా సులభంగా అపహరించగలిగాను."

తన కొడుకుని కిడ్నాప్ చేసాడని అర్ధమయ్యింది.

"ప్లీజ్. వాడిని ఏం చెయ్యొద్దు."

"నేను చెప్పినట్లు చేస్తే నిక్షేపంగా ఉంటాడు. లేకపోతే...మలక్ పేట మురుగుడు కాలువలో ఒక అంగం, లక్ డీకాపూల్ దగ్గరున్న మురుగు గుంటలో ఒక అంగం...ఇలా దొరుకుతాయి.

"ఎంత డబ్బు కావాలన్నా ఇస్తాను. అడగండి." ఏడుపు గొంతుతో అన్నాడు రామకృష్ణ.

"నాకు డబ్బు వద్దు."

"మరి?"

"మీ పిల్లవాడిని...తాను చదివే ఆంగ్లపాఠశాల నుండి...తెలుగు మాధ్యమంలో విద్యాబోధన సాగే పాఠశాలకు మార్చాలి. అంతే!"

"అదేంటి?!!!"

"అవును. నువ్వు సరిగ్గానే విన్నావు." ఫోన్ కట్ అయ్యింది.

వెంటనే...రామకృష్ణ, విషయాన్ని తన భార్యకు, పాఠశాల యాజమాన్యానికి, పోలీసులకు తెలియజేసాడు.

* * *

'ఆత్మహత్య మహాపాపము! sucide is a sin!!' అని వ్రాసి ఉన్న బోర్డు తాలూకు నీడలో...ఇద్దరు ప్రేమికులు నిల్చుని...ట్యాంక్ బండ్ నీళ్ళను చూస్తూ మాట్లాడుకుంటున్నారు.

"నమస్తే..." ఒక అపరిచిత కంఠం విని, అతని వంక ప్రశ్నార్ధకంగా చూసారు.

"నాపేరు...శేఖర్! రాజశేఖర్!! నార్ల రాజశేఖర్!!" చెప్పాడు ఆ వ్యక్తి.

"అయితే?" అడిగాడు ప్రేమికుడు.

"ఈ...హుసేన్ సాగర్ లోతు ఎంత?"

"తెలీదు...ఓ వంద అడుగులు ఉండొచ్చు."

"తెలీదా? వంద అడుగులా? ఏదో ఒకటే సమాధానం చెప్పండి."

"ఏయ్...ఎవరయ్యా నువ్వు. మమ్మల్నెందుకు డిస్టర్బ్ చేస్తున్నావ్. పో...పోపో..."

"అదికాదు...ఇందులో దూకితే చావు ఖాయమా లేదా? తీరా నేను దూకాక...ఇది...చాలా తక్కువలోతు ఉంటే కష్టం. మాది ఈ ఊరు కాదు... అందుకని..."

"ఏంటీ...దూకుతావా?" అంది ప్రేయసి.

"పిచ్చిపిచ్చిగా ఉందా!" అన్నాడు ప్రేమికుడు.

"సరే సరే...కోపగించుకోకండి. అన్నట్లు...నేను ఇందులో దూకాక...మీరు నన్ను రక్షించే ప్రయత్నం చెయ్యొద్దు. ప్లీజ్!!" రిక్వెస్టుగా అన్నాడు.

"మాకు ఈతరాదు."

"థాంక్స్." అన్నాడు నార్లరాజశేఖర్ చెప్పులు విప్పుతూ.

"ఏయ్....నిజంగానే దూకేస్తావా?" అనుమానంగా అడిగాడు ప్రేమికుడు.

"మరి...కామెడీ చేయడానికి నేనేమైనా బ్రహ్మానందాన్నా?" అన్నాడు నార్లరాజశేఖర్... ఫెన్సింగ్ లా ఏర్పాటుచేసిన ఇనుపరాడ్ ఎక్కుతూ.

"ఏయ్...దిగు..." అరిచాడు ప్రేమికుడు.

"చచ్చిపోయేటప్పుడు ప్రశాంతంగా చావానివ్వు. వీలైతే...ఈ జీవన చదరంగాలలో పాట పాడు..." అన్నాడు నార్ల రాజశేఖర్, మరో రాడ్ ఎక్కేస్తూ.

"ఈ జీవన చదరంగాలలో కాదు! ఈ జీవన తరంగాలలో..." సరిచేసింది ప్రేయసి, అంత టెన్షన్ లోనూ.

"గుడ్! నీకు పాట బాగా తెలుసనుకుంటాను. నువ్వూ నాతోరా...నరకం దాకా... నాకు బోరు కొట్టకుండా ఉంటుంది." చెబుతూ అమాంతం బలంగా...ఆమెను పైకి లాగి...ఆమెతో సహా...నీళ్ళలోనికి ఒక్క దూకు దూకాడు నార్ల రాజశేఖర్.

ప్రేమికుడి ఆర్తనాదం...గాలిలో కలిసిపోయింది!

ప్రేయసి ఆర్తనాదం... సగం గాలిలో, సగం నీళ్ళలో కలిసిపోయింది.

* * *

"ప్రేయసి గొంతుకోసిన ఉన్మాది! సంతోషంతో ఉక్కిరిబిక్కిరైన ముఖ్యమంత్రి! తనకేమీ సంబంధం లేదన్న ప్రధాని మన్మోహన్ సింగ్.!"

"ఎర్రగొండలో యువతి మానభంగం...తమ ప్రతిభేనంటున్న శ్రీ చైతన్య విద్యార్థులు...ఇది మళ్ళీమళ్ళీ జరగాలన్న సోనియాగాంధీ!"

"రాజమండ్రిలో కుక్కల స్వైరవిహారం...పట్టించుకోవద్దన్న చిరంజీవి...సంతోషంతో ఉక్కిరిబిక్కిరైన చిదంబరం!"

"అక్రమసంబంధమే సుమతి హత్యకు కారణం... తానే చేసానంటున్న రవితేజ... దేశం అన్నిమూలలా ఇవి మామూలేనన్న రామ్ దేవ్ బాబా!"

"మాదకద్రవ్యాల మత్తులో రాష్ట్ర సినీపరిశ్రమ...తమకూ కావాలంటున్న ప్రతిపక్షాలు... ధరలు తగ్గించి మరీ అమ్ముతామంటున్న కేంద్రప్రభుత్వం..."

ఎవరెస్టురెడ్డి...టి.వి.లు అమ్మే దుకాణంలో నిలబడి...ఓ న్యూస్ ఛానల్ లో...క్రింద...మూడు వరుసలు స్క్రోలింగులలో వస్తున్న...క్రైమ్ వార్తలు, రాష్ట్రీయ వార్తలు, జాతీయ వార్తలు...కలిపి చదువుతూ నవ్వుకుంటున్నాడు.

"ఏం టి.వి కావాలి సార్?" అడిగాడు సేల్స్ మేన్ వినయంగా.

## పార్ట్ - 8

**- కండ్లకుంట శరత్ చంద్ర**

"ఆగవోయ్...ముందు నన్ను పరిశీలించనివ్వు. క్లారిటీ, సౌండ్...అన్నీ చూసోకవాలిగా!" అన్నాడు ఎవరెస్టురెడ్డి.

సేల్స్ మేన్ తలూపి...ప్రక్కకు వెళ్ళిపోయాడు.

"డాడీ...డాడీ...ఎల్ సిడీయే కొందాం. ప్లీజ్..." ఓ పదిహేనేళ్ళ కుర్రాడు, తన తండ్రిని అడుగుతున్నాడు.

ఎవరెస్టురెడ్డి అతని వంక చూసి...తిరిగి ఇంకో టి.వి. చూడడంలో మునిగాడు.

"ఆగదూ...ఆగదూ..." ప్రేమాభిషేకం పాట వస్తోంది.

"ఆగకపోతే...బాత్రూంకి పోరా...నాయనా...మమ్మల్నెందుకు చంపుతావ్..." అని చేతిలోని రిమోట్ తో పాట ఫార్వర్డ్ చేసాడు.

"దిల్ దీవానా...బిన్ సజ్ నాకే...మానేనా......." సాజన్ సినిమా పాట.

"మానెయ్యవోయ్...ఎవడొద్దన్నాడు..." అని రిమోట్ నొక్కాడు.

"అందమైన ప్రేమరాణి చెయ్యి తగిలితే... సత్తురేకు కూడ స్వర్ణమేలే..." ప్రేమికుడు సినిమా పాట.

"మా నాయనే...ఇంకేం...తుప్పుపట్టిన ఇనుపసామానుషాపు పెట్టుకొని...ఇనుముతో బంగారం చేసి అమ్ముకో..." అంటూ రిమోట్ నొక్కాడు.

"పంచదార బొమ్మా బొమ్మా..." మగధీర సినిమా పాట.

"ఆమె వంటిమీద...చీమలు ఎక్కుతాయేమో చూస్కో..." అంటూ రిమోట్ నొక్కాడు.

"నువ్వు యాడికెల్తె ఆడికొస్త సువర్ణా...నీ ఇంటిపేరు మారుస్తా సువర్ణ..."

"ఓహ్...పేర్లు పెయింట్ వేసే దుకాణముందా నీకు!" అంటూ...సేల్స్ మేన్ ని పిలిచి, "ఈ టి.వి.లో పాటలు తప్ప ఏమీ రావా?" అడిగాడు.

"పాటలన్నీ మిక్స్ చేసిన సి.డి. ని...ప్లే చేస్తూ...టి.వికి ప్లేయర్ కనెక్ట్ చేసాం సార్." అన్నాడు.

"అలాగా! నువ్వెళ్ళు." అనేసి మరో టి.వి. దగ్గరికి వచ్చాడు.

"ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త...అచ్చాపురపు పిచ్చారావుగారు...పాఠకుల ప్రశ్నలకు, ఫోన్ లో సమాధానాలు ఇస్తారు." చెప్పాడు మేల్ ఏంకర్.

అంతలోనే ఫోన్ మోగింది.

"హలో..." అన్నాడు ఏంకర్ చిరునవ్వుతో.

అతని ప్రక్కనే...అరకిలో రుద్రాక్ష మాలలతోను, పావుకిలో విబూదిని మొహాన

ధరించి...చిరునవ్వు చిందిస్తున్న పిచ్చారావు కూర్చుని వున్నాడు.

"హ...ల్లో! పీ టీవీనా నండీ..." రిసౌండ్ వచ్చింది.

"అవును...మీ టి.వి. వాల్యూమ్ కొంచం తగ్గించండి. పిచ్చారావుగారితో మాట్లాడండి."

"హలో...పిచ్చారావుగారూ..."

"హలో చెప్పండి..." అన్నాడు పిచ్చారావు.

"విజయవాడ నుండి...విజయ్ ని మాట్లాడుతున్నాన్ సార్! నాకింకా...పెళ్ళికాలేదు సార్...ఎప్పుడవుతుందో కాస్త చెప్తారా?"

"ఓ తప్పకుండా! అన్నట్లు...మీ నక్షత్రం, పుట్టిన తేదీ, పుట్టిన సమయం చెప్పండి."

"రేవతి...రెండోపాదం సార్! ఆరూ జూన్ పందొమ్మిదివందలా డెబ్బైతొమ్మిది. సమయం...రాత్రి పదింటికి." చెప్పాడు విజయ్.

పిచ్చారావు ఏవో లెక్కలు వేసి, "శనికి తైలాభిషేకం చెయ్యించండి. పది శనివారాలు...నువ్వులు దానం ఇవ్వండి. మీ పెళ్ళి అయిపోతుంది." అన్నాడు పిచ్చారావు.

ఎవరెస్టురెడ్డి గబగబా సేల్స్ మేన్ దగ్గరికి వెళ్ళి, "ఒక టి.వి కొనాలని నిర్ణయించుకున్నాను. మా యావిడకు చెప్పి సలహా తీసోవాలి. కాస్త...మీ సెల్ ఫోన్ ఇస్తారా... నా ఫోన్ మర్చిపోయి వచ్చాను." అన్నాడు.

"దానికేం!" అని సేల్స్ మేన్ తన సెల్ ఫోన్ ఇచ్చాడు.

వెంటనే...ఎవరెస్టురెడ్డి...టి.వి.లో స్క్రోల్ అవుతున్న...నెంబరుకు ఫోన్ చేసాడు. బిజీ అని వచ్చింది. మళ్ళీ మళ్ళీ చెయ్యసాగాడు. బిజీ అని వస్తూనే వుంది.

"ఏంటి సార్? కలవడం లేదా?" అడిగాడు సేల్స్ మేన్.

"కలుస్తోంది. కానీ మాయావిడ ఫోన్ తియ్యడం లేదు." అన్నాడు ప్రయత్నిస్తూనే.

"తీసేదాకా...ట్రయ్ చెయ్యండి సార్! నో ప్రాబ్లమ్" అనేసి సేల్స్ మేన్ వేరే కస్టమర్ తో మాట్లాడసాగాడు.

ఫోన్ రింగవుతున్న శబ్దం!!!

"హలో..." వినిపించింది ఓ అమ్మాయి కంఠం.

"ఇది...పిచ్చారావుగారి లైవ్ షో కాదా?" ఆత్రంగా అడిగాడు.

"అవును. ఇంకో కాల్ నడుస్తోంది. తర్వాత...మీది కనెక్ట్ చేస్తాం. మీపేరు, వివరాలు సింపుల్ గా చెప్పండి" అంది ఆ అమ్మాయి.

"నా పేరు...రాము. హైదరాబాద్ నుండి మాట్లాడుతున్నాను. సంతానం లేదు. ఈ విషయమై పిచ్చారావు గారి సలహా తీసుకుందామని..." చెప్పాడు ఎవరెస్టు రెడ్డి.

తన అసలుపేరు చెబితే...నమ్మక...కట్ చేస్తారేమోనని...పేరు మార్చి చెప్పాడు. "లైన్ లో ఉండండి." అంది.

రెండు నిమిషాల తర్వాత... "హలో..." వినిపించింది మేల్ ఏంకర్ గొంతు.

"హలో...పిచ్చారావుగారూ...నమస్తే" అన్నాడు ఎవరెస్టు రెడ్డి.

"నమస్తే...మీ పేరు, వివరాలు చెప్పండి."

"నా పేరు రాము. నాకు ఇంకా సంతానం లేదు సార్. నా భార్య రోజూ ఏడుస్తోంది. ఎలాగైనా మీరు కరుణించి, నాకు సంతానం ప్రసాదించాలి సార్."

"నేను కాదు...దేవుడు కరుణించాలి. మీ పుట్టిన తేదీ, సమయం?"

"ఐదూ...అగస్ట్...పందొమ్మివందలా...నలభై! సమయం... ఉదయం... తొమ్మిది గంటలా... తొమ్మిది నిమిషాల... తొమ్మిది సెకన్ల... తొంభైతొమ్మిది మిల్లీ సెకన్ల...తొంభైతొమ్మిది నానో సెకన్లు! పుట్టిన ప్రదేశం...తెల్లమల అడవులు! అదే...నల్లమల అడవుల తర్వాత ఉంటాయే...అవి! తొంభైరెండు

డిగ్రీల అక్షాంశము...అరవై ఆరున్నర డిగ్రీల రేఖాంశము! తెలుగు సంవత్సరం పేరు గుర్తులేదుగానీ... రక్తాక్షినామ సంవత్సరం అనుకుంటాను" గడగడా చెప్పాడు ఎవరెస్టు రెడ్డి.

"అంటే...మీ వయసు... డెబ్బైఒకటి సంవత్సరాలా!" పిచ్చారావు, పిచ్చిచూపులు చూస్తూ అడిగాడు.

"అవును సార్! నా భార్య చచ్చిపోయి...దెయ్యమయ్యింది సార్! రోజూ...నా ఇంటికి వచ్చి ఏడుస్తోంది సార్. ఎలాగైనా పరిష్కారం చెప్పి సంతానం కలిగేలా చెయ్యండి సార్! దెయ్యంతో...శృంగారం ఎలా చేస్తానని సందేహించకండి సార్! అవసరమైతే... డాక్టర్ యుద్ధం...గారి సలహా తీసుకుంటాను."

మేల్ ఏంకర్...కాల్ కట్ చెయ్యమని సైగ చేసాడు...తన యూనిట్ తో.

"అవసరమైతే...నేను చచ్చిపోయి దయ్యమై...దెయ్యం పిల్లల్ని కంటాను సార్! ఒకవేళ నేను చచ్చిపోయి... పిశాచం అయితే...? దెయ్యానికీ, పిశాచానికీ పుట్టే పిల్లలు... దెయ్యాలౌతారా...పిశాచాలౌతారా... భూతాలౌతారా? చెప్పండి సా...." ఎవరెస్టురెడ్డి వాక్య ప్రవాహానికి బ్రేకు వేస్తూ...ఫోన్ కట్ అయ్యింది.

"హలో...హలో...హలో..." అని మేల్ ఏంకర్ మూడుసార్లు అరిచి, "ఫోన్ కట్ అయినట్లుంది... ఇప్పుడు బ్రేక్!" అన్నాడు.

ఎవరెస్టురెడ్డి వెనక్కి తిరిగేసరికి... సేల్స్ మేన్, మేనేజర్ రౌద్రాకారంలో నిలబడి వున్నారు.

* * *

"భౌ...భౌ...భౌభౌభౌ..." కుక్క మొరుగుడు విని, కోళ్ళకోసం దాణా తయారుచేస్తున్న...సీతయ్య, అతని భార్య రామలక్ష్మి...బయటికి వచ్చారు.

కోళ్ళఫారమ్ లో...కోళ్ళన్నీ రిథమికల్ గా "క్కో...క్కో...క్కోక్కో...క్కోక్కోక్కో..." అంటున్నాయి. సంగీతపరిజ్ఞానం లేని...కొన్ని కోళ్ళు మాత్రం, "క్కోక్కో...క్కోక్కో...క్కోక్కో..." అని శబ్దం చేస్తూ...రిథమ్ ను తప్పిస్తున్నాయి.

దంపతులిద్దరూ బయటికి వచ్చి చూసారు.

కోళ్ళఫారమ్ ను కాపలాకాసే కుక్క... అక్కడికి వచ్చిన ఒక వ్యక్తిని ఆపేసింది.

"ఏం కావాలె?" అడిగాడు సీతయ్య.

"కోళ్ళు కొనడానికి వచ్చాను." చెప్పాడు ఆ వ్యక్తి గట్టిగా అరిచి.

"టైగర్...పో...పోపో..." అన్నాడు సీతయ్య.

కుక్క, ఆ వచ్చినవాడు దొంగ కాదని నిర్ణయించుకుని ప్రక్కకు వెళ్ళిపోయింది.

ఆ వ్యక్తి గబగబా... ఆ దంపతుల దగ్గరికి వచ్చాడు.

"ఎన్ని కావాలె?" అడిగాడు సీతయ్య.

"పది..."

"రండి సారూ...లోనికొచ్చి చూసోకండి." అంది రామలక్ష్మి, దారి ఇస్తూ.

ముగ్గురూ లోపలికి నడిచారు.

ఆ వ్యక్తి...కోళ్ళను పరిశీలించసాగాడు.

"పుచ్చువంకాయలు ఏరేసినట్లు చూడనక్కర్లేదు సారూ...మాం...ఛి...తిండితిని పెరిగినాయి. కోసి...మసాలా పెట్టి వండితే...నా సామిరంగా...నోట్లో...జాలం ఊరదూ!" అంది రామలక్ష్మి.

అతడు కోళ్ళను చూస్తూనే...వేగంగా వెనక్కి తిరిగి, ఆమెను పట్టుకుని, ఆమె గొంతుమీద గుండుసూది పెట్టాడు.

ఈ హఠాత్పరిణామానికి సీతయ్య విస్తుపోయాడు.

రామలక్ష్మి గిలగిలా గింజుకుంది.

"ఏయ్...ఏందిది...వదులు..." అన్నాడు సీతయ్య మీదికొస్తూ.

"చూడు నాయనా! నేను...సహజంగా ఆవులాంటి వాణ్ణి! నన్ను రెచ్చగొడితే...ఆంబోతుగా మారిపోతాను. అంచేత...నామీద దయ ఉంచి, నేను చెప్పినట్లు చెయ్యి నాయినా! బాగుపడతావ్!"

సీతయ్య మరింత ముందుకు రాబోయాడు.

అతని చేతిలోని గుండుసూది, ఆమె చెంపమీద...కుట్టుమిషన్ లోని సూది...గుడ్డమీద దిగినట్లుగా...కచక్.... కచక్...కచక్...అని వేగంగా మూడుసార్లు దిగింది.

కోళ్ళ శబ్దంతో పాటూ...రామలక్ష్మి పెట్టిన కేక...కోళ్ళఫారమ్ లో మోగింది!

రక్తం ఆమె చెంపలమీదుగా కారి...నేలమీద పడుతోంది.

సీతయ్య ఆగిపోయాడు.

"వద్దు...దాన్నేం చెయ్యకు. కావాలంటే పదికోళ్ళూ...పైసలియ్యకుండానే తీసుకపో..." ఏడుపు, కోపం కలియగలిపిన గొంతుతో చెప్పాడు సీతయ్య.

ఆ వ్యక్తి పగలబడి నవ్వాడు. "నేను శాఖాహారిని నాయనా! పైగా...మాంసాహారద్వేషిని. మనిషికి...దేవుడిచ్చిన దంతాలు... శాఖాహారాన్ని భుజించడానికి. ఒకవేళ...మనిషి, మాంసాహారం భుజించేవాడైతే...పులులకూ, సింహాలకూ ఇచ్చినట్లు కోరలు ఇచ్చుండేవాడు. ఈ కోళ్ళఫామ్ లో ఉన్న కోళ్ళను...వదిలెయ్యండి. వెళ్ళిపోతాను."

"అయ్యా...బాబూ...కోళ్ళు మావి కావు. మేము ఇక్కడ పనిజేసేవాళ్లం. మా...సారుకు తెలిస్తే మా పని అంతే." అన్నాడు సీతయ్య.

మీ సారు...మిమ్మల్ని ఏమీ అనడుగానీ...కోళ్ళను వదిలెయ్యి. నన్ను విసిగించినా, నేను చెప్పిన పని వెంటనే చెయ్యకపోయినా...నేను మృగంలా మారిపోతాను."

సీతయ్య మౌనంగా నిలబడిపోయాడు.

"ఈసారి...సూది నీ భార్య కంట్లో దిగుతుంది."

సీతయ్య ఇక చేసేదేమీ లేదన్నట్లు...కోళ్ళను ఆరుబయటికి వదలసాగాడు.

కోళ్ళన్నీ బయటికి వస్తుండడం చూసి, టైగర్ కు అనుమానం వచ్చి...లోపలికి పరుగెత్తుకొచ్చింది.

సీతయ్య...కోళ్ళను బయటికి వదులుతూనే వున్నాడు!

వచ్చినవ్యక్తి...రామలక్ష్మి జబ్బ పట్టుకుని నిలబడడం...టైగర్ కు నెగెటివ్ సంకేతాన్ని పంపినట్లయ్యింది.

టైగర్ ఇక ఆలోచించలేదు. వెంటనే...అతని మీదికి ఒక్క గెంతు గెంతింది!

అతడు, రామలక్ష్మిని వదిలేసి, వేగంగా...ఫామ్ లో అటూ ఇటూ పరుగెత్తుథూ...వేగంగా బయటికి దూసుకుపోయాడు.

* * *

"పిచ్చిపిచ్చిగా ఉందా? నా ఫోన్ తీసుకుని... టి.వి లైవ్ 'షో'కు ఫోన్ చేస్తావా?" అరిచాడు సేల్స్ మేన్.

"అసలు నీకు టి.వి కొనే ఉద్దేశ్యం ఉందా...లేదా?" సీరియస్ గా అడిగాడు మేనేజర్.

"ఉంది." అన్నాడు ఎవరెస్టురెడ్డి.

"అయితే... ఏ టి.వి కావాలో చెప్పి, డబ్బు చెల్లించి తీసుకుపో..." మళ్ళీ సీరియస్ గానే చెప్పాడు మేనేజర్.

"మీ దగ్గర...డయోనోరా టి.వి ఉందా?" అడిగాడు ఎవరెస్టురెడ్డి.

"లేదు."

"పోనీ...కోణార్క్ టి.వి ఉందా?"

"లేదు."

"బి.పి.ఎల్ ఉందా?"

మేనేజర్, సేల్స్ మేన్ మొహామొహాలు చూసుకున్నారు.

"నువ్వు అడిగే టి.వి లేవీ...తయారవడం లేదు. చూసావుగా...ఎల్.జి, సోనీ, ఒనిడా, అకాయ్, వీడియోకాన్... ఇవి ఉన్నాయి." అన్నాడు మేనేజర్.

"అయితే...రెండుకిలోల ఎల్.జి టి.విలు, అరడజను సోనీ టి.విలు, నాలుగు తులాల

## పార్ట్ - 9

**- కండ్లకుంట శరత్ చంద్ర**

వీడియోకాన్ టి.విలు .... ప్యాక్ చెయ్యండి ." సీరియస్ గా చెప్పాడు ఎవరెస్టు రెడ్డి.

మేనేజర్ , సేల్స్ మెన్ మొహాలు చూసుకుని ..... "సెక్యూరిటీ ...." గట్టిగా అరిచారు.

సెక్యూరిటీ గార్డు వేగంగా లోపలి పరుగెత్తుకొచ్చాడు.

"వీణ్ణి .... బయటకి గెంటు."

సెక్యూరిటీ అతని మెడ మీద చెయ్యివేసి .... బయటకి గెంటుతూ .... అతని మోహం చూసి .... వెయ్యి వోల్టుల కరెంటు వొంట్లో పాసయినట్టుగా .... షాక్

అయ్యాడు .

"మీరు.... మీరు ... ఇక్కడ ... ఇలా ..." సెక్యూరిటీ గార్డు మాటలు తడబడ్డాయి .

* * * *

కృష్ణ కిరణ్ .... సాయం కోసం చుట్టూ చూసాడు. ఎవరూ లేరు.

అతనికి .... ఇరవై అడుగుల దూరంలో ... దెయ్యం ఉంది. తలను నలభై అయిదు డిగ్రీలు వంచి,అతని వంక చూసింది.

అతడు నీళ్ళు నమిలాడు.

"నన్ను తప్పించుకుని .... ఎక్కడికీ పోలేవురా!" ఆ దెయ్యం గొంతు వికృతంగా వినిపించింది.

ఆ దెయ్యపు కళ్ళ తెల్లగుడ్లలో ...... రక్తపు చుక్కలు ....!!

వొంపులు తిరిగివున్న తన గోళ్ళతో ... గాలిని సర్రున కోస్తోంది.

"మర్యాదగా .... ఆగిపో. నిన్ను చిత్రవధ చెయ్యకుండా .... చంపేస్తాను. గొంతు కొరికి .... రక్తం తాగేస్తాను. నా దారిన నేను పోతాను. కాదూ ... కూడదు

అని.... నన్ను పరుగెత్తిస్తే ...... ఆ తర్వాత ... నీ కడుపు చీల్చి .... ప్రేగులు బయటకి లాగుతాను. గుండెను చీల్చి...... మెదడును పగులగొట్టి ..... హింసించి చంపుతాను."

గొంతులో భీకరమైన శబ్దం!!

అతడు తనను తాను తిట్టుకున్నాడు. అనవసరంగా ..... భయంతో .... ఉరుకుతూ .... గెంతుతూ ..... హైదరాబాదు బార్డర్ లోనికి వచ్చాడు. గతరాత్రి

నుండీ.... మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకుంటూ ...... పరుగెత్తుతూనే ఉన్నారు. ఇక సత్తువ లేదు.! కానీ.... ఆగిపోలేదు. ప్రాణం కంటే తియ్యనైనది. ఈ ప్రపంచంలో ఏదీలేదు.

దెయ్యం .... అతని వైపు అడుగులు వేస్తోంది.

* * * *

ట్యాంక్ బండ్ దగ్గర జనం మూగారు. పోలీసుకానిస్టేబుల్ కూడా వారిలో ఉన్నాడు.

తన ప్రేయసిని లాగి మరీ...... ఆమెతో సహా..... నార్లా రాజశేఖర్ నీళ్ళలో దూకగానే ..... ప్రేమికుడు పానిక్ అయ్యాడు.

అయితే..... అంతలోనే ఆశ్చర్యపోయాడు.

నార్ల రాజశేఖర్ .... ఆమెను పట్టుకునే ఈతకొడుతూ ..... ఒడ్డుకు వెళ్ళిపోతున్నాడు.

ఆప్రేమికుడు , కానిస్టేబుల్ తో సహా...... ఆ సంఘటన పట్ల ఆసక్తి (?!) కలిగిన మరికొందరు

అతడు ఈదేవైపు పరుగెత్తారు.

నార్లా రాజశేఖర్ వేగంగా ఈదుతూ ... ఆమెను ఒడ్డుకు చేర్చాడు.

"ఛ ... ఛఛ ... పిచ్చినా కొడుకుని !" అన్నాడు తనలో తానె.

ఆమె వణుకుతూ అతని మాటలు వింటోంది.

"నాకు ఈత వచ్చననమాట . ఆ విషయం ..... నీళ్ళలో దూకాక గానీ ... అర్థం కాలేదు నాకు."

ఆమె అతని వంక .... చూస్తూనే గిజగిజ వణుకుతోంది.

"ప్చ్! మెడలో పదికిలోల బండరాయి కట్టుకుని దూకితే బావుండేది. ఈ పాటికి హాపీగా .... సంయమని వెళ్ళే దారిలో ఉండేవాణ్ణి."

సంయమని అనేది..... యమధర్మరాజు పట్టణం పేరని ఆమెకు తెలీదు.

"ఇంకోసారి ఇలాంటిని బుద్ధి తక్కువ పని చెయ్యను. ఆత్మహత్య చేస్కోడానికి వేరేదారి వెతుకుతాను." అనేసి , ఆమెను పట్టించుకోకుండా గబగబా

వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళిపోయిన అయిదునిమిషాలు తర్వాత ... అందరూ ఆమె దగ్గరికి వచ్చారు.

* * * *

రామకృష్ణ ఫోన్ మోగింది.

"హలో!" అన్నాడు రామకృష్ణ ఆదుర్దాగా .

"నేనే.... తెలుగుబాషా ప్రేమికుణ్ణి."

"చే... చెప్పండి."

రామకృష్ణకు వచ్చే ఫోన్ కాల్స్ , పోలీసులు ట్రేస్ చేస్తున్నారు. ఈసారి కిడ్నాపర్

"ఏమిటి నేను చెప్పేది! నువ్వే చెప్పాలి. ఏమైంది? మీవాడిని ... తెలుగు మాధ్యమం ఉన్న పాఠశాలలో చేర్చే పని?"

"టి.సి తీసుకుంటున్నాను. మీరు చెప్పినట్లే చేస్తాను..... వాడినేం చెయ్యకండి."

"ఏమీ చెయ్యను."

"నాకో సందేహం."

"..........."

"నా కొడుకునే మీరు ఎందుకు కిడ్నాఫ్ చేసారు? ఏం..... కొన్నిలక్షల మంది పిల్లలు ఇంగ్లీషు మీడియం స్కూల్స్ లో చదువుతున్నారుగా?

నిజానికి ఇది రామకృష్ణ డౌట్ కాదు. పోలీసుల డౌట్.

"ప్రత్యేకమైన కారణం ఏం లేదు. మీ కుర్రాడు .....'ఇంటర్నేషనల్ లాగ్వేజ్ ... ఇంగ్లీషు ' అనే అంశం పై సంస్థవారు నిర్వహించిన వ్యాసరచనపోటీలో ప్రథమ

బహుమతి గెల్చుకున్నాడు కదా! దినపత్రికలో చదివాను. ఆంగ్లబాష ఎంత గొప్పదో...... వ్యాసం

రాసాడట కదా! అందుకే అపహరించాను."

"ఇది అన్యాయం ! మీరు ...." రామకృష్ణ ఏదో చెప్పబోతుండగానే ..... అవతల ఫోన్ కట్ అయ్యింది _ అరగంట తర్వాత ... ఆ ఫోన్ కాల్ .... ఓ పబ్లిక్ బూత్

నుండి వచ్చిందని అర్ధమయ్యింది."

* * * *

మాఫియాడాన్ .... అతని ప్రక్కన ఇద్దరు అనుచరులు! వారి వెనుక ..... అందమైన అమ్మాయి.

ఆమె..... మాఫియడాన్ చెల్లెలు.

వారికి ఎదురుగా...... ఆరుడుగుగల ఎత్తున్న కుర్రాడు నిలబడివున్నాడు. ఆ కుర్రాడి ఎడమచేతికి గళ్ళరుమాలు ఉంది.

"క్యారే ....! నా చెల్లెల్ని .... నీ ఫ్రెండుకు ఇచ్చి పెళ్ళి చేయాలని ప్లాన్ చేసావా? నిన్నూ నీ ప్రెండు గాణ్ణి పైకి పంపుతూ ....." అన్నాడు మాఫియా డాన్.

ఆ కుర్రాడు గాట్టిగా నవ్వి, "నన్ను పైకి పంపటం..... అంత ఈజీ కాదుబే! మనం మీసం మేలేస్తే ..... అంధ్రప్రదేశం ఎగిరి చప్పట్లు కొడుతుంది. మనం

తొడగొడితే .... గోదావరి పొంగిపోరలుతుంది. మనం జబ్బ చరిస్తే ..... కృష్ణానది వెనక్కి పారిపోతుంది. రేయ్ .... చూడటానికి ఎర్రగా టొమేటా పండులాగున్నాడు. .... వీడు

నన్నేం పీకగలడు అని అనుకుంటున్నావా! పైన చూస్తె ..... మనం క్లాస్ లోపలంతా .... వీరమాస్. " అన్నాడు.

"మాఫియా డాన్ నవ్వి, "రేయ్..... నువ్వు నా ఏరియాలో ఉన్నావ్. ఈ ఏరియా దాటి ప్రాణాలతో బయటకి పోలేవురా!" అన్నాడు.

"రేయ్ ..... రావడం నా ఇష్టం ! పోవడమూ .... నా ఇష్టమే! నీ చిటికినవెలి మీదున్న ... గోరు..... గోరుగోరుగోరు ...... కూడా నన్ను అపలేదురా! మన

పవరేంటో ఆంధ్రప్రదేశ్ మొత్తానికి తెలుసు.ఎగిరి గుద్దానంటే .. పోస్ట్ మార్టమ్ కి కూడా పనికిరాకుండా పోతావ్ బే!" అన్నాడు కుర్రాడు.

"నువ్వు మాటలు నేర్చావురా !" కోపంగా అన్నాడు డాన్.

"మాటలే కాదురా ...... చేతలూ వొచ్చు.పిడికిలితో గుద్దితే ..... గుద్దితే...... రక్తం కక్కుతావ్. కాలితో తన్నానంటే .... నీ పళ్ళు కట్టడానికి డెంటల్ డాక్టర్ కు

సంవత్సరం పడుతుందిబే. మర్యాదగా ..... నీ చెల్లెల్ని నాతో పంపు."

"పంపకపోతే ..... ఏం చేస్తావ్ రా ? పంపను ...."

"పంపకపోతే...... నిన్నూ నాకు అడ్డం వచ్చిన వాళ్ళను కత్తికికండగా నరికి ..... నీ కుక్కలతోనే తినిపించపోతే .... నేను ఒక అమ్మకీ, అబ్బకీ పుట్టనట్టేరా!

దమ్ముంటే నన్ను ఆపు." అన్నాడు కుర్రాడు.

"క....ట్ ! షాట్ ఒకే!!" అరిచాడు పి.వి.రాజకృష్ణ నాథ్ వర్మా.

(పైన రాసిన డైలాగులు చదువుతూ .......'ఇవేవో సినిమాటైపు డైలాగుల్లా ఉన్నాయే !" అని అనుకున్న పాఠాకులకు, ఇదేదో సినిమా సీన్

అయ్యుంటుందని కనీసం మధ్యలోనైనా ఊహించిన పాఠకులకూ ... ప్రత్యేక అభినంధనలు __ రచయిత )

కుర్ర హీరో , విలన్ పాత్రాధారి, అతని అనుచరులు, అతని చెల్లెలి పాత్రధారి రిలాక్స్ అయ్యారు.

"సార్. ఎవరో చలనచిత్ర శర్మ అట. మీతో మాట్లాడాలని వచ్చాడట. " చెప్పాడు అసిస్టెంట్ డైరెక్టర్ .

"అబ్బబ్బా..... ఎవరాయనా? వేషాల కోసమా?" చిరాకుగా అన్నాడు దర్శకుడు .

"కాదు సార్. మీతో .... మీ బేవర్స్ నాయాలా ... సినిమా గురించి మాట్లాడాలని అంటున్నాడు."

"సరే..... పంపించు ."

నిమిషం తర్వాత ... చలన చిత్ర శర్మ వచ్చాడు.

"కూర్చోండి ." దర్శకుడు , తన ప్రక్కనున్న ఖాళీ కుర్చీని చూపాడు.

చలనచిత్ర శర్మ కూర్చున్నాడు

"చెప్పండి  ఏం మాట్లాడాలి ?"

"మీ ... బేవర్స్ నాయాలా .... చూసాను పరమ దరిద్రంగా ఉంది."

పి.వి. రాజకృష్ణ నాథ్ శర్మ ఉలిక్కిపడ్డాడు..

సినిమా బాగోలేకపోయినా ..... మొహమాటానికైనా బావుందంటారు. కొందరు......" సినిమా బాలేదు!! అని సూటిగా అనకుండా .... 'ఫలానా సీన్స్ లేకపోతే

బావుండేది. అనో, మీరు బాగానే తీసారు. హిరోయిన్ .... ఈ సినిమాకు మైనస్ పాయింట్ !" అనో ..... అంటూంటారు. అయితే .... ఏ బ్లాక్ బస్టర్ నూ .... జనం దర్శకుడి

మొహం ముందు తిట్టరు.

"సినిమా .... యాభైరోజుల నుండే ఆడుతోంది! బ్లాక్ బస్టర్ తెలుసుగా!"

"సినిమా బ్లాక్ బస్టర్ అయినంతమాత్రన .... అది బావుందని అనలేముగా!"

"అంటే?" చిరాకుగా అడిగాడు దర్శకుడు.

"మీ సినిమాలో ..... ఎనభై శతం సీన్స్ కాపీకొట్టారు . పాటల ట్యూన్స్ కాపీకొట్టారు . పోనీ.... ఆ కాఫీకొట్టడమైనా సరిగ్గా ఉందా.... అంటే అదీలేదు ! ఫైట్స్ లో

సహజత్వం లేదు. డైలాగుల్లో క్లారిటీ లేదు. కొరియోగ్రఫీ నాణ్యత లేదు."

"ఒహో.... తమరు సినీవిమర్శకులా! సినిమా బాగాలేకపోతే ఎలా హిట్టయ్యింది? జనం ఎందుకు చూస్తున్నారు?"

"గుట్కా వ్యాపారం, భారతదేశంలో కోట్లాదిటోర్నవర్ చేస్తోంది. అంతమాత్రన అది మంచిది..... అంటారా ? సారీసారీ .... హిట్ వ్యాపారం అంటారా?"

"నా సినిమాను, గుట్కాతో పోల్చడం, బాలేదు. సినిమా నచ్చలేదు.... అది మీ వ్యక్తిగత అభిప్రాయం! అంతేకదా!! వదిలెయ్యండి." అన్నాడు దర్శకుడు

సింపుల్ గా .

"కాఫీ కొట్టకుండా ..... సినిమాలు తియ్యండి." అన్నాడు చలనచిత్ర శర్మ లేస్తూ.

ఎవడో ఆగంతుకుడు .... ఇలా అన్నపూర్ణ స్టూడియోలోకి వచ్చి...... తనకు క్లాసు పీకుతుండడం దర్శకుడికి ఇరిటేటింగ్ గా ఉంది.

"హమ్! టి. విల పుణ్యమూ అని..... ఈ మధ్య ప్రతీవాడు .... సినిమా ఎలా తీయాలోసలహా ఇచ్చేవాడే !" సీరియస్ గా అన్నాడు దర్శకుడు .

## పార్ట్ - 10

- కండ్లకుంట శరత్ చంద్ర

"కాఫీ కొట్టకండి. క్రియేట్ వ్ గా ఆలోచించకండి అని చెప్తున్నాను! అంతే." అన్నాడు చలనచిత్ర నిలబడే.

"క్రియేట్ .....హ్వా హ్వా హ్వా !! దాని స్పెల్లింగ్ తెలుసా?"

చలనచిత్రశర్మ బలంగా ఊపిరి పీల్చి, వదిలి చెప్పాడు.

"మీ .... సినిమాలో విలన్ ను పరిచయం చేసేటప్పుడు .... ముందే లాంగ్ షాట్ లో అతడి ఇంటిని కట్ చేసి .... ఆ తర్వాత అతడి ఇంటి పరిసరాలను చూపించి .... ఆ తర్వాత విలన్ అనుచరుల

మీదుగా .... కెమెరాను ప్యాను చేస్తూ.... విలన్ ను క్లోజప్ లో కట్ చేస్తే. చేసే 'డీల్' ను చూపిస్తూ ..... డైలాగ్స్ వినిపిస్తూనే .... లాంగ్ షాట్ కట్ చేస్తే.... సీన్ లో .... అద్భుతమైన డ్రమేటైజేషన్ వచ్చేది ." దర్శకుడి దిమ్మతిరిగిపోతుంది.

అదంతా వింటున్న కెమెరామెన్..... ఒక్కసారిగా ఆ దృశ్యాన్ని రెండు రకాలుగా ఊహించుకుని చూసాడు. ఆ వ్యక్తి చెప్పేలా తీస్తే సీన్ నిజంగానే ఎఫెక్ట్ గా ఉంటుందనిపించింది.

"అలాగే .... హీరోయిన్ ఏడ్చే సీన్ లో ... కెమెరాను టాఫ్ ఏంగిల్ లో కట్ చేస్తూ ..... జూమ్ ఇన్ చేస్తే .... ఎఫెక్ట్ పదింతలు ఉండేది."

దర్శకుడు అనాలోచితంగానే ..... లేచినిలబడ్డాడు.

"మొదటిపాటలో ..... హిరో, హీరోయిన్ల వెనక డ్యాన్స్ చేసే వాళ్ళలో..... రెండవవరసలో .... కుడినుండి మూడవ అమ్మాయి..... పాటకు ముందు.... ఐమీన్ ... కంపోజ్ చేసేటప్పుడు ..... ఐమీన్ డ్యాన్స్ కంపోజ్ చేసేటప్పుడు ... ఏడ్చినట్లుంది.... బహుశా ఏదో పర్సనల్ ప్రాబ్లం అయ్యుండొచ్చు. ఏడ్చిఏడ్చి దర్శకుడు, కెమెరామెన్ మొహమొహాలు చూసుకున్నారు.

మరోవిలన్ .... విద్యాశాఖామంత్రి పాత్రదారి .... కారులో వెళుతున్నప్పుడు .... అతని కారు ముందున్న జెండా .... రివర్సు లో ఉంది! ఐమీన్ .... ఆకుపచ్చరంగు పైనా కషాయం రంగు క్రింద .....!!"

"............."

"రెండో ఫైట్ లో ..... మొత్తం ఏడుగురు రౌడీలు వస్తారు. ఫైట్ చేసేటప్పుడు.... ఆరుగురు రౌడీలనే చూపారు."

"........."

"హిరో .... విలన్ తమ్ముణ్ణి కిడ్నాఫ్ చెయ్యడానికి...... వికారాబాద్ వెళుతున్నానని చెప్పి బైక్ మీద వెళ్ళే సీన్ చూపారు. అప్పుడు .... రోడ్డు ప్రక్కన శంషాబాద్ ఆరుకిలోమీటర్లు అనే... మైలురాయి కనిపించింది."

"....."

"ఇవన్నీ టెక్నికల్ మిస్టేక్స్ ఇంకా చాలా ఉన్నాయి !! అవన్నీ ఒక ఎత్తు . ఫైట్స్ లో .... రౌడీలు షాజ్ అయిపోవడం , బులేట్స్ గాలిలో ఆగిపోవడం , రివాల్వర్ లో బుల్లెట్ల సంఖ్య , అవసరం లేకపోయినా .... క్రియేట్ చేసి మరీ లైఫ్ తూలిస్ కిస్ సీన్ పెట్టడం., రోడ్లమీద..... పిట్టల్ని కాల్చినట్లు కాల్చుకుంటున్నా .... పోలీసులు రాకపోవడం ... వీటన్నింటికీ మించి .... హీరోకు డైలాగులు చెప్పడం చేతకాకపోవడం ... సినిమా చూస్తున్నంత సేపూ ... నాకు లెట్రిన్ లో కూర్చుని..... అన్నం తింటున్న ఫీలింగ్ కలిగింది. మొత్తం మీద .... నువూ నీలాంటి డైరెక్టర్లు ..... సినిమాలను భ్రష్టుపట్టిస్తున్నారన్నమాట. నా అంచనాప్రకారం .... సంవత్సరానికి ..... ఒకటో, రెండో సినిమాలు ... హిట్టవుతున్నయనుకుంటా !!"

ఈసారి మాత్రం .....'నువ్వు' అంటూ ఏకవచనంతో సంభోదించాడు.

మాములుగా మాట్లాడేవాడైతే..... దర్శకుడు ఈపాటికి అతన్ని ఘోరంగా తిట్టిఉండేవాడు!

"మి ... మీరు ...ఎవరు సార్?" అడిగాడు కెమెరామెన్ . చలన చిత్ర శర్మ సమాధానం చెప్పలేదు. మౌనంగా వెళ్ళిపోసాగాడు..

అతడు పదిఅడుగులు వెయ్యగానే ....."అసలు గెట్ దగ్గర సెక్యూరిటీ గార్డులను దాటుకుని ఈయన లోపలి ఎలా వచ్చాడో?" అన్నాడు కెమెరా మెన్ దర్శకుడినితో .

చలన చిత్ర శర్మ వెనక్కీ తిరిగి చూసి " అన్నపూర్ణ స్టూడియో గురించి .... మీ కంటే, నాకు బాగా తెలుసు " అనేసి వెళ్ళిపోసాగాడు.

స్టూడియోలో ... ఒక మూలాన .... ఊడుస్తున్న వ్యక్తి .... చలన చిత్ర శర్మను చూసి..... ఆనందంగా కేకపెడుతూ పరుగెత్తు కొచ్చి.... ఆయనను చుట్టేశాడు.

అయన కాళ్ళమీద పది, నమస్కారం పేట్టి..... పైకి లేచాడు.

"సార్.... మీరు .... మీరు .... మీరేనా సార్! ఎన్నేండ్లయ్యింది సార్ మిమ్మల్ని చూసి ఇట్లా అయిపోయినారెంటి సార్! మోహమంత పీక్కుపోయి .... ఇంత సన్నగా అయ్యారెంటిసార్ !" ఆ వ్యక్తి , చలన చిత్ర శర్మను ప్రశ్నలతోనూ .... పలకరింపిలతోను ముంచేస్తున్నాడు.

"నీ పేరు నారాయణ కదూ! అం..... అం..... గుర్తుకొస్తుంది. ఏం నారాయణా ..... నీ కొడుకుఏం చేస్తున్నాడు? ఇంకా .... సినిమా హీరో అవుతా అంటున్నాడా ?"

"లేదు సార్ ఇదే స్టూడియోలో ... వాచ్ మెన్ గా పని చేస్తున్నాడు."

"నీ కూతురు?"

"పెండ్లి అయ్యింది సార్ ! ఏలూరులో ఉంది."

"సరే.... వెళ్ళొస్తాను," అనేసి చలనచిత్ర శర్మ వెళ్ళిపోయాడు.

ఊడ్చేవ్యక్తి ... అతనితో మాట్లాడటం చూసిన దర్శకుడు , కెమెరా మెన్ ... గబగబా అతని దగ్గరికి వచ్చి, "ఎవరామేన్?" అడిగారు.

"అర్రే .... అయన తెలీదా సార్.... అవునులెండి ఎట్లా తెలుస్తుంది..... ఆయనేమీ ... ఈకాలందర్శకుడిలా .... మీడియాముందు కొచ్చి మాట్లాదేవాడే కాదు. పేపరోళ్ళకు ఇంటర్వ్యూలు ఇచ్చేవాడె కాదు. ఇచ్చినా .... తన ఫోటోలు పేపర్లో వేయొద్దని బ్రతిమాలేవాడు . ప్చ్ ! చాలా గొప్పమనిషి . అవసరంలో ఉన్నారని తెలిస్తే..... అవతలివాళ్ళు అడక్కుండానే పైసలిచ్చేవాడు. ప్చ్! అప్పట్లో ..... దబ్బపండులా గుండేవాడు . ఇప్పుడు ..... చీపురుపుల్లల్లా అయ్యాడు. ఏనాడూ ..... ఆడియో క్యాసెట్ల ఫక్షన్లకూ, వందరోజుల ఫంక్షన్లకూ హాజరుయ్యేవాడు కాదు. చాలామంది ఆయనను కలవాలని ..... వచ్చేవాళ్ళు . అయన ..... తానెవరో తెలియనిచ్చేవాడు కాదు . ఒక్కసినిమా .... హిట్టవ్వగానే అటోగ్రాపులు ఇచ్చే హిరోయిన్లను, పేపర్లలో ..... వార పత్రికల్లల్లో తమ ఫోటోలు ప్రింటవ్వాలని పోజులిచ్చే హొరోలను చూసి నవ్వుకుంటూ ..... జనం మధ్యనుంచే వెళ్ళిపోయేవాడు. ఒకసారి ..... ఓ పత్రికాయేన ..... ఈయన ఫోటోను ప్రింట్ చేస్తే ...... ఆ ఆఫీసుకు వెళ్ళి తన్నినంత పని చేసాడు. ఈయనేసార్..... కె.రత్న చంద్ర ."

దర్శకుడు, కెమెరామెన్ ఉలికిపడ్డాడు.

కె...... ర...... తన..... చం......ద్ర!!!

పాతికసినిమాలు డైరెక్టర్ చేసాడు. ఒక్కో సినిమాకూ, మరో సినిమాకూ .... కధ కధనం , పాత్రచిత్రణలలో ...అస్సలు సంబంధం ఉండేదేకాదు. సృజనాత్మకతకు ఒక మంసిహిరూపం

అంటూ ఉంటే .... అది ... అతడే !!! అతడు తీసినా కెమెరా ఎంగిల్స్ .... ఎందరో దర్శకులకు పాఠాలు! అతడు ఎన్నుకునే మ్యాజిక్ ...... ఎవరేగ్రీన్ !!

అతడు ..... గోదావరినదిపై ఒక సినిమా తీస్తే ..... ఆ సినిమా ఆడినంతకాలం.... రాజమండ్రి , భధ్రచలం, పాపికొండలు .... వీటికి ప్రయాణీకులు తాకిడి ఎక్కువయ్యింది.

అతడు .... బ్యాంకురాబడీ మీద సినిమా తీసాడు. సినిమా విడుదలైన పదిరోజులలోనే ...... ఎనిమిది బ్యాంకులు లూటి అయ్యాయి. రాష్ట్రంలోని బ్యాంకులన్నీ .... భధ్రతలను అనూహ్యం గా పెంచాల్సివచ్చింది.

వరకట్నంపై.... అప్పట్లో అతడు తీసిన సోషల్ సెటైర్ ..... ఎన్నో ఇళ్ళల్లో సామాజిక వివిప్లవాన్ని రగిల్చింది.

కరాటేపై అతడు తీసిన సినిమా దెబ్బకు .... వందకుపైగా కరాటే సెంటర్లు..... వారం రోజుల్లో తెరుచుకున్నాయి.

"కనీసం అతడి పేరు ఉచ్చరించే అర్హ్వాత కూడా మనకు లేదు !" మనసులో అనుకున్నాడు దర్శకుడు.

"సార్.... కానీ ... ఈయన గురించి..... ఒక కథ ప్రచారంలో ఉంది. నిజమో .... గాసిప్పో తెలియదు." అన్నాడు కెమెరా మెన్ .

"ఏంటి?"

"ఈయన .... తాను ఇంట్రడ్యూస్ చేసి .... స్టార్ గా మార్చిన ఒక హిరోయిన్ ను ప్రేమించాడనీ .... ఆమె వేరే వ్యక్తిని పెళ్ళి చేసోకవడంతో...... మానసికంగా క్రుంగిపోయి, పిచ్చెక్కిపోయి .... ఎటో వెళ్ళిపోయాడనీ .... ఒక మ్యూజిక్డైరెక్టర్ చెప్పాడు."

"అదే నిజం! ఆ హిరోయిన్ ... సత్యాంజలి. నా సినిమాలో .... హీరోకు తల్లిపాత్ర వేసిందిగా! అప్పుడు ఆమె చెప్పింది ..... నాకు." చెప్పాడు దర్శకుడు.

"మళ్ళీ ..... ఇన్నేళ్ళ తర్వాత ..... ఇలా కనిపించాడెంటి సార్! కొంపదీసి ..... మళ్ళీ సినిమాలు తీస్తాడా?"

"తీస్తే మళ్ళీ పూర్వపు నైపుణ్యంతో తియ్యగలడనే .... అనిపిస్తోంది. ఒకవేళ తీస్తే ..... ఇప్పుడు నెంబర్ వన్ డైరెక్టర్ గా కొనసాగుతున్న సత్యప్రణీత్ ..... వెనక్కి వెళ్ళిపోతాడు."

"అదేంటి సార్..... అందరూ..... మీరే నెంబర్ వన్ అంటున్నారుగా .......! మీరేమో....."

"నా దృష్టిలో ..... సత్యప్రణీత్ నెంబర్ వన్ ! నా ర్యాంకు నాకు తెలీదు. రత్నచంద్ర ..... పిట్టలోనికి దిగితే ..... ప్రేక్షుకుల టెస్టును మార్చగలడు. మేము ఎంతటి కంపుకొట్టే సినిమాలు తీస్తున్నామో ...... ప్రేక్షకులకు అర్థమౌతుంది." నిజాయితీగా చెప్పాడు. దర్శకుడు.

హిరో , విలన్, విలన్ చెల్లెలు..... వీళ్ళున్న స్థలానికి వచ్చారు.

అప్పుడు వినిపించింది..... బుల్లెట్ పేలిన శబ్దం.!!

బుల్లెట్ ..... విలన్ చెల్లెలి పాత్ర నుదుటినుండి దూసుకుపోయింది.

*    *    *    *

కృష్ణ కిరణ్ గజగజ వణుకుతూ..... పరుగులంఘించుకున్నాడు.

"రేయ్..... ఎంత చెప్పినా ..... ఆగవా?" అరూస్తూనే దెయ్యం అతని వెనక రాసాగింది.

చీకట్లు మెత్తగా భూమిని మొట్టుతున్నాయి.

దారునాలన్నేన్నో భూమిపై చూసి చూసి సూర్యుడు ఎరుపెక్కి అస్తమించేశాడు.

కృష్ణకిరణ్ రోడ్డుడిగి చెట్లల్లోనికి పరుగెత్తాడు.

ఎండుటాకులు...... అతని కాళ్ళక్రింద కరకరలాడాయి .

అతడు తూలూతునే .... జారుతూనే ..... పరిగెత్తుతున్నాడు.

ధ..... బాబ్!!!! ఈసారి అతడు జారిపడలేదు. ఎవరో.... తనకు ఎదురుగా దూకారు.

అతడు అకస్మాత్తుగా ఆగిపోయి చూసాడు.

నీలరంగు చీరలో ..... జుట్టు విరబోసుకుని .... గాయాలతో ఒక స్త్రీ!!

ఆమె పెదవులు సన్నగా వణుకుతున్నాయి.

"నువ్వు..... నువ్వెవరు?" అడిగాడు .... భయంగా.

"ఒకదెయ్యం నన్ను తురుముతోంది.' భయంభయంగా అంది.

"ఆ ..... నిన్నూ ..... తరుముతోందా?"

## పార్ట్ - 11

- కండ్లకుంట శరత్ చంద్ర

"అవును!" అంది పైకి లేస్తూ.

వెనక.... దూరంగా .... అడుగుల చప్పుడు!!

అతని వెనుక వినిపిస్తోందీ...... ఆమె వెనకనుండే వినిపిస్తోంది.

అతడు.... ఆమె భుజాలమీదినుండి...... ఆమె వెనక ఇరవై అడుగుల దూరంలో..... ఒక దెయ్యం.

ఆ దెయ్యానికి ..... నోట్లోనుండి రెండు కోరలున్నాయి. కళ్ళునీలరంగులో ఉన్నాయి. మెడనుండి..... పాదాలవరకూ ..... పసుపురంగులో తయారు చేయబడిన ఎక వస్త్రలాంటిది ఉంది.

వెనక్కీ తిరిగి చూసాడు.

పదడుగుల దూరంలో ..... తనను తరుముతున్న దెయ్యం.

వెంటనే ఆమె చెయ్యిపట్టుకుని ..... ఎడమవైపు పరుగెత్తాడు.

ఆమె ఆయాసంతో రొప్పుతోంది.

ఇద్దరూ వేగంగా ..... కాంపౌండ్ వాల్ లా కట్టి వున్న స్థలంలోనికి ప్రవేశించి, వెంటనే గేటువేసేసి.... పరుగుతీసారు.

చుట్టూ ..... మట్టిదిబ్బలు .... అక్కడక్కడా సమాధులు!!

ఇద్దరూ అలసిపోయి ..... ఆగిపోయారు. చుట్టూ ..... వందలాది సమాధులు!!

"హైదరాబాద్ శివార్లలో ఇంత పెద్ద శ్మశానం ఉందా!!" అన్నాడు కృష్ణకిరణ్ వణుకుతున్న కంఠంతో.

"ఇది..... చాలా ఏళ్ళనుండే ఉంది." అందామె, చెమటలు తుడుచుకుంటూ

"అవునూ.... అ దెయ్యం నిన్నెందుకు తరుముతోంది?" అడిగాడు.

"అది.... మా అయన ప్రియురాలు." అంది ఒక సంధిమీద కూర్చుంటూ. అతడూ ఒక సమాధిమీద భయంభయంగా కూర్చుంటూ.... ఆ దెయ్యాలు రావడంలేదుకదా ..... అని అటూ ఇటూ చూస్తూ.... "మీ అయన .... ఆ దెయ్యాన్ని ప్రేమించాడా?" అడిగాడు ఆశ్చర్యంగా.

"లేదు లేదు..... చచ్చిపోయిన దెయ్యాన్ని ఎవరైనా ప్రేమిస్తారా?!" అంది, నవ్వుతూ.

"చచ్చిపోయిన దెయ్యం ఏమిటి! అసలు,..... నీకు తెలుగువాడు నేర్పాడు ? చచ్చిపోతేనే దెయ్యం అవుతుందిగా !" అన్నాడు.

"చావకపోయినా దెయ్యాల్లా తిరిగే మనుషులు ఈ ప్రపంచంలో చాలా మంది ఉన్నారు. ప్రేమించలేదనే అమ్మాయి మీద ఏసిడ్ పోసే..... దెయ్యాలు! ప్రేమించలేదనే అమ్మాయి.... గొంతుకోసే దెయ్యాలు! తాతలు, తండ్రే, .... సంపాదించే అస్థితిలో జల్సాలు చేసే దెయ్యాలు! నేలకు యాభైవేలు సంపాదించే స్టాఫ్ వేర్ ఇంజనీయర్స్ అయ్యుండే .... పెళ్ళాలను శారీరకంగానో, మనసికంగానో హింసించే దెయ్యాలు! గృహహింస చట్టాన్ని దుర్వినియోగం చేసే..... దెయ్యాలు! బంధువులు మెప్పుకోసం తలకుమించిన అప్పులు చేసే.... దెయ్యాలు! పిల్లలను తెగగారాబం చేసి.... చివరికి వాళ్ళు ఏ ఇంటర్ నెట్లోనో .... బూతువైబ్ సైట్లు చూస్తూ మీడియాకు దొరికిపోయాక...... విలపించే దెయ్యాలు! సైన్సు, టెక్నాలజీ తప్ప ఆర్ట్స్ రంగాలేవీ పనికొచ్చే వి కావని తీర్మానించుకునె దెయ్యాలు! మాతోన్మాదంతో .... అమాయకులను బాంబులతో చంపే దెయ్యాలు! టి .ఆర్. . పి రేటింగు పెంచుకోవడం కోసం..... ఒకటి ప్లస్ ఒకటి .... మూడు అనేవరినీ, ఒకటిప్లాస్ పక్టి.... ఆరు అనేవారినీ, ఒకటి ప్లస్ ఒకటి.... తొంభైరెండు అనేవారినీ పిలిచి..... వారి మధ్య 'చర్చ' పేరుతో ..... తలామెండం లేని వాదనను చెయ్యించి .... విషపునవ్వు నవ్వే న్యూస్ ఛానల్ దెయ్యాలు! హ్హా హ్హా హ్హా ..... !! నువ్వు.... నా పదప్రయోగాన్ని తప్పుపడుతున్నావా? చచ్చిపోయిన దెయ్యానికీ, బ్రతికి ఉన్నదేయ్యానికే తేడా ఇదే."

క్రుష్ణకిరణ్  కు దిమ్మ తిరిగిపోయింది. తమాయించుకుంటూనే. "ఇంతకూ ..... మీ అయన ప్రేమించింది ఎవరిని? చచ్చిపోయిన దెయ్యాన్నా...... బ్రతికి ఉన్న దెయ్యాన్నా?" అడిగాడు.

"బ్రతికి ఉన్న దెయ్యాన్నే! ఆ తర్వాత .... నాకు విషయం తెలిసి...... నేను ఆమెను చంపాను. ఇప్పుడు.... చచ్చిపోయి దెయ్యమయ్యింది. " అంది.

"ఓహో..... మరి మీ ఆయనేమయ్యాడు?"

"చచ్చిపోయిన .... ఆమె మా ఆయనను ప్రేమించలేదట! మా అయన మాత్రమె ఆమెను ప్రేమించాడట. ఛ్! ఈ సంగతి నాకు .... ఆమె చచ్చిపోయాక తెల్సింది. ఆమెకు ఆల్రెడీ ఒక ప్రియుడు ఉన్నాడు. ఆ ప్రియుడు..... ఆమెను .... మా అయన చంపాడని తెలివితక్కువగా నమ్మి.... మా ఆయనకు చంపేసాడు." అంది ఏడుస్తూ.

"ఇదేదో...... రక్తచరిత్రటైపులో .... చావు చరిత్ర లాగుంది." మనసులో అనుకున్నాడు కృష్ణకిరణ్.

"మరి..... మీ ఆయనా..... చచ్చిపోయి దెయ్యమవలేదా?" అడిగాడు.

ఆమ్యే సమాధానం చెప్పబోతుంటే .... ఎవరిదో దగ్గు వినిపించింది.

కృష్ణకిరణ్ భయంగా ..... ఆ దగ్గు వినిపించిన వైపు చూసాడు.

ఒక వృద్ధుడు , ఒక ఐదేళ్ళపాపను ఎత్తుకుని..... లాంతరుతో అక్కడికి వచహాడు.

"ఎవరు మీరు?" అడిగాడు వృద్ధుడు , అనుమానం నిండిన కళ్ళతో చూస్తూ.

"దెయ్యాలు మమ్మల్ని తరుముతుంటే .... ఒఅరుగెట్టుకొచ్చాం." అన్నాడు కృష్ణ కిరణ్ .

వృద్ధుడు చిరునవ్వు నవ్వి," మీ ఇద్దరినే చూస్తుంటే..... వ్లాడిమర్ ఎట్రాగన్ గుర్తుకోస్తున్నారు." అన్నాడు.

"వాళ్లెవరు ?" అడిగారు ఇద్దరూ.

"సామ్యూల్ బకెట్ అనీ.... ఒక ఐర్లాండ్ రచయితా ఉన్నాడు. ఆంగ్లంలోనూ, ఫ్రెంచ్ భాషలోనూ ..... రచనలు చేసేవాడు. వెయిటింగ్ ఫార్ గాడేట్..... అని. నాటకం రాశాడు...... 1953 లో. ......"

వృద్ధుడి మాటలకు అడ్డుతగులుతూ , తాతయ్యా..... స్పెల్లింగు .... జీ, వో.డో. వో. టి..... .... కానీ... గాడేట్ అని పలకడం తప్పు. గాడో లేదా అనాలి." అంది

పాప వృద్ధుడు తలూపి "అం.... వెయిటింగ్ ఫార్ గోడో అనే నాటకం రాసాడు. ఆ నాటకంలో ... వ్లాడిమిర్ ఎస్టాగన్ అనే ఇద్దరు అపరిచితులు .... ఒకచోట ..... గోడో అనే వ్యక్తికోసం ఎదురు చూస్తుంటారు . వాళ్ళిద్దరికే గోడో అనేవాడు ఎవరో, ఎలా ఉంటాడో తెలీదు . కానీ పేరు మాత్రం మహాబాగా తెలుసు, వాడికోసం ఎదురు చూస్తూ .... ఒకరినొకరు .... సంబంధం లేని విషయాల గురించి చెబుతూ .... సంభాషిస్తుంటారు. అసలు విషయం వదిలేసి ... ఏవో మాట్లాడుతుంటారు. మీరిద్దరూ .... అలాగే మాట్లాడుకుంటున్నారు!!!

మధ్యలో ..... పోజ్జో. లక్కీ అనే పాత్రలు వచ్చి...... చిత్రవిచిత్రంగా ప్రవర్తిస్తాయి. కానీ.... గోడో మాత్రం రాడు. రెండరోజు ......ఇలాగే తమకు సంబంధం లేని విషయాలు..... మాట్లాడుతుంటారు. మళ్ళీ...... పోజ్జో , లక్కీ వచ్చి ఇంకా విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు. గోడో మాత్రం రాడు. అలా .... ఎదురు చూస్తూనే ఉంటారు. 'గోడో ఈ రోజు రాలేదు. రేపు వస్తానని చెప్పాడు!" అని ఓ కుర్రాడు వచ్చి చెప్పి వేలుతుంటాడు.

కనిపించే అయిదు పాత్రలతో, కనిపించని గోడో పాత్రతో..... సామ్యూల్ బకెట్ చేసిన అబ్సర్డ్ విన్యాసం .... ఆ రోజుల్లో సెన్సేషన్

సామ్యూల్ బకెట్ కు .... సాహిత్యంలో నోబుల్ బహుమతి వచ్చింది. " చెప్పాడు. కృష్ణకిరణ్ , ఆమె మోహాలు చూసుకున్నారు.

"బహుశా..... మీలాంటి పాత్రలను, సంభాషణను..... చాలాచోట్ల చూసి ఉంటాడు." అనేసి నవ్వుతూ .... ఆ వృద్ధుడు వెళ్ళిపోసాగాడు.

"మా అయన చచ్చిపోయి. దెయ్యమయ్యాడు." చాలాసేపటిక్రితం ..... కృష్ణకిరణ్ అడిగిన ప్రశ్నకు, ఆమె సమాధానం చెప్పింది.

కృష్ణకిరణ్ మాట్లాడకుండా ...... వెళ్ళిపోతున్న ఆ వృద్ధుడినే చూస్తున్నాడు.

"ఆ దెయ్యమే ..... నిన్ను తరుముతోంది."

ఆమె చెప్పిన వాక్యం...... పది పర్జానాలు...... నీర్జీవమైన ఆ సమాధులపై గర్జించినట్లయ్యింది!!

"ఏంటీ?!!" కేచుగా అరిచాడు కృష్ణకిరణ్ .

"అవును నువ్వేగా .... మా ఆయనను చంపింది!" అంది ఆమె ఏడుస్తూ .

"అంటే .... అంటే .... రామారావు ..... నీ భర్తా?"

"అవును . నేను చంపినా ..... నీ ప్రియురాలు అర్చన నుండి..... అదే .... ఆ దెయ్యం నుండి నన్ను రక్షించు ప్లీజ్ .....!" అంది.

కృష్ణకిరణ్ కోపంతో పైకి లేస్తూ ...." అంటే.... నా అర్చనను నువ్వు చంపావా? నిన్ను తరిమిన దెయ్యం ... అర్చన ప్రేతాత్మ ?!! నన్ను తరిమే దెయ్యం ..... రామారావు ప్రేతాత్మా మరి .... మరి .... నన్ను తరిమే దెయ్యం ... అడదేయ్యం కాదా?!" అన్నాడు.

"దెయ్యాలకు....... సెక్స్ ఉండదు. సెక్స్ అంటే నా ఉద్దేశ్యం ....... క్రియకాదు.... నామవకాహకం.!"

"........"

"ఐమీన్ .... దెయ్యాలకు స్త్రీలింగం, పులింగం ఉండదు ." అంది.

"నిన్ను చంపేసి.....ఇక్కడే పాతిపెడతానే .... నా అర్చనను చంపుటావా ....." అంటూ ఆమె దగ్గరికి వచ్చాడు.

ఆమె అతణ్ణి పట్టించుకోకుండా చెప్పింది. "ఈ.... స్త్రీలింగ , పులింగ ..... ప్రాబ్లం రావద్దనే ..... నేను చక్కగా చీరకట్టుకున్నాను."

అతడు ఆగిపోయాడు. ఆమె ఏమన్నదో అర్దయ్యేసరికి ..... అతనికి చెమటలు పట్టాయి.

"చచ్చిపోయి దెయ్యాన్ని అయిన నన్ను.... వదలకుండా వెంటాడుతోంది..... నీ అర్చన ప్రేతాత్మ!" ఆమె లేచినిలబడింది.

అతడు నాలుగు అడుగులు వెనక్కీ వేసాడు.

"నున్ను ..... నిన్నెవరు చంపారు?" అడిగాడు అనుకోకుండానే .

"నన్నేవరూ చంపలేదు. మొగుడు చచ్చిపోయాడనే ఆవేశంలో ..... పురుగులమందు తాగాను."

"మందు తాగి చ.... చ... ని... పోయావా!" అడుగుతూనే ఎటువైపు పారిపోవాలో .... చూసాడు .

"నేను తాగిన పురుగులమందు వల్ల చావలేదు. ఆ మందు ఎక్స్ ఫైర్ అయ్యింది. అయితే .... కాస్త కడుపునొప్పిలా వచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే..... ఏవో తెల్లరంగు మందు బిళ్ళలు ఇచ్చారు. అయితే.... ఆ మందుబిళ్ళలు .... ఎక్స్ ఫైర్ అయిపోయిన తేదీవట ! ఈసారి .... చచ్చాను !" అంది అతని వైపు అడుగులు వేస్తూ.

కృష్ణకిరణ్ పరుగెత్తాడు.!! పావుగంట తర్వాత .... ఆ వృద్దుడిని , పాపను కలిసాడు.

సార్ .... సార్ .... అది దెయ్యం ....." అన్నాడు కృష్ణ కిరణ్ ఆయాసంతో

"తెలుసు" క్లుప్తంగా అన్నాడు వృద్దుడు.

"తే..... తెలు.... సా!!"

"మనుషులకు .... తను ప్రక్కనున్నది దెయ్యం అని తెలియకపోవచ్చు గానీ ..... దెయ్యాలకు, తమ ప్రక్కనున్నది మనిషో, దేయ్యమో..... ఆ మాత్రం తెలియదా!!" నవ్వుతూ ఒక సంధి బండను ప్రక్కకు జరిపి .... అందులో పాపను పడుకోబెట్టి, సమాధి బండను మూసేసి .... మరో సమాధిబండను జరిపి, అందులో తక్కను పడుకుని .... బండను కప్పుకున్నాడు. కృష్ణకిరణ్ కు ఒకేసారి అన్ని దెయ్యాలను చూసేసరికి ..... వొళ్ళు జ్వరంతో వేడెక్కింది. వృద్దుడు బండను కాస్త తొలగించి, తల బయటకి పేట్టి, "వీలయితే .... వచ్చేసారి..... ఒక టేప్ రికార్డురు .... కొన్ని పాటలు క్యాసెట్లు పట్రా ! నా మనుమరాలు .... పాటలు వింటేగానీ నిద్రపోదు. ఆఫ్ కోర్స్ .... నువ్వు బ్రతికి బట్టకడితేనే ....!" అనేసి మళ్ళీ బండను కప్పెసుకున్నాడు.

వెనక .... అయిదడుగుల దూరంలో .... ఆ స్త్రీ!

ముందర ..... పదడుగుల దూరంలో ..... తనను తరిమే దెయ్యం!!

ఎడమ ప్రక్కన .... పాడుబడిన బావి!

కుడి ప్రక్కన ..... తాత మనువరాళ్ళ సమాధులను అనుకుని వున్న .... పదడుగుల కాంపౌండ్ వాల్.

అంతగోడ తాను.... ఇంత దగ్గరి నుండి దూకాలేడు. కనీసం...... పరుగెత్తుకొచ్చినా దూకే అవకాశం ఉంది.

బావిలోనికి దూకితెనో?!!

దెయ్యాలు బావిలోనికి రాగలవా?! వ్యర్ధమైన ఆలోచనా.

"కానీ..... డైరెక్టర్ గా దెయ్యాలకు పట్టుబడి .... అవి తనను చీల్చేబదులు...... బావిలోనికి దూకి.... నీళ్ళలోమునిగిచావడం మంచిది. నీళ్ళు లేకపోతే ..... కనీసం ఏం బండరాయికైనా తలతగిలి .... చటుక్కున ప్రాణం పోవడం మంచిది.

అవును .... అదే ఉత్తమమైన ఆలోచన . దెయ్యాలకు మాత్రం..... చస్తే దొరకకూడదు ఛ.... ఇక చచ్చినాక దొరికేదేమిటి!!

అతడు ఇలా ఆలోచిస్తూనే ..... బావి వైపు చూసాడు.

"అమ్మాయో ..... వా... మ్...మ్మయ్య....ి!" ఎవరో బావిలో నుండి పాకుతూ బయటకి వచ్చారు.

ఆ..... వచ్చిన వ్యక్తికీ ..... ఒకే కన్ను ఉంది అదీ..... నుదుటమధ్యలో .

హ్వా హ్వా హ్వా ..... హ్వే హ్వే హ్వే .....!!" అతడు వికృతంగా నవ్వాడు .

*   *   *   *

"ఏదీ .... యజ్ఞోపవీతము ..... అను ."

"యజ్ఞోపవీ్వ ..... తమ్ము ...." అన్నాడు కుర్రాడు ఏడుస్తూ.

"జ్ఞో.... గ్నోకాదు ..... జ్ఞ .... అను."

"గ్న్య.... గ్న్య...." అన్నాడు కుర్రాడు.

## పార్ట్ - 12

తెలుగు బాషభిమాని ..... తాను అపహరించిన .... రామకృష్ణ కొడుకు సాకేత్ వంక జాలిగా చూసి, ఒక పొట్లం అందించాడు.

వెంకటేశ్వరస్వామి కోవెలలో తెచ్చిన ప్రసాదం .... పులిహోర అది.

కుర్రాడు గబగబా .... ఆ ప్రసాదాన్ని తినేసాడు.

"అ కాగితం మీద .... వార్తలున్నాయిగా .... చదువు ." అన్నాడు.

కుర్రాడు .... నూనె అంటిన ఆ కాగితాన్ని మోహం ముందు పెట్టుకుని , చదవసాగాడు.

"చిలక .... లగూడపో..... లీస్ స్టే.... షన్.... దగ్గ .... రబీ ... టేక వి.... దయా రది.... మెడ .... లోగోలుసు ... కాజే ... షారు. ఆమె తల్ల డిల్లీపోయింది. నాలుగుతు .... లాలగోలుసు....."

"ఛస్! ఆపు.... వెనకటికి నీలాంటివాడే...... ఎవడో..... రాముని తోక .... పివరుండినట్లనియె అని చదివాడట . చిలక, లగూడపో, రబీ, లోగోలుసు. ఆమె తల డిల్లీపోయింది.... లాల గొలుసు .... ఏంటిదంతా ... ఆ (....! చిలకల గూడ పోలీస్ స్టేషన్ దగ్గర. బీటెక్ విద్యార్థి మెడలో గొలుసు కాజేశారు. ఆమె తల్లడిల్లిపోయింది. నాలుగు తులాలగోలుసు ..... ఇదీ చదివే విధానం! ఎక్కడ

కామాలు పెట్టాలో, ఫుల్ స్టాఫ్ లు పెట్టాలో ... ఇంగ్లిషు లో మాత్రం తెలుసు. ఎక్కడ ఆపాలో, ఎక్కడ కొనసాగించాలో.... తెలుగులో మాత్రం తెలీదు. నిన్ను కాదురా .... నీ అయ్యనూ .... నీ అమ్మనూ తన్నాలి . వాళ్ళనే కాదు. తెలుగులో పుట్టి .... తెలుగుబాష సరిగా నేర్చుకునే అవకాశం ఇవ్వకుండా .... తమ పిల్లలను ... ఆసుపత్రినుండే తీసుకెళ్ళి .... తిక్కకేజేయో .... పిచ్చికేజియో .... ఏదో కేజిలో తోస్తారు. పిల్లలు .... నీలాగే .... బయటకోస్తారు." కోపంగా అన్నాడు.

"అంకుల్ ..... నేను...."

"అంకుల్ అంటే...... పెంకు లేచిపోతోంది."

"మరి ఏమనాలి?"

"తెలుగుబాషాభిమాని.... అను."

కుర్రాడికి నాలుక తిరగలేదు ." తెలు.... బాష .... భీమా .... ని! తెలు బాష..... భీమాని."

"వొరేయ్ ..... వొరేయ్ .... తెలుగు భాషకు అసలే తెగులు పట్టిందంటే ..... నువ్వు తేళ్ళూజెర్రులూ పాకిస్తున్నావ్ రా . తెలుగు భాషాభిమాని అనే పదాన్ని ..... ఒక విషపు జుంతువు, ఒక ముస్లీం పేరు, జీవితభీమా .... ఇవన్నీ పట్టుకొచ్చి హత్య చేసావ్ " అన్నాడు.

"సరే ... ఏమీ అనను. ఐకాన్ట్ రీడ్ .... తెలుగు.... ఫేక్లీబ్లీ ....!! బట్..... ఐకేన్ రైట్ ." అన్నాడు. కుర్రాడు.

ఇంగ్లీష్ లో మాట్లాడినందుకు ..... వాణ్ణి లాగిపెట్టి కొట్టి ......" సరే .... రాయి ....." అన్నాడు.

వాడు చెంపరుద్దుకుంటూ, తన బ్యాగ్ లో నుండి. పెన్నూ. నోట్ బుక్ తీసాడు.

వృక్షసంపద .... ఎంతో విలువైనదో మహవృక్షాలే.... మానవజాతికి రక్షణ. అసలు.... వృక్షాలు లేని ఇల్లె .... ఇల్లు కాదు. వక్షాలను పెంచడం అంటే.... ఎందరికో అమృతాన్ని పంచడం తెలుసా ..వక్షాలు ... వాటి లాభాలపై ... నా కూతురూ .... పరిశోధన చేస్తోంది. నా .... భార్యకూ వృక్షాలు పెంచడం అంటే ఏనుగేక్కినంత ఇష్టం. మానవ జాతికి నిస్వార్ధంగా ... సేవ చేసే వృక్షలంటే నాకు ఎంతో ... ప్రీతి!"

తెలుగు భాషాభిమాని .... నేలమీద పడి గిలగిలా తన్నుకోసాగాడు. తర్వాత లేచి  కూర్చున్నాడు.

"అంకు .... సారీ ... తెలు.... బాష.... భీమాని .... మీ బ్యేక్ సైడ్ ... టూ మెంబర్స్ ఉన్నారు." అన్నాడు.

తెలుగుబాషాభిమాని జుట్టు పీక్కుంటూ వెనక్కీ తిరిగి చూసాడు.

వెనక ... సుబ్బన్న, ఏసుపాదం నిలబడి ఉన్నారు.

వాళ్ళను చూసి, తెలుగుభాషాభిమాని .... ఉలిక్కిపడ్డాడు.

ఇద్దరూ అతణ్ణి వోడిసి పట్టుకున్నారు.

ఆ తరవాత.... సుబ్బన్న తన జేబులో నుండి సెల్ ఫోన్ తీసుకుని , ఫోన్ చేసాడు.

"హలో.... జ్ఞానచంద్రను మాట్లాడుతున్నాను."

"సార్..... తెలుగు భాషాభిమానిదొరికాడు."

"వా.... వ్! గుడ్.... గుడ్!! వెంటనే తీసుకొచ్చేయ్యండి?! అవతల ఫోన్ కట్ అయ్యింది.

అయితే .... ఒక్కసారిగా తెలుగుబాషాభిమాని రెచ్చిపోయాడు.

బలంగా మోకాలితో ... ఏసుపాదం డొక్కలో తన్నాడు.

అమ్ మ్ ... మ్మా!" ఏసుపాదం బాధతో మూలిగాడు.

మరో తన్ను అక్కడే తన్నాడు.

ఏసుపాదం అతణ్ణి వదిలేసాడు.

సుబ్బన్న అతడి చేతులు రెండూ కలిపి.... కట్టేయబోయాడు .

తెలుగుబాషాభిమాని .... తన దంతాలతో సుబ్బన్న భుజాన్ని కొరికి...... వెనుదిరిగి పారేపోతూ కుర్రాడు కూర్చున్న ప్రదేశాన్ని చూసాడు.

అక్కడ...... కుర్రాడి బేగ్ మాత్రం ఉంది . కుర్రాడు లేడు!!!

తెలుగుభాషాభిమాని వేగంగా పరుగుతీశాడు

సుబ్బన్న ఏసుపాదం అతని వెంటబడ్డారు.

*   *   *   *

ఎవరెస్టు, టి.వి. సెక్యూరిటీ గార్డుతో ..... ఆ సెక్యూరిటీ గార్డు ఇంటికి వచ్చాడు.

"ఈమె నా భార్య సార్ " చెప్పాడు.

సెక్యూరిటీ గార్డు భార్య నమస్కారం పెట్టింది. ఎవరెస్టు రెడ్డి ప్రతినమస్కారం చేసాడు.

"ఈయన మా సార్ ... ఎవరెస్టు రెడ్డిగారు" పరిచయం చేసాడు భార్యకు.

"ఓహ్ మీరు చాలాసార్లు దారితప్పి ప్రవర్తిస్తుంటే ... మిమ్మల్ని సరైనదారిలో పెట్టిన మాష్టారు

"ఓహో .... మీరు చాలాసార్లు దారితప్పి ప్రవర్తిస్తుంటే .... మిమ్మల్ని సరైనదారిలో పెట్టిన మాష్టారు .... అని చెబుతుండేవారు. వీరేనా !!"అంది.

సెక్యూరిటీగార్డు తలూపాడు .

ఎవరెస్టు రెడ్డి ఒకసారి ఇల్లంతా పరిశీలించి చూసాడు.

ఇంట్లో .... చిన్న పోర్టబుల్ టి.వి. నవారు మంచం, నాలుగు ప్లాస్టిక్ కుర్చీలు, గోడకు ఏదో దినపత్రిక తాలూకు క్యాలెండర్, వెంకటేశ్వరావు స్వామి ఫోటో, పాతకాలపు , గడియారం కొక్కేనికి రెండు చొక్కాలు, ఒక ప్యాంటు ....! ఇల్లు చాలా సాదాసీదాగా ఉంది.

ఎవరెస్టు రెడ్డి .... సెక్యూరిటీ గార్డును, అతని భార్యను మార్చి మార్చి చూసాడు.

సెక్యూరిటీ గార్డు మొహంలో ప్రశాంతత అతని భార్య మొహంలో .... స్వచ్ఛత.

"కూర్చోండి మాష్టారూ ...."

ఎవరెస్టు రెడ్డి కూర్చున్నాడు.

సెక్యూరిటీగార్డు భార్య, చెంబుతో మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది.

"ఒకరోజు ... బడిలో .... నేను ఓ కుర్రాడి కంపాస్ బాక్సులో నుండి... పదిరూపాయలు దొంగలించాను. మాష్టారు .... చాలా సులువుగా .... నేనే దొంగనని ఓ చిన్నకిటుకు వాడి కనిపెట్టేసారు. కనిపెట్టాక ..... నన్ను మందలించలేదు. ఆ కుర్రాడి పదిరూపాయలు .... మాష్టారే ఇచ్చారతనికి . ఆ తర్వాత .... సాయంత్రం ఇంటికి వెళ్ళేటప్పుడు , నన్ను తనతో పాటూ మార్కెట్ కు తీసుకెళ్ళి .... నాకు సాయంత్రం ఇంటికి వెళ్ళేటప్పుడు , నన్ను తనతో పాటూ మార్కెట్ కు తీసుకెళ్ళి .... నాకు చాక్లెట్లు , బిస్కెట్లు , బఠాణీలు కూల్ డ్రింగ్ .... ఇవన్నీ కొనిపెట్టి .... నేను దొంగలించిన పడిరూపాయలను .... గుడిదగ్గరుండే ఓ వృద్ధిభిక్షకుడికి దానం చెయ్యించారు." భార్యాకు చెప్పాడు. ఎవరెస్టు రెడ్డి చిరునవ్వు నవ్వుతూ నీళ్ళుతాగాడు .

ఇంకోసారి ... నేను చెయ్యని తప్పుకు .... హిందీమాష్టారు ... నన్ను కొడితే ... విషయం తెల్సుకున్న ఈ మాష్టారు హిందీసారూతో గొడవపడ్డారు."

ఎవరెస్టు రెడ్డి మంచినీళ్ళ చెంబును ... ఆమెకు అందించాడు.

"ఎంతవరకు చదువుకున్నావ్ ?" అడుగాడు ఎవరెస్టు రెడ్డి , సెక్యూరిటీగార్డును.

ఆ తర్వాత , కెమెరామెన్ మాట్లాడాడు.

"ఆయనను కసులుకోవడం ... నిజంగా నా అదృష్టం . అయన ఘూట్ చేసారంటే నేను నమ్మను." ఆ తర్వాత , ఆ నాటి తల్లి మాట్లాడింది.

"నా కూతురు ఎవరికీ ద్రిహం చెయ్యలేదు. నా కూతురును ఎందుకు చంపారు ?" ఏడుస్తూ..... అడుగుతుంది.

ఆ తర్వాత ... టి.వి లో కె. రత్నచంద్ర దర్శకత్వం వహించిన సినిమాలలోని సీన్స్ చూపిస్తున్నారు.

మరో ఛానల్ మార్చి చూసారు. అందులో ..... ఏసిపి నరేంద్ర మాట్లాడుతున్నాడు.

"ఇన్వెస్టిగేషన్ ప్రారంభమయ్యింది. ఈ హత్య ఎవరు చేసారో . ఊహాగణాలు వద్దు." ప్రతి న్యూస్ ఛానల్ లోనూ ఇదే అంశం .

"ఇన్ని న్యూస్ ఛానళ్ళున్నాయా ... చెబుతూనే ఆశ్చర్యపోయాడు శిష్యుడు.

"అసలు.... మాష్టారు టి.వి. చూడడం లేదా?" మనసులో అనుకున్నాడు.

ఎవరెస్టు రెడ్డి .... టి.వి.లో చూపిస్తున్న వార్తను చూసి.... కోపంతో పిడికిలి బిగించి టివి.ని ఒక్క గుద్దు గుద్దాడు.

టి.వి.....భళ్ళున పగిలి ముక్కలయ్యింది!!

* * * *

విస్కీని గ్లాసులో పోసి, గ్లాసులో పాలు మిక్స్ చేసుకుని .... ఓఅక ఐస్ క్యూబ్ వేసి.... ఆ గ్లాసును బుగ్గకు ఆనించుకుని .... ఆ చల్లనదాన్ని ఆస్వాదిస్తూ...... ఆ విస్కీవాసనను పీలుస్తూ ... రెండు గుక్కలు తాగాడు షరీఫ్.

"రేయ్! ఎవరిని చంపడానికి వెళ్ళావ్ .... ఎవరిని చంపావ్ బే." అన్నాడు షరీఫ్ కోపంగా.

"అన్నా .... నేను గురి సరిగ్గానే చూసుకున్నాను. కానీ... నేను తుపాకే పీల్చేటైమ్ కు ... నన్ను ఏదో ... బా... గా ... కుట్టింది. అందుకే .... గురి కాస్త మిస్సయ్యింది ." చెప్పాడు యశ్వంత్.

"కా.... స్త... ! మ్... కా... స్త మిస్సయ్యిందా?! ఏం కుట్టింది ?" అడిగాడు షరీఫ్.

గోడదూకి పారిపోతూ ..... చూసుకున్నాను అన్నా! గండుచీమ కుట్టింది."

"గం...డు చీమ ! మ్ ... గండు చీమా!" అన్నాడు వెటకారంగా .

"కుట్టకూడని చోట కుట్టిందన్నా!" సంజాయిషీ చెప్పాడు యశ్వంత్ .

"ప్చ్! పార్టీ .... ఆల్రెడీ సగం డబ్బు ఇచ్చేసింది బే. చంపాల్సినోణ్ణి చంపకుండా..... ఎవత్తినో చంపి..... ఇప్పుడు గండు చీమ అంటూ కథలు చెప్తావెం బే!"

"నా లైఫ్ లో.... ఇలా జరగడం ఫస్ట్ టైమ్ అన్నా!" అన్నాడు యశ్వంత్ .

"రేయ్.... ప్రతివృత్తిలో వాళ్ళూ తప్పులు చేస్తారు. కానీ... మనం తప్పు చెయ్యకూడదు. చూసావు కదరా.... ఒక ప్రాణమే పోయింది. సరే..... ఇంతకూ వాణ్ణి ఎప్పుడు చంపుతావుబే!"

"చంపుతునన్నా! రేపో.... ఎల్లుండో ... మళ్ళీ మాటేస్తా !" అన్నాడు యశ్వంత్.

"జాగ్రత్త!"

"జాగ్రత్తగానే చంపుతానన్నా!"

"నేను చెప్తోంది.... వొళ్ళు దగ్గర పెట్టుకుని పనిచెయ్యమని!"

యశ్వంత్ మళ్ళీ తలూపి వెళ్ళిపోయాడు.

యశ్వంత్ వెళ్ళిపోయినా ఐదునిముషాల తర్వాత .... లోపలనుండి.... హాల్లోనికి వచహాడు..... ప్రస్తుతం పి.వి.రాజక్రుష నాథ్ వర్మ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న అభిజిత్.

"ఏంటి..... మీ వాణ్ణి బాగా భయపెట్టినట్లున్నారు?" అడిగాడు అభిజిత్.

"ఊం! లేకపోతె.... చంపాల్సిన వాణ్ణి చంపకుండా ..... మా సినిమాలో నటించే .... నటిని చంపుతాడా?! వాణ్ణి..... ఎంతకష్టపడి బయటకి తీసుకొచ్చానో తెలుసా!" అన్నాడు షరీఫ్

"అది సరే ... సుబ్రహ్మణ్యం గాడు..... అని అన్నారు. ఎవడు వాడు?" అన్నాడు షరీఫ్.

"సుబ్రహ్మణ్యం అంటూ ఎవడూ లేడు. మీరు చంపమన్నారని చెప్పకూడదు కదా! అందుకే......

రియల్ స్టేట్ గొడవలో సుబ్రహ్మణ్యం అనేవాడు ..... చంపమన్నాడని చెప్పాను.... మా యశ్వంత్ గాడికి ." అన్నాడు షరీఫ్.

అభిజిత్ ..... టేబుల్ మీదున్న మార్జువానా పొడిని.... సిగరెట్ లో దూర్చి రెండుదమ్ములు లాగాడు.

"అసలు.... అతణ్ణి చంపితే..... మీ సినిమా ఆగిపోదా సార్?" అడిగాడు షరీఫ్.

అభిజిత్ మరో రెండు దమ్ములు లాగి. "ఆగదు . కొన్నిరోజులు వాయిదా పడుతుంది. అంతే!!

ప్రో.... డ్యూ....స్.....స్....స....ర్.....ఊ....రు...కో...డు....గా! వే....రే....వా......ళ్ ళ్ ళ్ ళ ను పెడతా ....డ్ ....వా.....డి....ప్లే.....స్.స్.....లో." అన్నాడు కూడబలుక్కుంటూ.

హమ్! ఒకప్పుడు హీరోలు ఎలా ఉండేవాళ్ళు ......ఇపుఉడు ఎలా ఉంటున్నారు. మాదకద్రవ్యాలు ... గొడవలు ..... హత్యలు ....' మనసులో అనుకున్నాడు షరీఫ్ . కానీ బయటకి అనలేదు. ఎవడు ఎటు.... పోయినా... షరీఫ్ కు అనవసరం అతనికి కావాల్సింది ... డబ్బు! అంతే!!

* * * *

చికెన్ ఫేస్టివల్!!

నెక్లెస్ రోడ్డు ప్రాంతంలో ఏర్పాటు చేసిన.... చికెన్ ఫెస్టివల్ కు.... భాగ్యనగారావాసులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు.

సమయం ..... రాత్రి తొమ్మిదయ్యింది.

ఎంట్రీ 'ఫీ' ..... ఇరవైరూపాయలు ! 'ఫీ' తీసుకుని .... అందరూ లైన్ లో నిలబడుతున్నారు

**పార్ట్ - 13**

రామశాస్త్రీ . శేషు , కిరణ్ , రవి .... వీరిని కిడ్నాఫ్ చేసి తీసుకెళ్ళి హింసించినప్పుడు .... వాళ్ళ జేబుల్లోని డబ్బంతా తీసుకున్నాడు ధర్మావ్యాదుడు.

ఆ డబ్బులో నుండి.... ఇరవై రూపాయలు పేట్టి టికెట్ కొని.... లోపలి నడిచాడు. అతని భుజానికి ఒక సంచీ వ్రేలాడుతోంది.

లోపల .... ఎగ్జిబిషన్ లోలా గుడారాలు ఉన్నాయి.

రకరకాల హొటల్ వాళ్ళు, కేటరింగ్ వాళ్ళు ఏర్పాటు చేసిన గుడారాలు అవిఏదైనా గుడారంలోనికి వెళ్ళి... తమకు కావాల్సిన చికెన్ ఐటమ్ ను రుచి చూసి .... బిల్ చెల్లించాలి.

ధర్మవ్యాదుడు..... ఒక భారీ గుదారంలోనికి నడిచాడు.

జింజర్ చికెన్, చికెన్ ప్రై, చిల్లీ చికెన్, చికెన్ సిక్స్ టీ ఫైవ్, చికెన్ మంచూరియా , చికెన్ పులుడు. చికెన్ అరేబియా, చికెన్ పాస్తా, చికెన్ కూబ్స్..... ఇలా రకరకాల ఐటమ్స్ ఉన్నాయి.

ఒక్కొక్కరికీ .... ఆ ఐటమ్స్ చూసి నోరు ఊరుతొంది.

ఎగబడి తింటున్నారు.

"ఏమండీ..... గొంగు చికెన్ లేదూ?" అడుగుతోంది ఒకావిడ భర్తను.

"ఇక్కడ లేనట్లుంది. వేరే గుడారంలో ఉండొచ్చు." అంటున్నాడు భర్త లెగ్ పీస్ తింటూ,

"చికెన్ తో హల్వా .... ఇవేవే లేవా?"

షాపువాడికి కడుపులో తిప్పింది.

"లేవు సార్!" అన్నాడు వాంతిని ఆపుకోవడానికి ప్రయత్నిస్తూ.....

ధర్మవ్యాదుడు గోదారంలో తిరుగుతూ .... తన సంచీలో ఉన్న డబ్బా తీసి తనను ఎవరు గమనించడం లేదుకదా .... అని నిర్ధారించుకుంటూ .... ఆ సంచీని అటూ ఇటూ కదుపుతూ..... మెల్లగా డబ్బాలో ఉన్న ద్రవాన్ని తీసి.... చికెన్ మీద..... అక్కడక్కడా పూసాడు.

ఆ తర్వాత గబగబా వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళిపోయినా నిముషం తర్వాత......

"యా...క్...థూ ....!" అని నలుగురు ఉమ్మేసారు.

"ఏమయ్యింది?" ఓ పాతికమంది దాకా జనం పోగయ్యారు.

"చికెన్ ఐటమ్స్ లో.... బెల్లంపానకం కలపి వండారు థూ.....!" జనం ... ఆ షాపులో నుండి అయ్యారు. అమ్మేవాడు నెత్తినోరు కొట్టుకుని మొత్తుకున్నా ఎవ్వరూ వినలేదు.

షాపువాడికి ......'చికెన్ స్వీట్!" లేదా!!" అని అడిగిన వ్యక్తి మీద అనుమానం వచ్చింది. అప్పటికే ధర్మావ్యాదుడు మరో నాలుగు గుడారాలలో.... చికెన్ ఐటమ్స్ మీద .... బెల్లంపానకం పోసాడు.

అరగంటలో గొడవ చెలరేగింది. జనం..... గుడారాలు పీకి ... అమ్మేవాళ్ళను బడసాగారు.

అప్పటికే ..... ధర్మవ్యాదుడు .... బయటకి వెళ్ళిపోయాడు.

హొటల్ లో మనం భిజనం చేస్తున్నప్పుడు .... ఒకటీ రెండు టేబుల్స్ దగ్గర కస్టమర్స్ .... వాంతి చేసుకుంటే ..... మనం ఆ హొటల్ లోని పుడ్డును అనుమనైస్తాం. వెంటనే లేచి వెళ్ళిపోతాం . ధర్మవ్యాదుడు.... ఇక్కడ సరిగ్గా ఇదే టెక్నిక్ వాడాడు.

"లోపల జరిగింది? మా అభిప్రాయం ఏమిటి?" అడిగింది.

"అరే.... ఎంతకష్టపడి .... ఎంతోదూరం నుండి.... చికెన్ ఫెస్టివల్ కోసం వస్తే.... ఇక్కడంతా ... తియ్యని చికెన్ సర్వ చేస్తున్నారు. మేము మెచ్చింది. స్పైస్ చికెన్ తినడానికి స్వీట్లు ఫెస్టి వల్ కు కాదు." అనేసి గబగబా వెళ్ళిపోయాడు.

ఏంకర్ . మరోకడి నోటికి మైకును అందించింది.

"ఏ.....క్చు....వ.....ల్లీ! ఏ....క్చు....వ....ల్లీ..... నేను.... ఈ.... చి... కే...న్... ఫే.....స్టి....వ.....ల్....కోసం....ఏ...క్చువ్....ల్లీ....ఎంతో....ఎంతెంతో....ఆశతో వచ్చాను కా....నీ....ఫ్ట్....లోప...ల...." అతడు టి. వి.లో వీలైనంత ఎక్కువ సేపు కన్నాపడోచ్చని .... ఒక్కొక్క అక్షరాన్ని వొత్తిపలుకుతూ , సాగదీసి చెబుతున్నాడు.

యాంకర్ అది గమనించి. వెంటనే మైకును తన నోటిముందు పెట్టుకుని ....."పాపం బాధతో .... ఈయన సరిగ్గా మాట్లాడలేకపోతున్నాడు." అనేసి ... మరో వ్యక్తి , ఆమెకు అడ్డంగా వచ్చి, "నా అభిప్రాయం పూర్తిగా చెప్పలేదు." అన్నాడు కోపంతో.

"మీ బోడి అభిప్రాయం అక్కర్లేదు వెళ్ళండి. " ఏంకర్.

"అదేంటి ! సాటి హైదరాబాదు వాసి కష్టాన్ని .... మీరు తెల్సుకుని , విని .... టి. వి. లో ప్రసారం చెయ్యాలి గానీ .... ఇలా మధ్యలో మైకు లాగేస్తారా." అన్నాడు.

ఏయ్ ... ఎక్కువగా వాగితే .... నీ జీవిత చరిత్ర తవ్వి.... నీ వెధవపనులన్నీ ప్రసారం చేస్తాం. ఏం కష్టం వచ్చింది నీకు? నీ మెళ్ళో గొలుసు తెంపుకుపోయాడా ఏ దొంగనైనా? నీకేమైనా ఎయిడ్స్ వచ్చిందా ? నీ ఇంట్లో పాము దూరిందా?ఏం కష్టం ?!అం(- - !! నోర్మూసుకుని పో. అని మెల్లగా అతనికి మాత్రమె వినపడేలా అని, మరో వ్యక్తి నోటిముందు మైకును ఉంచి,

"మీ అభిప్రాయం ?" అంది.

"చికెన్ తియ్యగా ఉంది. అయితే.... దీనికి కారణం .... పాపం ... అమ్మే వాళ్ళుకాదు."

"మరి? ఎవరైనా ఈ పోగ్రాం ను ఫ్లాష్ చెయ్యాలని ..... ఏ చక్కరనీళ్ళో..... కలుపుంటారంటారా ?"

"కాదు. ఇది ఒకరకమైన .... ఫ్లూ! అంటే.... కోళ్ళజ్వరం , ఒకరకమైన వైరస్ వల్ల ... కోళ్ళు చనిపోతుంటాయి. ఆ చికెన్ తియ్యగా ఉంటుంది. అలాంటి చికెన్ ను తింటే చాలా ప్రమాదం . నడుమునొప్పులు, కాళ్ళనొప్పులు, కీళ్ళనొప్పులు, కంటివ్యాధులు , ఊబకాయ తలవెంట్రుకలు ఊడిపోవడం , శృంగారసమస్యలు , స్త్రీలకైతే .... బహిష్టు సమయంలో విపరీతమైన నొప్పిరావడం .... లేదా బహిష్టు ఆలస్యంగా గానీ, తొందరగా గానీ రావడం...... మొలల వ్యాధి రావడం . చర్మం ఎండబారిపోవడం , మైగ్రేయిన్ ... ఇలాంటి ఆరోగ్యసమస్యలలో .... ఏదో ఒక సమస్యకానీ.... రెండు మూడు సమస్యలు గానీ రావొచ్చు. సో..... ఈ చికెన్ కు దూరంగా ఉండండి. ఎందుకంటే .... ఈ కోళ్ళవైరస్ చాలా ప్రమాదకరమైనది. ఈపాటికే.... రాష్ట్రంలోని కోళ్ళలో చాలాభాగం .... ఈ వైరస్ బారిన పడిఉండొచ్చు." వివరంగా చెప్పాడు.

"ఇంత చక్కగా చెప్పారు . మీరెవరు?"

"కోళ్ళపై రీసెర్చ్ చేసిన.... శాస్త్రవేత్తను." చెప్పేసి అతడు గబగబా వెళ్ళిపోయాడు. అతడే..... ధర్మావ్యాధుడు , చికెన్ లో .... బెల్లం పానకం కలిపింది అతడేనని..... ఏంకర్ ఊహకు అందని విషయం .

"చికెన్ తింటే.... ప్రమాదమని ..... శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కాదు కాదు .... నొక్కి నొక్కి వక్కాణిస్తున్నారు, తస్మాత్ జాగ్రత్త!!" అని తన అమూల్యమైన అభిప్రాయాన్ని ..... ప్రేక్షులకకు విశదీకరించి చెప్పింది.

క్షణాలతో మిగతా ఛానల్ వాళ్ళు పోగయ్యారు. అందరినోట...... ఒకటే మాట!!

'చికెన్ తినకండి ఏదో వైరస్ సోకింది." అంటూ ... అది తింటే వచ్చే అరిగ్య సమస్యల జాబితాను చదువుతున్నారు.

ధర్మవ్యాదుడి ...... తెలివి ఇక్కడే బయటబడింది!! అతడు చెప్పిన ఆరోగ్య సమస్యల లిస్టులో ... కనీసం ఏనాబహిశాతం మందికి ... ఏదో ఒక సమస్య ఉండే ఉంటుంది. ఒకవేళ లేకపోయినా .... నడుము కాస్త కతక్కుమన్నా, తలనొప్పి వచ్చినా.... చికెన్ తినడం వల్లే వచ్చిందని ... కనీసం అరవైశాతం మంది నమ్ముతారు !అది చాలు ధర్మా వ్యాధుడికి. అందుకే ... తెలివిగా ... స్త్రీల సమస్యలను, ఊబకాయాన్ని, వెంట్రుకలు ఊడిపోవడాన్ని..... లిస్టులో చేర్చాడు.

జనం మెంటాలిటీ ప్రకారం .... పదిరోజులు క్రితం చికెన్ తిన్నవాడు సైతం తన ఆరోగ్యలేమికి కారణం....... కోళ్ళవైరస్ అనుకుంటాడు.

అతడు సైంటిస్టో కాదో.... ఒపికిగా తెల్సుకునేంతటి తీరికా, అంకితంభావం , చాతుర్యం.... టి.వి. వాళ్ళకు లేవు. న్యూస్ సృష్టించడానికి కష్టపడే వార్తాచానెళ్ళు ... ఇలా అయాచితంగా వార్తా దిరికితే.... అస్సలు వదలరు.

ఒకేరోజు .... రెండు వార్తలు!! సినీనటి హత్యా , చికెన్ తింటే వచ్చేరోగాలు!! 'న్యూస్ చానల్స్ జనా...... సుఖినోభవంతు.' అనుకుంటూ.... విజిల్ వేస్తూ ధర్మావ్యాధుడు నీడవసాగాడు.

* * * *

చికెన్ ఫేస్టవల్ వార్తను టి.వి.లో చూస్తున్న జ్ఞానచంద్ర .... ఒక్కసారిగా అలర్టయ్యాడు.

వెంటనే ..... ఖాజాకు ఫోన్ చేసి చెప్పాడు.

"ఖాజా ... మాంసాహారాన్ని ద్వేషించే సుందరం.... చికెన్ ఫెస్టివల్ దగ్గరికి వెళ్ళి.... ఏదో చేసాడు. ఆ తర్వాత చికెన్ తింటే అరిగ్యసమస్యలు వస్తాయని ..... టి.వి. ఛానల్ తో తన అభిప్రాయాన్ని చెప్పి.... తాను సైంటిస్టును అని కూడా చెప్పి వెళ్ళిపోయాడు వెంటనే వెళ్ళి.... ఆ సుందరాన్ని పట్టుకోండి."

"సర్.... మేము చార్మినార్ ఏరియాలో ఉన్నాం సార్. మేము వెళ్ళేసరికి .... అతడు అక్కడుంటాడో లేదో?"

"అయినా ఫర్వాలేదు. వెళ్ళి వెతకండి. నెక్లెస్ రోడ్డంతా గాలించండి.."

"సర్ సార్ !"

"జాగ్రత్త! తెలుసుగా ... సుందరం ఎంత ప్రమాదకరమైన వాడో...."

"తెలుసు సార్!" చెప్పాడు ఖాజా.

ఆ తర్వాత ....ఖాజా ,

వాళ్ళు వెళ్ళిన ఐదునిమిషాలకు .... రాజశేఖర్ .... నార్లా శేఖర్ అక్కడకి వచ్చాడు.

## పార్ట్ - 14

కృష్ణకిరణకు, ఏం జరిగిందో క్షణకాలం పాటు అర్థం కాలేదు.

"పద ... బాబూ!" అన్నాడు ఆ ఒంటి కన్ను మనిషి.

కృష్ణ కిరణ్ ను తరిమే దెయ్యం, స్త్రీ దెయ్యం పారిపోయాయి.

కొంపదీసి ... వీడు .... వాళ్ళకంటె శక్తివంతమైన దెయ్యమా?!!

కృష్ణ కిరణ్ ఇమ్కియా వనుకుతూనే ఉన్నాడు.

"పద బాబూ ...." మళ్ళీ అన్నాడు ఆ వ్యక్తి

ఆ వ్యక్తికీ గుండు ఉంది. చొక్కాలేదు. కషాయరంగు పంచే ధరించివున్నాడు.

మేడలో..... నల్లపూసల దండ. ఆ దండ చివరన .... బంగారంతో చెయ్యబడిన పుర్రెబొమ్మ.

"ను.... నువ్వు.... మి... మి.... మీరూ...."

"నేను మంత్రగాణ్ణి. నా పేరు ... సుక్షేత్రమాతాక్ష ."

"మరి..... బావిలో నుండి వచ్చారేం?"

దానికి సమాధానం చెప్పకుండా ... అతడు నడవసాగాడు .

అతని నడక చండప్రచండంగా ఉంది.

కృష్ణకిరణ్, అతని వేగాన్ని అందుకోవడానికి చాలా కష్టపడవలసి వచ్చింది.

"బావిలో నుండి వచ్చారేందుకు?" కృష్ణకిరణ్ రెట్టించి అడిగాడు.

"ట్రాలీ డైలమా ... తెలుసా?" అడిగాడు సుక్షేత్రమాతాక్ష.

"ఏంటీ ?!!"

"ట్రాలీ డైలమా!"

"తెలీదు."

"ట్రాలీడైలమా .... అనేది గేం థీయరీలో ...ఒక గణితశాస్త్రపు లెక్క. అసీలు గేమ్.... థీయరీ తెలుసా?"

"తెలీదు కానీ ... విన్నాను. అందులో .... రకరకాల లెక్కలు ఉంటాయి. కొన్ని లెక్కలు.... మనస్తత్వ శాస్త్రంలో సంబంధాన్ని కలిగి ఉంటాయి. ఇంతవరకే తెలుసు.

"చాలు అంతకంటే ఎక్కువగా తెల్సుకోవాల్సిన అవసరం లేదు. ట్రాలీడైలమా ... అందులో ... ఒక భాగం ."

"......"

"ఒక రైల్వే ట్రాక్ మీద.... ట్రాలీ అంటే..... సూపర్ మార్కెట్లలో ఉండే తోపుడు బండికాదు. రైల్వేగ్యాంగ్ మెన్, మెకానిక్ లు వాడే ట్రాలీ లో..... నలుగురు దాకా పడతారు. దాన్ని ట్రాక్ మీదే నడుపుతూ ... తీసుకేళ్ళచ్చు."

"తెలుసు . అయితే?"

"ఒక పిచ్చి తత్త్వవేత్త ... రాల్వే ట్రాక్ మీద కొద్దిదూరంలో ... అయిదుగురిని పడుకోబెట్టి..... కట్టేసాడు. ఆ తర్వాత ..... వేగంగా .... ట్రాలీ ని వాళ్ళవైపు తోసాడు. అయిదుగురూ.... హాహాకారాలు చేస్తున్నారు. అక్కడ నువ్వు ఉన్నావోచోట ! నీకు అందుబాటులో .... ఒక మీట ఉంది. ఆ మాట నొక్కితే .... ట్రాలీ ట్రాక్ మార్చుకుని ప్రక్క ట్రాక్ నుండి వెళుతుంది. అయితే ... ఆ ప్రక్క ట్రాక్ మీద ...

ఒక్కమనిషి కట్టివేయబడున్నాడు. మీట నొక్కుతానానొక్కవా?"

ఈ అర్ధరాత్రి .... నిశీధి నీరవంలో శ్మసనపు నది బొడ్డున .... ఉరకులూ పరుగులతో నడుస్తూ.... ఇలాంటి ప్రశ్న వేసిన .... ఈ వ్యక్తి .... మూత్రగాడా .... లేక భేతాళుడా?! 'సమాధానం తెలసి కోదా చెప్పకపోయావా.... నీతల వెయ్యి చెక్క లౌతుందనా, వెయ్యి ముక్కలౌతుందనో. వెయ్యి వాక్కలౌతుందనో...... బెదిరించలేదు కాబట్టి..... భేతాళుడు .... కాదు.

చెక్క.... ముక్క.... వాక్క..... తేడా ఏమిటి?!

"చెప్పు " సుక్షేత్రమాతక్ష కంఠం ఖంగుమంది.

కృష్ణకిరణ్ తన ఆలోచనలు మాని.... సమస్యగురించి ఆలోచించాడు.

మూడే మూడు దారులు!

మీట నొక్కకపోతే .... ఐదుగురు చస్తారు. మీటనొక్కితే ... ఒకడు చచ్చి, ఐదుగురు బ్రతుకుతారు. ఏమీ చెయ్యకుండా ... నాకెందుకులే అని వెళితే .... అప్పుడూ ఐదుగురు చస్తారు.

"మీట నొక్కుతాను ." చెప్పాడు కృష్ణకిరణ్.

సుక్షేత్రమాతక్ష నవ్వి , "నూటికి తొంభైతొమ్మిది మంది సమధానం! సరే ...ఒకవేళ ... ప్రక్క ట్రాక్ మీదున్న వ్యక్తి.... నీ తల్లి అనుకో. అప్పుడేం చేస్తావ్? నిజాయితీగా చెప్పాలిసుమా!" అన్నాడు.

ఐదుగురు వ్యక్తులు... ఒక వ్యక్తి !

ఐదుగురు అపరిచితులు..... కన్నతల్లి !!

ఐదు ప్రాణాలు ... ఒకే ప్రాణం !!

కృష్ణ కిరణ్ ఐదునిమిషాలు తర్జనభర్జనలు పడి చెప్పాడు. "మీట నొక్కను. ఐదుగురు అపరిచితులుకంటే.... నాతల్లి నాకు ముఖ్యం."

సుక్షేత్రమతాక్ష చిరునవ్వు నవ్వి , "ఈ సమస్యలో చిన్న మార్పు చేద్దాం. ఐదుమందిని ... ఒక ట్రాక్

మీద కట్టేసారూ. ఒకే ట్రాక్ ఉంది. ట్రాలీని వదిలారు. ట్రాలీని వదిలిన ప్రదేశం నుండి.... ఆ ఐదుగురుని చేరేలోపే ... మధ్యలో.... ఒక బ్రిడ్జి ఉంది. మీద బ్రిడ్జి క్రింద ట్రాక్ !! నువ్వు బ్రిడ్జి మీదున్నావ్ నీ ప్రక్కన ఒక లావుపాటి వ్యక్తి ఉన్నాడు. ఒకవేళ నువ్వు అతణ్ణి ... బ్రిడ్జి మీది నుండి.... ట్రాక్ మీదికి తోసేస్తే ... ఆ ట్రాలీ .... ఆ భారీకాయుణ్ణి ఢీకొని ... ప్రక్కకు లోయలో పడిపోతుంది. అతడూ చచ్చిపోతాడు. ఇప్పుడు చెప్పు.... అతణ్ణి తావుసేస్తావా?"

కృష్ణ కిరణ్ కు.... మొదటిసారి అడిగిన సమస్యకు, దీనికే తేడా ఏమిటో అర్దంకాలేదు.

అక్కడా.... ఒకదా.... ఐదుగురా .... అనే డైలమా ఉంది. ఇక్కడా... అదే ఉంది.... అందరూ అపరిచితులే!! కానీ... ఏదో సన్నని అస్పష్టమైన మెలిక ఉందనిపిస్తోంది.

కృష్ణ కిరణ్ అనాలోచితంగానే, "తోసేస్తాను ." అన్నాడు.

సుక్షేత్రమాతాక్ష పగలబడి నవ్వాడు.

"ఎందుకు నవ్వుతున్నారు?"

"ప్రపంచంలో .... ఎవ్వరిని అడిగినా .... దాదాపు ఇదే సమాధానం వస్తుంది. ఎందుకంటే .... అధిక శాతం మంది మనస్తత్వం ఇలాగే ఉంటుంది కాబట్టి !!"

"ఇందులో తప్పేముంది ... ఐదుగురిని కాపాడేందుకు ... ఒక్కరిని బలపేడుతున్నాను. మొదటిసారి అడిగిన ప్రశ్నకూ ... ఇదే సమాధానం చెప్పానుగా!"

"రెండిటికే ... చాలా ఉంది...... కృష్ణకిరణ్ ."

శ్రీకృష్ణని పాంచజన్యము అర్జునుడి దేవదత్తము. భీముడి ప్రౌండము, ధర్మరాజుని అనంతవిజయము , నకులుని సంఘోష్యము. సహదేవుని మణిపుష్పము ..... ఈ శంఖములన్నీ ఒకేసారి తన చెవిలో పూరించినట్లయ్యింది.

"నా పేరు... మీకెలా తెలుసు?"

సుక్షేత్రమాతాక్ష , దానికి సమాధానం చెప్పకుండా , "మొదటిసమస్యలో ... నీకు ఈ ఐదుగురినీ కాపాడేందుకు మరో అవకాశం లేదు. అందుకే.... మీట నొక్కి ట్రాలిని ఒక్కవ్యక్తి ఉన్న ట్రాక్ మీదికి

మళ్ళించావ్ ! అక్కడ ..... అతడికి బ్రతికే అవకాశం లేదు. కానీ ... ఈ మూడోసమస్యలో అలా కాదు. భారీకాయుడుకి ... ఈ సమస్యతో ఏసంబంధం లేదు. తన తిప్పలు తాను నిలబడి చూస్తున్నాడు. అతణ్ణి ముప్పుల్లోనికి నెట్టే హక్కు నీకు ఎక్కడిది? నువ్వు ఆ ఐదుగురిని రక్షించడానికి .... ఇతణ్ణి చంపడం .... నేరం కాదా?! మొదటి సమస్యలో ... ఆ ఒక్క వ్యక్తిని .... నువ్వు కట్టెయ్యలేదు." అన్నాడు.

"నాకేమీ పెద్దగా తేడా అనిపించడం లేదు." అన్నాడు కృష్ణకిరణ్ .

"ఒక పైలెట్ కి ... విమానం... ఒక నిమిషంలో క్రాష్ ఆవబోతుందని తెలుసు.అప్పుడు క్రిందకి చూస్తే ... తన విమానం కోఠీసెంటర్ లో కూలిపోబోతుందని అర్ధమయ్యింది, కోఠీసెంటర్ ... జనాలతో కిటకిటలాడుతూ ఉంటుంది. అతడు..... తన దిశకు మార్చేసాడు.....! నా ఉద్దేశ్యం ...ప్లేయిట్ దిశను ఫ్లైట్ .... జపార్క్ ఎదురుగా ఉన్న బెంగుళూర్ హైవే ప్రక్కన కూలింది. అక్కడా.... జనం ఉంటారని ఫైలైట్ కి తెలుసు . అయితే .... జనసాంద్రత తక్కువ.మంది చనిపోతారు. ఒకవేళ పైలెట్ నిర్ణయం తీసుకోకపోతే ... ప్లైట్ తన సహజ దిశలో వెళ్ళుంటే ... ఎక్కువ మంది చనిపోయేవారు. ఎవరో ఒకరు .... చావడం మాత్రము ఖాయం. ఎందుకంటే .... నిర్ణయం తీసుకోవడానికి సమయం ఎక్కువగా లేదు.

మొదటి సమస్యలో .... నీ చేతిలోని మీటకూ, పైలైట్ చేతిలోని..... విమానం దిశా మార్చే మీటకూ ....పెద్ద తేడా లేదు. పైలైట్ నిర్ణయాన్ని నువ్వు సమర్ధిస్తావా లేదా?"

"నిస్సందేహంగా .... సమర్ధిస్తాను."

"మీట నొక్కి ... ఐదుగురు ని కాపాడేందుకు .... ఒకరిని చంపడానికే, ఒకణ్ణి తోసి.....ఐదుగురిని కాపాడడానికే చాలా తేడా ఉంది. తీవ్రంగా ఆలోచించు ... అర్ధమవుతుంది."

కృష్ణ కిరణ్ తల అడ్డంగా ఊపుతూ, "వీలైనంత ఎక్కువ మందిని కాపాడడం.... ముఖ్యం! ఐదుగురి కోసం.... ఒక్కరిని బలిపెట్టడంలో తప్పులేదు." అన్నాడు. సుక్షేత్రమాతాక్ష నవ్వి , "సమస్యలో మరో చిన్న మార్పు చేద్దాం. మొదట సమస్యలో లాగా... రెండు ట్రాకులు .... ఒక ట్రాక్ మీదికి వెళ్ళి.... అక్కడున్న ఒకడూ చనిపోయాక ... ట్రాలీ అలాగే ముందుకు వెళ్ళి.... టాఫ్ లైన్ లో ప్రవేశించి .... వెనక్కీ వస్తూ .... ఆ ఐదుగురు మీది నుండీ వస్తుంది. ఇప్పుడు చెప్పు ఏం చేస్తావ్?"

కృష్ణ కిరణ్ కు దిమ్మ తిరిగిపోయింది!!

"మీట నొక్కను. ఆ ఐదుగురూ చచ్చిపోతారు. ఒకడిని రక్షించినవాడిని అవుతాను! మీట నొక్కితే .... మొత్తం ఆరుగురూ చనిపోతారుగా !!" అన్నాడు నీరసంగా.

చూసేందుకు అతి మామూలుగా కనిపించే.... ఈ ట్రాలీ డైలమాలో అద్భుతమైన మానసికవిశ్లేషణ దాగుంది.

దేనికోసం ఏది బలి పెట్టాలో మనిషి నిర్ణయించుకునేప్పుడు .... ఈ ట్రాలీడైలమాలో.... చిక్కుకుంటాడు.

ఒక ట్రాక్ మీద తల్లి.... ఒక ట్రాక్ మీద పెళ్ళాం! మీతనీ చేతుల్లో ఉంది!!

ఒక ట్రాక్ మీద కుటుంబం .... ఒకట్రాక్ మీద ప్రేయసి! మీట నీ చేతుల్లో ఉంది!!!

ఒక ట్రాక్ మీద నీతి ..... ఒక ట్రాక్ మీద అవసరం! మీట నీ చేతుల్లో ఉంది!!

ఒక ట్రాక్ మీద ధ్యేయం... ఒక ట్రాక్ మీద వ్యసనం ! మీట నీ చేతుల్లో ఉంది!!

ఒక ట్రాక్ మీద అలసట .... ఒక ట్రాక్ మీద లక్ష్యం!! మీట నీ చేతుల్లో ఉంది!!

ఒక ట్రాక్ మీద కులం ... ఒక ట్రాక్ మీద విశాలదృక్పథం ! మీట నీ చేతుల్లో ఉంది!!!

ఒక ట్రాక్ మీద మానవత్వం .... ఒకట్రాక్ మీద శక్తి, జ్ఞానం, బలం, ఐశ్వర్యం , అధికారం .... మీట నొక్కి మానవత్వాన్ని చంపితే ... ట్రాలీ లూప్ లైన్ లో ప్రవేశించి ..... మిగతా వాటినీ ధ్వంసం చేస్తుంది.

సుక్షేత్రమాతాక్ష నవ్వి, "ఒక ట్రాలీ ... ఏ ట్రాక్ మీద ప్రవేశించాలో ... డనివల్ల కలిగే లాభనష్టాలేమితో.... ఆయా ట్రాక్ ల మీద పడున్న మనుషులు మనకు ఎంతబాగా తెలుసో, వారితో అనుబంధం ఎంత గాఢంగా ఉందో, వారివల్ల మనకు లాభం ఏమిటి, వారివల్ల సమాజానికి లాభం ఏమిటి... ఇలా చాలా విషయాలపై ఉంటుంది.

ఒక వేళ ఇదే సమస్యను ....ఒక భారతీయసైనుకుడికి ఇచ్చి.... యుద్ధం జరుగుతోంది. ఈ ట్రాలీడైలమా ఎదురయ్యింది. మీట నొక్కుటావా.... రెండు ట్రాక్ ల మీద పాకిస్తాను సైనికులే ఉన్నారు..... అని అడిగితే.... మీట నొక్కను ..... ఆ ఐదుగురు నీ..... చావనిస్తాను అంటాడు. ఈ

ట్రాలీడైలమా ప్రశ్నకు అంతం లేదు." అన్నాడు.

ఇదంతా తనను ఎందుకు అడిగాడో ..... కృష్ణకిరణ్ కు అర్దంకాలేదు.

శ్మశానం దాటేసారు తనకు .... శ్మశానభయం కలగకుండా .... ఇదంటా అడిగాడేమో..... అనుకున్నాడు కృష్ణకిరణ్.

కానీ ... అది నిజం కాదని త్వరలోనే అర్ధమయ్యింది.

"ఇంతకుముందు .... వెనుకనుండి ఒకదేయ్యం , ముందు నుండి ఒక దెయ్యం, ఒక వైపు గోడ , ఒక వైపు బావి.... ఇలాంటి పరిస్థితిని ఎదురుకున్నాను. ఇదీ... ట్రాలీ డైలమా నేనా?!"

"కాదు.... అవును!"

"అంటే?"

"ఆ టైమ్ లో స్త్రీ దెయ్యం .... నిన్ను చంపాలా .... లేక బావిలో తోసేయ్యాలా అనే డైలమాలో ఉంది.! నిన్ను .... మొదటినుండే తరిమే దెయ్యం..... ఆ స్త్రీదెయ్యాన్ని తరిమి .... నిన్ను చంపాలా .... లేక ... నిన్ను చంపాక ... దాన్ని తరమలా .... అనే డైలమా లో ఉంది.

నువ్వు గమనించలేదు గానీ.... ఆ గొడమీద .... నీ ప్రేఎసి అర్చన ప్రేతాత్మ కూడా ఉంది. మిగిలిన రెండు దెయ్యాలకూ కనిపించకుండా ..... కూర్చుంది. ఒకవేళ నువ్వు గోడవైపు వస్తే.... నిన్ను లాగి... గోడ అవతలకు చేర్చి రక్షించాలని చూస్తోంది. నువ్వు గోడవైపు రాకపోతే.... ముందుగా స్త్రీ దెయ్యం పై అటాక్ చెయ్యాలా .... పురుష దెయ్యం పై అటాక్ చెయ్యాలా .... అనే డైలమాలో ఉంది.

అర్చన ప్రేతాత్మకు ..... నువ్వు ట్రాలీని ! మిగిలిన రెండు దెయ్యాలు ..... ట్రాక్ లు !!

స్త్రీ ప్రేతాత్మకు ..... నువ్వు ట్రాలివి! పురుష దెయ్యం, బావి ..... ట్రాక్ లు !!!

పురుషుని ప్రేతాత్మకు .... నువ్వు ట్రాలీని ! నీ శరీరం , స్త్రీ ప్రేతాత్మ ట్రాక్ లు !!!

నీ మనసుకు .... నీ దేహం ట్రాలీ! గోడ, బావి, స్త్రీ దెయ్యం పురుష దెయ్యం ట్రాక్ లు !!!"

కృష్ణకిరణ్ అత్యంత కుతూహలంగా విన్నాడు.

"మీరు మంత్రగాడా .... మానసిక శాస్త్రవేత్తా?!"